సానుకూల స్పందన

జైపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో శనివారం ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టుపై పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. ప్రాజెక్టులో భాగంగా జైపూర్, చెన్నూరు మండలాల్లో సుందిళ్ల, అన్నారం ఆనకట్టల నిర్మాణాలపై ఆయా గ్రామాల ప్రజలు సానుకూలంగా స్పందించారు.

పూర్తి వివరాలు 2లో



జైపూర్‌లో ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న పాలనాధికారి కర్ణన్, ఇన్చార్జి ఆర్డీఓ శ్యామలాదేవి, ఇంజినీర్ భిక్షపతి

ఈనాడు
మంచిర్యాల
ఆదివారం 27 ఆగస్టు 2017
16 పేజీలు

కొత్త దారిలో కష్టసుఖాలు!


శాతవాహన విశ్వవిద్యాలయం

- కాకతీయ నుంచి శాతవాహనకు
- మంచిర్యాల, కుమురంభీం జిల్లాల విశ్వవిద్యాలయ పరిధి మార్పు
- విద్యాసంస్థల్లో అయోమయం..


మంచిర్యాల అంబేడ్కర్‌చౌరస్తాలో విద్యార్థుల ఆందోళన (పాతచిత్రం)

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే

రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వం విద్యాశాఖలో కొత్త మార్పునకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా విశ్వవిద్యాలయాల పరిధిలోని జిల్లాలను మార్పులు చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) పరిధిలో ఉండగా వచ్చే విద్యాసంవత్సరం నుంచి మంచిర్యాల, కుమురంభీం జిల్లాలు శాతవాహన విశ్వవిద్యాలయంలోకి చేరనున్నాయి. ఈమేరకు రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఇప్పటికే ప్రభుత్వానికి నివేదిక సమర్పించినట్లు సమాచారం. విశ్వవిద్యాలయాల మార్పునకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే అధికారిక ఉత్తర్వులు ఇవ్వనుంది. దీంతో ఈ రెండు జిల్లాల పరిధిలోని ఉన్నత విద్యావ్యవస్థల్లో అయోమయం నెలకొంది. కేయూ నుంచి ఎస్‌యూ పరిధిలోకి మారటంపై కొంత మోదం..మరికొంత ఖేదం కలుగుతుందన్న పలువురు అభిప్రాయ పడుతున్నారు. దీనిపై 'న్యూస్‌టుడే' కథనం...

వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ) పరిధిలో ఉన్న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని విద్యాలయాలను 2011లో నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో చేర్చాలని అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కేయూ నుంచి టీయూ లోకి విద్యాలయాలను చేర్చడం వల్ల ముఖ్యంగా తూర్పుజిల్లాలోని మంచిర్యాల, కాగజ్‌నగర్ ప్రాంతాల విద్యార్థులకు తీవ్రంగా నష్టం చేకూరుతుందని విద్యాసంస్థల యాజమాన్యాలు, విద్యార్థులు ఆందోళనలు చేపట్టారు. అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్‌రెడ్డి దృష్టికి సమస్యను తీసుకెళ్లగా విశ్వవిద్యాలయాల మార్పును ఆపివేశారు. తదనంతరం తెలంగాణ ఉద్యమంలో గిరిజన

(మిగతా 7లో)

మంచిర్యాల జిల్లాలో కళాశాలలు విద్యార్థుల వివరాలు

ప్రభుత్వ డిగ్రీ/పీజీ కళాశాలలు	07	విద్యార్థుల సంఖ్య	1370
ప్రైవేటు డిగ్రీ/పీజీ కళాశాలలు	26	విద్యార్థుల సంఖ్య	23,750

కుమురంభీం జిల్లా పరిధిలో

1 ఎయిడెడ్ డిగ్రీ కళాశాల 8 ప్రైవేట్ డిగ్రీ కళాశాల	విద్యార్థుల సంఖ్య 3,500



ఏడు రోజుల పనికి ఒప్పుకుంటేనే..

- పదో వేతన ఒప్పందంపై యాజమాన్యం మెలిక
- అలవెన్సుల చెల్లింపుల్లోనూ కోతలు

శ్రీరాంపూర్, న్యూస్‌టుడే

జాతీయ కార్మిక సంఘాలు ఏడు రోజుల పని విధానానికి అంగీకరిస్తేనే వేతనాల్ని 20 శాతం పెంచడానికి, నాలుగు శాతం ప్రత్యేక అలవెన్సు ఇవ్వడానికి అంగీకరిస్తామంటూ యాజమాన్యం మెలిక పెట్టింది. ఈనెల 24, 25 తేదీల్లో దిల్లీలో సమావేశమైన కార్మిక సంఘాలు, ఇక ఒప్పందం జరుగుతుందని ఆశాభావంతో ఉన్న సమయంలో ఈ నిర్ణయంతో ఒక్కసారిగా చర్చలు నిలిచిపోయాయి. పదో వేతన ఒప్పందం అమలులో నెలకొన్న ప్రతిష్ఠంభనపై 'న్యూస్‌టుడే' కథనం.

బొగ్గు గని కార్మికుల పదో వేతన ఒప్పందం ఆగస్టులో పూర్తవుతుందని చెప్పిన కార్మిక సంఘాలకు యాజమాన్యం చుక్కలు చూపెడుతోంది. గతేడాది డిసెంబరులో మొదలైన చర్చలు, వరుసగా వాయిదా పడుతూ వస్తున్నాయి. ముసాయిదా ఒప్పందంపై సంతకాలు చేయడమే తరువాయి అనుకున్న నాయకులకు చేదు వార్త వచ్చి చేరింది. కార్మిక సంఘాల డిమాండ్‌కు అంగీకరించాలంటే, ఏడు రోజుల పని విధానానికి అంగీకరించాలని, 20 శాతం బొగ్గు ఉత్పత్తిని పెంచుతామని హామీ ఇవ్వాలని, హాజర్ల బోనస్‌ను ఎగ్గొట్టడానికి వాస్తవ హాజర్ల ప్రతిపాదన చేయడంతో చివరి క్షణంలో చర్చలు బెడిసి కొట్టాయి. ఏడు రోజుల పని విధానం అమలు చేయడం వల్ల కోల్ ఇండియా సంస్థకు ఏటా రూ. 1100 కోట్లు ఆదా అవుతుందని, దీనికి కార్మిక సంఘాలు

(మిగతా 7లో)

అరచేతితో ఆటలు... ఒత్తిడిలో కనుపాపలు! 8,9లో

ఊర్జమిత్ర.. విద్యుత్తు సమాచారం మీ చెంత 11లో

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే! 14లో

అన్నారం, సుందిళ్ల బ్యారేజీలతో భూగర్భ జలాల పెంపు

- జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్
- జైపూర్‌లో పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ

శ్రీరాంపూర్ గ్రామీణం, జైపూర్, న్యూస్‌టుడే: అన్నారం, సుందిళ్ల బ్యారేజీల నిర్మాణం వల్ల భూగర్భ జలాలు పెరగడమే కాకుండా మత్స్య సంపద అభివృద్ధి చెందుతుందని జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్ పేర్కొన్నారు. శనివారం జైపూర్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ప్రాంగణంలో రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ జరిగింది. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎత్తిపోతల ద్వారా నీటిని మళ్లించడానికి జైపూర్, చెన్నూరు మండలాల్లో సుందిళ్ల, అన్నారం ఆనకట్టలు(బ్యారేజీ) నిర్మించనున్నారు. జైపూర్ మండలంలో నిర్మించనున్న సుందిళ్ల ఆనకట్ట కింద రొమ్మిపూర్, శెట్‌పల్లి, బెజ్జాల, కుందారం, కిష్టాపూర్, చెన్నూరు మండలంలో నిర్మించనున్న అన్నారం ఆనకట్ట కింద సుందరశాల, నర్సక్కపేట, పొక్కూరు, బీరెల్లి గ్రామాల్లో భూములు ముంపునకు గురవుతున్నాయి. శనివారం జైపూర్ మండల కేంద్రంలో ఇన్చార్జి ఆర్డీఓ శ్యామలాదేవి, కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ బి.భిక్షపతి సమక్షంలో జరిగిన ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో పాలనాధికారి ఆర్వీ కర్ణన్ మాట్లాడారు. అన్నారం, సుందిళ్ల బ్యారేజీ ముంపు ప్రాంతాలకు సంబంధించిన అన్ని విషయాలను ఆయా గ్రామాల పంచాయతీల్లో అంటించినట్లు తెలిపారు. నీటి ప్రాజెక్టుల వల్ల కలిగే ప్రయోజనాలను ఇదివరకే ఆయా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరగడమే కాకుండా మత్స్య సంపద అభివృద్ధి చెందుతుందన్నారు. వీటి ద్వారా 18.25 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని దీని ద్వారా పర్యావరణానికి ముప్పుగానీ, వాయు, ధ్వని కాలుష్యం కాని ఉండదన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో ప్రజలు తెలియజేసిన అంశాలను పరిగణనలోకి తీసుకొని వారి సూచనల మేరకు ముందుకు సాగుతామని ఆయన హామీ ఇచ్చారు. ఈ బ్యారేజీల నిర్మాణం వల్ల చేసిన నిల్వల్లో 40 శాతం నీటిని తాగునీటి కోసం వినియోగిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

మెజార్టీ ప్రజలు నిర్మాణానికి అనుకూలం

సుందిళ్ల, అన్నారం ఆనకట్టల నిర్మాణానికి ముంపు గ్రామాల ప్రజల్లోని మెజార్టీ ప్రజలు తమ అనుమతిని తెలిపారు. కొద్దిమంది రైతులకు నష్టం జరుగుతున్నప్పటికీ చాలా మందికి లాభం చేకూరేలా ఆనకట్టలు నిర్మిస్తుండటంపట్ల సానుకూలత వ్యక్తం చేశారు. ప్రజాప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని తమ విలువైన భూములను ప్రభుత్వానికి ఇస్తున్నామని.. అందుకు తమకు అన్ని కాల నష్టపరిహారాలను ఒకే దఫాలో చెల్లించాలని బాధితులు కోరారు. కరవు ప్రభావంతో తమ పంటపొలాలకు నీరు దొరకని పరిస్థితుల్లో తాము ఒక్కొక్కరం రూ.3 నుంచి రూ.4 లక్షలు ఖర్చుచేసి సమీపంలోని గోదావరి నుంచి పైపుల ద్వారా నీటిని తెచ్చుకున్నామని జైపూర్, కుందారం, షెట్‌పల్లి గ్రామాల రైతులు పేర్కొన్నారు. ఆనకట్టల నిర్మాణాల వల్ల తాము భూములు కోల్పోతున్నప్పటికీ నీటికోసం ఏర్పాటుచేసుకున్న పైపులు పోతున్నాయని, పైపులకు వెలకట్టి నష్టపరిహారం చెల్లించాలని వారు కోరారు. వేలాల, షెట్‌పల్లి, శివ్వారం గ్రామాల్లో శ్మశాన స్థలం ఏర్పాటుచేయాలని ఆయా గ్రామస్థులు తెలిపారు. ఆనకట్టల నిర్మాణాల వల్ల పర్యావరణానికి జరిగే కాలుష్యంపై కాలుష్య నియంత్రణ మండలి ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహిస్తే, దానికి భిన్నంగా వక్తలు పర్యావరణంపై కాకుండా ప్రాజెక్టుల వల్ల తమకు జరుగుతున్న నష్టాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో ముంపు గ్రామాల రైతుల కంటే అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులే ఎక్కువగా పాల్గొన్నారు.


సమావేశానికి హాజరైన ముంపు గ్రామాల ప్రజలు, ప్రజాప్రతినిధులు

అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకులకు వాగ్వాదం

పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ కుమార్ ప్రాజెక్టుల పేరుతో రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న నష్టాల్ని వివరిస్తుంటే తెరాస పార్టీ నాయకులు అడ్డుచెప్పారు. తెరాస పార్టీ నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్వహిస్తున్న ప్రాజెక్టుల గురించి వివరిస్తుంటే కాంగ్రెస్ పార్టీ నాయకులు అడ్డు చెప్పారు. ఇది రాజకీయాలకు సమయం కాదని, ఇక్కడ పర్యావరణంపైనే తమ అభిప్రాయాలను తెలపాలని జిల్లా పాలనాధికారి ఎంత వారించినా వారు వినలేదు. దీంతో అధికార, ప్రతిపక్ష పార్టీల నాయకుల మధ్య వాగ్వాదం జరిగింది. సమావేశానికి అడ్డు పడుతున్నారనే కారణంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు రామగిరి సీపతి, దూట రాజుకుమార్, సజన్‌లను పోలీసులు అరెస్టు చేసి హాజీపూర్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

నష్టపరిహారం కోసం బాధితుల ఆందోళన

సుందిళ్ల ఆనకట్ట నిర్మాణం వల్ల కుందారం గ్రామంలోని నాలుగు ఎకరాల స్థలాన్ని కోల్పోయామని, అధికారులు ఇప్పటివరకు తమకు ఎలాంటి నష్టపరిహారం చెల్లించలేదని బాధితురాలు ఎ.శ్రీలత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. తమకు నష్టపరిహారం చెల్లించాలని గత 10 నెలలుగా ప్రభుత్వ కార్యాలయాల చుట్టు తిరిగినా అధికారులు పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. తనకు న్యాయం చేయాలని అధికారులను కోరగా అందుకు ఇది సమయం కాదని వారు ఆమెతో తెలిపారు. దీంతో తనకు కచ్చితంగా న్యాయం చేయాల్సిందేనని ఆమె పట్టుపట్టడంతో మహిళా పోలీసులు శ్రీలతను అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. శ్రీలత కుటుంబ సభ్యులకు నష్టపరిహారం చెల్లించే సమయంలో మధుసూదన్‌రావు అనే వ్యక్తి అడ్డు చెప్పడంతో పరిహారాన్ని నిలిపివేసినట్లు ఇన్చార్జి ఆర్డీఓ శ్యామలాదేవి పేర్కొన్నారు. భూమికి సంబంధించి అసలు పట్టాదారు తెలిసిన తర్వాతనే పరిహారం చెల్లిస్తామని ఆమె వివరించారు. అంతకుముందు సుందిళ్ల ఆనకట్ట నిర్మాణం వల్ల కిష్టాపూర్ గ్రామంలో సర్వే నెంబరు 207/1లో ఐదు ఎకరాల స్థలాన్ని కోల్పోయానని వాగిది రాజమల్లు తెలిపారు. అధికారులు స్పందించి మరో పదిరోజుల్లో తనకు పరిహారం చెల్లించకపోతే తన భూమిలో జరుగుతున్న ప్రాజెక్టు పనులను నిలిపివేస్తానని అన్నారు.

పాలనాధికారికి వినతుల వెల్లువ

ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తమ అభిప్రాయాలను తెలియజేస్తూ వినతిపత్రాలు సమర్పించారు. ముంపు గ్రామాల నిర్వాసితులకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని కోరుతూ భాకపా, భాజపా, తెదేపా, కాంగ్రెస్, ఇతర ప్రజా సంఘాల నాయకులు పాలనాధికారికి వినతి పత్రాలు అందజేశారు. వివిధ పార్టీల నాయకులు సూచించిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటామని పాలనాధికారి వారితో తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీపీ జాన్‌వెస్లీ, ఏసీపీ కవిత, జైపూర్ తహసీల్దార్ జ్యోతి, ఇతర అధికారులు, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాభిప్రాయం ఇలా..

జైపూర్, శ్రీరాంపూర్ గ్రామీణం: జైపూర్ మండల కేంద్రంలో ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టు, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణానికి ముంపు గ్రామాల ప్రజల నుంచి పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణలో పలువురు ప్రజాప్రతినిధులు, ప్రజాసంఘాల నాయకులు, నిర్వాసితులు పాల్గొని తమ అభిప్రాయాలను వెల్లడించారు.

రూ.20 లక్షలు నష్ట పరిహారం చెల్లించాలి

-గుండా మల్లేష్, మాజీ ఎమ్మెల్యే బెల్లంపల్లి



సుందిళ్ల, అన్నారం ఆనకట్టల వల్ల భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఎకరానికి రూ.20 లక్షలు ప్రభుత్వం నష్టపరిహారంగా చెల్లించాలి. భూనిర్వాసిత కుటుంబాల్లో ఒక్కరికి ఉద్యోగం ఇచ్చి, వారికి రెండు పడకల ఇళ్లు నిర్మించి ఇవ్వాలి. ప్రణాళిక ప్రకారంగా చట్టపరిధులకు లోబడి ప్రాజెక్టు నిర్మాణం జరగాలి. ప్రాజెక్టు నీళ్లను జిల్లాకే ఎక్కువగా కేటాయించాలి.

ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ప్రజాభిప్రాయ సేకరణ

-ముల్కల్ల మల్లారెడ్డి, భాజపా జిల్లా అధ్యక్షుడు



పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణ ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా జరుగుతోంది. ఎప్పుడైనా ప్రాజెక్టును ప్రారంభించే ముందు ప్రజాభిప్రాయాన్ని సేకరిస్తారు. కానీ సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణానికి చేపడుతున్న ప్రజాభిప్రాయ సేకరణ 30 శాతం ప్రాజెక్టు పనులు పూర్తయిన తర్వాత జరుగుతోంది. ప్రాజెక్టు ప్రారంభమైన తర్వాత సేకరించిన ప్రజాభిప్రాయంతో ఎలాంటి ప్రయోజనం ఉండదు.

ప్రాజెక్టు నిర్మాణంపై ప్రజలకు తెలపాలి

-సంజీవ రావు, మాజీ ఎమ్మెల్యే చెన్నూర్



కాళేశ్వరం ప్రాజెక్టు, దానికి అనుబంధంగా సుందిళ్ల, అన్నారం బ్యారేజీలను ఏవిధంగా నిర్మిస్తారో ముందుగా ప్రజలకు పూర్తివివరాలతో ప్రజలకు తెలియజేయాలి. ఇదివరకు తుమ్మిడిహెట్టి వద్ద ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన ప్రభుత్వం రూ.3400 కోట్లు ఖర్చు చేసింది. ముందుగా ఆ లోటును ఏవిధంగా భర్తీ చేస్తారో ప్రభుత్వం తెలపాలి.

పైపులైన్లకు నష్టపరిహారం చెల్లించాలి

-మెండె హేమలత, ఎంపీపీ జైపూర్



ప్రతిపాదిత కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా భూములు కోల్పోతున్న నిర్వాసితులందరికీ ఒకే దఫాలో నష్టపరిహారం చెల్లించాలి. గతంలో పంటలు పండించేందుకు నీటి కోసం చాలా మంది రైతులు భూగర్భం నుంచి రూ.లక్షలు వెచ్చించి పైపులైన్లు ఏర్పాటుచేసుకున్నారు. ఆ పైపులకు పరిహారం చెల్లించాలి.

స్థానిక అవసరాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి

- ముదిమడుగుల మల్లన్న, తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు



గోదావరి నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టుల్లోని నీటి వినియోగంలో స్థానిక అవసరాలకు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలి. ఆ తర్వాత ఇతర ప్రాంతాలకు తరలించాలి. అప్పుడే ప్రాజెక్టు కోసం విలువైన భూములను ప్రభుత్వానికి ఇచ్చేసిన రైతుల త్యాగానికి సార్థకత లభిస్తుంది.

జల వనరులను సద్వినియోగం చేసుకోవాలి

- ఎ.దామోదర్, విశ్రాంత ఉద్యోగి



సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నిర్మాణం వల్ల పర్యావరణానికి ఎలాంటి హాని కలగదు. ప్రాజెక్టు వల్ల ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు పెరుగుతాయి. జిల్లాలో వ్యవసాయం అభివృద్ధి చెందేందుకు ఈ ప్రాజెక్టులు చాలా ఉపయోగపడతాయి.

వాస్తవ రైతులతో ప్రజాభిప్రాయ సేకరణ జరగాలి

- సంజయ్‌కుమార్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శి



సుందిళ్ల, అన్నారం ప్రాజెక్టుల్లో భూములు కోల్పోతున్న వాస్తవ రైతులతో అధికారులు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించాలి. జిల్లా కేంద్రంలో కార్యక్రమాన్ని నిర్వహించడం వల్ల దూర ప్రాంతాల నుంచి నిర్వాసితులు హాజరుకాలేదు. అధికార పార్టీ నాయకులే తమ అభిప్రాయాలను చెబుతున్నారు.

మధ్యాహ్న భోజనం వికటించి విద్యార్థులకు అస్వస్థత

జైనూరు: మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం వికటించి 21 మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు అస్వస్థతకు గురయ్యారు. శనివారం పాఠశాలలో 150 మంది విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులంతా కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. కాగా సాయంత్రం 3 గంటల తర్వాత పిల్లలకు ఒక్కొక్కరికి కడుపునొప్పి, విరేచనాలు, తలనొప్పి మొదలైంది. పిల్లలు తీవ్ర అస్వస్థతకు గురికావడంతో హుటాహుటిన ఆసుపత్రికి తరలించారు. అదే క్రమంలో పిల్లలతో కలిసి భోజనం చేసిన ఉపాధ్యాయులు నరేష్, జయశ్రీ, సుజాత ఉపాధ్యాయులు కూడా అస్వస్థతకు గురికావడంతో వారిని సైతం ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో వైద్యాధికారులు సాగర్, అరుణ, శ్రీనివాస్‌లు విద్యార్థులకు వైద్య చికిత్సలు అందించారు. అందరి ఆరోగ్యం నిలకడగా ఉందన్నారు. ఎంపీపీ విమలప్రకాశ్, తహసీల్దార్ శంకర్‌గౌడ్, పాఠశాల హెచ్.ఎం, మండల ఇన్చార్జి విద్యాధికారి జాదవ్ రమేశ్ విద్యార్థులను ఆసుపత్రిలో పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అస్వస్థతకు గురికావడానికి కాలం చెల్లిన కారంపొట్లం కావచ్చని వంట నిర్వాహకులు పేర్కొంటున్నారు. ప్రతి రోజు సరుకులు తీసుకునే దుకాణం వద్ద కాకుండా శనివారం చిన్న దుకాణంలో కారం పొట్లం కొనుగోలు చేసి వంట నిర్వహించామన్నారు.

సీసీసీలో పేలిన నియంత్రిక

★ విద్యుదాఘాతానికి గురైన యువకుడు

సీసీసీ (శ్రీరాంపూర్), న్యూస్‌టుడే: సీసీసీలోని దేవీ సినిమా థియేటర్ సమీపంలోని ప్రధాన రహదారి పక్కన ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో ఉన్న నియంత్రిక పేలిన ఘటనలో ఒక యువకుడు విద్యుదాఘాతానికి గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం ఉదయం డిజిటల్ కలర్ ల్యాబ్ నిర్వహించే దీక్షిత్ అనే యువకుడు, నియంత్రిక పక్కనే ఉన్న ఒక సీను ఆర్ట్స్‌లో ఫొటో ఆల్బమ్ చూపెట్టడానికి వెళ్లాడు. అదే సమయంలో సమీపంలోని నియంత్రిక ఒక్కసారిగా పేలిన శబ్దం వచ్చింది. దాని పక్కనే దాదాపు ఆరు అడుగుల దూరంలో ఉన్న దుకాణం ముందు కుర్చీలో కూర్చున్న దీక్షిత్ ఒక్కసారిగా కింద పడిపోయాడు. వెంటనే చుట్టుపక్కల వారు వచ్చి చూసి, విద్యుత్తు అధికారులకు సమాచారం ఇచ్చారు. ప్రమాదం గురించి తెలుసుకున్న మంచిర్యాల డిస్కం గ్రామీణ ఏఈ రాజశేఖర్ వచ్చి వినియోగదారులపై చిర్రుబుర్రులాడినట్లు ఆరోపించారు. వినియోగదారులు తగిన రక్షణ చర్యలు తీసుకోలేదని, నియంత్రిక పేలడం వల్ల యువకుడు విద్యుదాఘాతానికి గురికాలేదని, దుకాణంలో అమర్చిన ట్యూబ్‌లైట్ వల్ల ప్రమాదం జరిగిందని అక్కడున్నవారిపై విరుచుకుపడడంతో స్థానికులు నివ్వెరపోయారు. నియంత్రిక నుంచి మంటలు (ఫ్లాష్) రావడానికి, ట్యూబ్‌లైట్‌కు సంబంధం ఏమిటనేది సామాన్యులకు అర్థంకాక, కరెంటు సారు చెప్పిన దాంట్లో నిజమెంతో తెలియక తికమక పడ్డారు. ఒకవేళ ట్యూబ్‌లైట్ వల్ల ప్రమాదం జరిగితే, నియంత్రిక పేలక ముందే విద్యుదాఘాతానికి గురి కావాల్సి ఉంటుంది కదా, అసలు విద్యుత్తు ప్రవాహమే లేనప్పుడు ప్రమాదం ఎలా జరుగుతుందో తెలియక వారి ప్రశ్నకు సమాధానం దొరక్క మిన్నకుండి పోయారు.


ప్రమాదానికి కారణమైన విద్యుత్తు నియంత్రిక ఇదే

ప్రమాదకరమని పలు మార్లు ఫిర్యాదులు

నియంత్రిక ప్రమాదకరంగా ఉందని పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినట్లు స్థానికులు తెలిపారు. నియంత్రికపై ఉన్న విద్యుత్తు కనెక్షన్లకే షాక్ వస్తుందని ఫిర్యాదు చేయడంతో సిబ్బంది వచ్చి, సర్వీసు వైర్లను పరిశీలించి, ఎర్తింగ్‌ను సరిచేసి వెళ్లినట్లు చెప్పారు. తిరిగి నియంత్రిక నుంచి ట్రాన్స్‌ఫార్మర్ ఆయిల్ లీకవుతోందని చెప్పడంతో శుక్రవారం మరమ్మతుల కోసం వచ్చిన సిబ్బంది, అక్కడున్న వినియోగదారులతోనే ఎం-సీల్ తెప్పించి, ఆయిల్ కారకుండా పూతపూశారని వివరించారు. శుక్రవారం ఎం-సీల్ వేసిన ట్రాన్స్‌ఫార్మర్ నుంచి ఒక్కసారిగా ఫ్లాష్ వెలువడిందని, దీంతో సమీపంలో ఉన్న దీక్షిత్ విద్యుదాఘాతానికి గురయ్యాడని తెలిపారు. ఈ విషయమై డిస్కం గ్రామీణ ఏఈ రాజశేఖర్‌ను వివరణ కోరడానికి 'న్యూస్‌టుడే' ఆయన చరవాణిలో సంప్రదించడానికి ప్రయత్నించగా, అందుబాటులో లేరని సమాధానం వచ్చింది.



వాసవిక్లబ్ ఆధ్వర్యంలో..



పూజల్లో పాల్గొన్న పాలనాధికారి ఆర్వీ కర్ణన్ దంపతులు



జిల్లా కేంద్రంలోని ఓ గణేశ్ మండలిలో అన్నదానం నిర్వహిస్తున్న దాతలు



తమ అపార్ట్‌మెంట్‌లో మట్టి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన వివేకానంద యోగా ట్రస్టు అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి

ఘనంగా నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

వాడవాడలా వెలసిన ఏకదంతుడి విగ్రహాలు ✤ భక్తపారవశ్యంలో జిల్లా ప్రజలు

ఏసీసీ, న్యూస్‌టుడే: జిల్లావ్యాప్తంగా సోమవారం గణేషుడి నవరాత్రి ఉత్సవాలను ఘనంగా ప్రారంభించారు. వాడవాడలా, వినాయకుల విగ్రహాలను ఏర్పాటుచేశారు. సంప్రదాయబద్ధంగా భజాబజంత్రీలతో కాలనీలోని చిన్న పెద్ద అంటూ తేడా లేకుండా లంబోధరుడిని శోభాయాత్రగా తీసుకెళ్లారు. మంచిర్యాల పట్టణంలోని 32 వార్డులలో వందల సంఖ్యలో విఘ్నేశ్వరుని విగ్రహాలు కొలువుదీరాయి. ఆయా వార్డుల కౌన్సిలర్లు పాల్గొని ప్రత్యేకపూజలు జరిపారు. మధ్యాహ్నం అన్నదానాలు నిర్వహించారు.

శ్రీవిశ్వనాథ ఆలయంలో ప్రముఖుల పూజలు

స్థానిక శ్రీవిశ్వనాథ కాలక్షేప మండపంలో పట్టణ ఆర్యవైశ్య, వాసవి యువజన సంఘాల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడికి స్థానిక ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్, ప్రియాంక చక్కా దంపతులు ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకుడి మంత్రోచ్ఛరణల మధ్య గణనాథుడికి ప్రత్యేక పూజలు జరిపించారు. ద్వారం ముందు అంబికా దర్బార్ బత్తి వారు ఏర్పాటు చేసిన భారీ అగరబత్తి భక్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు రాచకొండ ఆశాలత, పట్టణ ఆర్యవైశ్య, వాసవి యువజన సంఘాల అధ్యక్షులు చిలువేరు వైకుంఠం, ముస్త్యాల సుజీత్, ప్రదాన కార్యదర్శులు సుధాకర్, అభిలాష్, కోశాధికారులు ముఖేష్‌కుమార్, ప్రవీణ్, సీనియర్ నాయకులు మాదంశెట్టి సత్యనారాయణ, చంద్రశేఖర్, కొత్త రాజేశం, కొండ చంద్రశేఖర్, కటుకం హరీష్, సిరిపురం శ్రీనివాస్, బొద్దుకూరి కిరణ్‌కుమార్, అప్పాల శ్రీధర్, బాలమోహన్, పాత సాయిసూరజ్ తదితరులు పాల్గొన్నారు.



శ్రీవిశ్వనాథ ఆలయ కాలక్షేప మండపంలో ఏర్పాటు చేసిన వినాయకుడికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు దంపతులు

ఏసీసీ: మట్టి వినాయకులను పూజించి జలకాలుష్యాన్ని నివారించాలని ఎమ్మెల్యే దివాకర్‌రావు పిలుపునిచ్చారు. శుక్రవారం వినాయక చవితి సందర్భంగా స్థానిక హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంకు నిర్వాహకుల ఆధ్వర్యంలో మట్టితో తయారు చేసిన గణేషుడి విగ్రహాలను స్థానిక హైటెక్‌సిటీ వద్ద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతితిగా హాజరైన ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పేర్కొన్నారు. అనంతరం దాత రవీందర్‌రావు మాట్లాడుతూ దాదాపు 300 విగ్రహాలు పంపిణీ చేశామన్నారు. కార్యక్రమంలో హైటెక్‌సిటీ కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు పూరెళ్ల పోచమల్లు, సభ్యులు హన్మంతరావు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని జాతీయ ఉత్తమ పురస్కారానికి ఎంపికైన గుండేటి యోగేశ్వర్‌ను ఘనంగా సన్మానించారు.

మంచిర్యాల లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్ అధ్వర్యంలో...

జిల్లా కేంద్రంలోని మంచిర్యాల లయన్స్‌క్లబ్, వాసవీక్లబ్ అధ్వర్యంలో మట్టి వినాయకులను ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక మార్కెట్ ప్రాంతాల్లో ఈ పంపిణీని నిర్వహించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ అధ్యక్షుడు అప్పాల శ్రీధర్, సభ్యులు కొండ చంద్రశేఖర్, కొత్త రాజేశం, చొక్కారపు శ్రీనివాస్, దొంతుల ముఖేష్‌కుమార్, మంచిర్యాల లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు శ్రీధర్‌బాబు, కార్యదర్శి కొత్త సురేందర్, కోశాధికారి ముఖేష్, సీనియర్ సభ్యులు భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మట్టి గణపతి విగ్రహాలను పూజించాలి

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు మట్టి గణపతి విగ్రహాలను పూజించాలని జిల్లా పాలనాధికారి ఆర్వీ కర్ణన్ అన్నారు. మంచిర్యాలలో శుక్రవారం కుమ్మరి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తయారు చేసిన మట్టి విగ్రహాలను ఆయన పంపణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలను వాడవద్దని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నడపెల్లి దివాకర్‌రావు, మున్సిపల్ ఉపాధ్యక్షులు నల్ల శంకర్, కౌన్సిలర్ షఫియోద్దీన్, ఐసీయూ ఇన్చార్జి వైద్యుడు దాసారాపు శ్రీనివాస్, కుర్మ సంక్షేమ సంఘం నాయకులు కొత్తపల్లి రమేష్, గంగాధరి తిరుపతి, నాంపల్లి శ్రీనివాస్, రామస్వామి, ఆరికొల్ల తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

శ్రీరాంపూర్ గ్రామీణం: సింగరేణి ప్రాంతాల్లో గణపతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల్లో భాగంగా శ్రీరాంపూర్, సీసీసీ, కృష్ణాకాలనీ, నస్పూర్ కాలనీ, షిర్కే, నాగార్జున కాలనీల్లో ఏర్పాటుచేసిన గణపతి మండళ్లలో భక్తులు గణపతి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆర్కే-న్యూటెక్ గని ఆవరణలో తొలిసారిగా ప్రతిష్ఠించిన గణనాథుడిని శనివారం ఏజెంట్ జాన్ ఆనంద్, మేనేజర్ జె.వెంగళరావు దర్శించుకొని పూజలు చేశారు.



ఉచితంగా మట్టి వినాయకుల పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే దివాకర్‌రావు, దాత రవీందర్‌రావు



మంచిర్యాల లయన్స్‌క్లబ్ అధ్వర్యంలో మట్టి వినాయకులను పంపిణీ చేస్తున్న సభ్యులు



శ్రీరాంపూర్‌లో గణనాధుని ఊరేగింపులో కోలాటమాడుతున్న భక్తులు



సింగరేణి సీహెచ్‌పీ ఆవరణలో పూజలో పాల్గొన్న సింగరేణి ఎస్‌ఈ సురేష్

విశ్వవిద్యాలయాల మార్పుపై నిరసన

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లాలోని డిగ్రీ/పీజీ కళాశాలలను కేయూ నుంచి ఎస్‌యూ అనుబంధంలోకి మార్చడాన్ని నిరసిస్తూ శనివారం ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు జిల్లావ్యాప్తంగా ఉన్న కళాశాలలకు వెళ్లి తరగతులను బహిష్కరించారు. విద్యార్థులకు నష్టం కలిగించేలా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవటం సరికాదని నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో నాయకులు తోట రాజేష్, అరిగెల తిరుమల్‌రావు, చిప్పకుర్తి శ్రీనివాస్, యువరాజ్, వేముల కిరణ్, చంద్రగిరి నరేష్, జుమ్మిడి గోపాల్, సల్మాన్, నాగేంద్రప్రసాద్, రంజిత్, సుధాకర్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలు విడుదల చేస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

సీపీఎస్ రద్దు నిరసన కరపత్రాల విడుదల

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే: సీపీఎస్‌ను రద్దు చేస్తూ పాత పింఛను విధానాన్ని ప్రవేశపెట్టాలంటూ ఈనెల 28న నిర్వహించనున్న నిరసన కార్యక్రమాల కరపత్రాలను ఐక్య ఉపాధ్యాయ సంఘం నాయకులు విడుదల చేశారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఐక్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు నిరసన కార్యక్రమ కార్యచరణపై సమావేశం జరిపారు. నిరసన విజయవంతం అయ్యేందుకు ఉపాధ్యాయులు, ఉద్యోగులు పెద్దసంఖ్యలో ఆందోళనలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు చీపగౌణి శంకర్‌గౌడ్, పోకల వెంకటేశ్వర్లు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు జి. హనుమాండ్లు, బి. జగన్, టీటీయూ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు రాజఘట్టయ్య, శ్రీనివాసులు, టీఆర్టీయూ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు బోడకుంటి మల్లన్న, దాసరి రాజయ్య, తదితరులు పాల్గొన్నారు.

యువ ఇంజినీర్ శ్రీకాంత్ కుటుంబానికి న్యాయం చేస్తాం

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఇటీవల ఆత్మహత్యకు పాల్పడిన పంచాయతీరాజ్ శాఖ క్వాలిటీ కంట్రోల్ విభాగం ఏఈఈ దేవి శ్రీకాంత్ కుటుంబానికి న్యాయం జరిగేలా ప్రభుత్వానికి సిఫారసు చేస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ ఇన్ ఛీఫ్ ఎం.సత్యనారాయణ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన మంచిర్యాల జిల్లా పంచాయతీరాజ్ శాఖ కార్యాలయానికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం ఎండవల్లి గ్రామాన్ని సందర్శించి ఇటీవల మృతిచెందిన యువ ఇంజినీర్ శ్రీకాంత్ కుటుంబసభ్యులను పరామర్శించినట్లు తెలిపారు. మృతుని కుటుంబసభ్యులకు తాను వ్యక్తిగతంగా రూ. లక్ష ఆర్థిక సాయం అందజేసినట్లు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీకాంత్ ఆకస్మికంగా మృతిచెందడంతో ఆ కుటుంబం పరిస్థితి దారుణంగా మారిందన్నారు. ఈ సంఘటనపై ప్రత్యేక చొరవ చూపి రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి, ముఖ్యమంత్రితో మాట్లాడి శ్రీకాంత్ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించేలా సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. మృతుని కుటుంబానికి గ్రాట్యుటీతో పాటు ఆర్థిక సాయం అందేలా చూడనున్నట్లు తెలిపారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ చీఫ్ ఇంజనీర్ జాన్‌మిల్టన్, ఎస్ఈ ఐ.రమేష్, ఈఈ.పి.కేశవరావు, క్వాలిటీ కంట్రోల్ డీఈ యాదగిరి, ఏఈఈ మమత పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి

జూనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని జూనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి సూచించారు. పట్టణంలోని వాగేశ్వరి జూనియర్ కళాశాలలో శనివారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన న్యాయవిజ్ఞాన సదస్సులో పాల్గొని ఆయన మాట్లాడారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌లు జీవితాన్ని అంధకారంలోకి నెడుతాయన్న విషయాన్ని విద్యార్థులు గుర్తించాలని ఆయన సూచించారు. ఈ సందర్భంగా బాలకార్మిక చట్టాలు, మహిళా చట్టాలపై పలువురు న్యాయవాదులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్క్యారి సురేందర్, ఇ.రాజేశ్వర్ రావు, రాజారాంరెడ్డి, భూంరెడ్డి, ఎజీపీ శంకర్ శర్మ, ఎపీపీ కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ రాధాకిషన్, న్యాయవాదులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



లక్సెట్టిపేట మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి జయరాంరెడ్డి

మంచిర్యాల

క్యాతన్‌పల్లి రైల్వే పైవంతెన పనులు పూర్తిచేయాలి

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: రామకృష్ణాపూర్-మంచిర్యాల ప్రధాన రహదారిలోని క్యాతన్‌పల్లి రైల్వే గేటు వద్ద అసంపూర్తిగా మారిన రైల్వే పైవంతెన పనులు చేపట్టాలని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆరుముల్ల పోషం, జిల్లా ఉపాధ్యక్షుడు బంగారి వేణుగోపాల్ డిమాండ్ చేశారు. శనివారం రామకృష్ణాపూర్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు.

నేడు కవి సమ్మేళనం

ఏసీసీ, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సాహితీ సంరక్షణ సమితి ఆధ్వర్యంలో ఆదివారం కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు ఎంవీ.పట్వర్ధన్, దండనాయకుల వామన్‌రావు శనివారం తెలిపారు. ఉదయం 10:30 గంటలకు స్థానిక రైల్వే వంతెన వద్ద ఉన్న సరస్వతి శిశుమందిర్‌లో జరిగే ఈ కార్యక్రమంలో 'నా గీత ప్రస్థానం' అనే అంశంపై ధర్మపురికి చెందిన గొల్లపల్లి రాంకిషన్ ప్రసంగం ఉంటుందన్నారు. కవులు, కళాకారులు, సాహితీప్రియులు హాజరుకావాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న గూడ రమేష్

ఘనంగా కొలువుదీరిన గణనాథులు

హాజీపూర్ (మంచిర్యాల గ్రామీణం), న్యూస్‌టుడే: నియోజకర్గవ్యాప్తంగా ప్రజలు శుక్రవారం వినాయక చవితి పండగను ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అన్ని గ్రామాల్లో వాడవాడలా ప్రత్యేక మండపాలను ఏర్పాటుచేసి గణేషుడి విగ్రహాలను ఏర్పాటుచేశారు. హాజీపూర్ మండలంలోని వేంపల్లి, గుడిపేట, నంనూరు, హాజీపూర్, దొనబండ, పడ్తనపల్లి, కర్ణమామిడి, పెద్దంపేట, ముల్కల్ల తదితర గ్రామాల్లో గణనాథుడి విగ్రహాలను యువకులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఏర్పాటుచేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు. టీఎస్ఎస్పీ 13వ పటాలంలో ఏర్పాటుచేసిన గణేశుడి మండపంలో పటాలం కమాండెంట్ మూర్తితో పాటు ఇతర అధికారులు, మహిళలు పూజలు చేశారు. మంచిర్యాల జిల్లా రవాణాశాఖాధికారి కార్యాలయంలో గణేశుడిని నెలకొల్పారు. ఈ సందర్భంగా జిల్లా రవాణాశాఖాధికారి కిష్టయ్య దంపతులు గణేశుడికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామాల్లో ఏర్పాటుచేసిన గణేశుడి మండపాల్లో ప్రత్యేక పూజలు, రాత్రి వేళల్లో భజనలు, నృత్యాలు చేస్తుండడంతో సందడి నెలకొంది. గ్రామాల్లో ఎలాంటి ఉద్రిక్తతలు తలెత్తకుండా హాజీపూర్ పోలీసులు ప్రత్యేక బందోబస్తు ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎస్పీ పటాలం కమాండెంట్ జీవీఎస్. మూర్తి, ఇతర అధికారులు, సిబ్బంది సర్పంచులు డేగ బాపు, కృష్ణమూర్తి, జాడి సత్యం, కోవరాజు, నాయికిని శంకరమ్మ, ఆకుతోట సత్తమ్మ, ఎంపీటీసీ సభ్యురాలు బేతు రమాదేవి, సంధ్యారాణి, రాయలింగు, బొడ్డు శైలజ, తదితరులు పాల్గొన్నారు.



దండేపల్లిలో పూజలు చేస్తున్న భక్తులు



పూజలు చేస్తున్న రవాణాశాఖాధికారి కిష్టయ్య దంపతులు



దండేపల్లిలో వినాయకుడి ప్రతిమను తీసుకొస్తున్న భక్తులు

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: వినాయక నవరాత్రి ఉత్సవాలను మండలంలోని వివిధ గ్రామాల్లో ఘనంగా ప్రారంభమయ్యాయి. విగ్రహాలను ఊరేగింపుగా తీసుకువచ్చి మండపాల్లో ప్రతిష్ఠించారు. భక్తులు పెద్ద ఎత్తున మండపాల వద్దకు చేరుకుని భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామగ్రామాన ఎక్కడ చూసిన పండగ వాతావరణం సంతరించుకుంది.

దండేపల్లి: వినాయక చవితిని పురస్కరించుకుని మండలంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. యువకులు, పిల్లలు తేడా లేకుండా పలు యువజన సంఘాలు, బాల సంఘాలు, కుల సంఘాల ఆధ్వర్యంలో విగ్రహాలను ప్రతిష్ఠించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇళ్లలోనూ మట్టి వినాయకులను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు.



పోలీసు పటాలంలో నిర్వహించిన శోభాయాత్ర..



ముల్కల్లలో పూజలు చేస్తున్న భక్తులు



గణేషుడికి పూజలు చేస్తున్న భక్తులు

ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: వయోజన విద్యాశాఖలో సాక్షరభారత్ కార్యక్రమంలో విధులు నిర్వహిస్తున్న మండలసమన్వయకర్తలకు ప్రభుత్వం ఉద్యోగభద్రత కల్పించాలని అప్పటిదాకా పోరాటం చేస్తామని సాక్షరభారత్ మండల సమన్వయకర్తల సంఘం జిల్లా అధ్యక్షుడు గూడ రమేష్ పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఎంసీఓల సంఘం సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ సాక్షరభారత్ ప్రారంభం నుంచి చాలీ చాలనీ వేతనాలతో విధులు నిర్వహిస్తున్నందున ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. వేతనాలు సక్రమంగా చెల్లించడం లేదని వెంటనే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. సాక్షరభారత్ కార్యక్రమం సెప్టెంబర్ నెలలో ముగుస్తున్నందున మండల సమన్వయకర్తలకు న్యాయం చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సాక్షరభారత్ మండల సమన్వయకర్తల సంఘం నాయకులు అశోక్, ప్రకాష్, శ్రీనివాస్, శ్యాంసుందర్, తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థిని తల్లికి నగదును అందజేస్తున్న సర్పంచి, ఉపాధ్యాయులు

ఉపాధ్యాయుల చేయూత

దండేపల్లి, న్యూస్‌టుడే: దండేపల్లి మండలం వెల్గనూర్ ఉన్నత పాఠశాలల్లో తొమ్మిదో తరగతి విద్యార్థిని వేమునూరి అఖిల చికిత్స కోసం గ్రామ సర్పంచి, స్థానిక ఉపాధ్యాయులు కలిసి రూ. 19,500 ఆర్థిక సాయం అందజేశారు. అఖిల ఈనెల 19న ఆటోలో పాఠశాల నుంచి ఇంటికి వెళ్తుండగా జరిగిన రహదారి ప్రమాదంలో తీవ్రంగా గాయపడటంతో హైదరాబాద్‌లో చికిత్స పొందుతోంది. పేద కుటుంబం కావడంతో సర్పంచి లింగాల తిరుపతి రూ. 2 వేలు, పాఠశాల సిబ్బంది కలిసి రూ. 17,500 మొత్తం రూ. 19,500 లను బాలిక తల్లికి శనివారం పాఠశాలలో అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ ఛైర్మన్ కాండ్రపు శ్రీనివాస్, సర్పంచి తిరుపతి, ప్రధానోపాధ్యాయుడు సఫ్దర్ అలీఖాన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిస్తున్న సభ్యులు

బీపీ మండల్ జయంతి వేడుకలు

ఏసీసీ: మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఛత్రపతి సాహూ మహరాజ్ సంఘర్షణ సమితి ఆధ్వర్యంలో బీసీ రిజర్వేషన్లకు పోరాడిన మహనీయుడు బీపీ మండల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమితి అధ్యక్షుడు ఆరె శ్రీనివాస్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల కోసం ఉద్యమాలు చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు చిట్యాల విక్రమ్, పట్టణ అధ్యక్షుడు పడాల రవి, సభ్యులు ఎర్రోళ్ల నరేష్, ఇప్ప రవి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ప్రేంసాగర్‌రావు

ప్రజా సమస్యలు పట్టని ప్రభుత్వం

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: సమస్యలను గాలికి వదిలి ఆచరణ సాధ్యం కాని హామీలతో తెరాస నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని మాజీ ఎమ్మెల్సీ కొక్కిరాల ప్రేంసాగర్‌రావు దుయ్యబట్టారు. గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని వెంకట్రావుపేట గ్రామంలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు కొక్కిరాల సురేఖ, కొత్త వెంకటేశ్వర్లు, మోత్కూరి వెంకటస్వామి గౌడ్, రంజిత్ సింగ్, రాజు, రాజలింగు, చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

ఏసీసీ, న్యూస్‌టుడే:
వేంకటేశ్వర - జయ జానకి నాయక, ఏషియన్
శ్రీనివాస - ఫిదా, లక్ష్మి- అర్జున్‌రెడ్డి,
మయూరి - నేనే రాజు నేనే మంత్రి

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచి చదువులతోపాటు క్రీడల్లో రాణించాలని నస్పూర్ తహసీల్దార్ కుమారస్వామి సూచించారు. శనివారం శ్రీరాంపూర్‌లోని విశ్వశాంతి హైస్కూల్‌లో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-17 కబడ్డీ బాలుర, బాలికల జట్ల ఎంపిక పోటీలు జరిగాయి.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న తహసీల్దార్ కుమారస్వామి

ఈ పోటీలను ప్రారంభించిన తహసీల్దార్ మాట్లాడుతూ క్రీడలతో మానసిక శారీరక ఉల్లాసం కలుగుతుందన్నారు. చిన్నప్పటి నుంచి మెలకువలతో క్రీడల్లో రాణిస్తే భవిష్యత్తులో మంచి క్రీడాకారులుగా ఎదుగుతారన్నారు. క్రీడాకారులు గెలుపు, ఓటములకు సమాన ప్రాధాన్యం ఇస్తూ ముందుకు సాగాలని ఆయన సూచించారు. శ్రీరాంపూర్‌కు చెందిన వ్యాయామ ఉపాధ్యాయుడు కార్తిక్ ప్రోకబడ్డీ పోటీల్లో రాణించడంపట్ల తహసీల్దార్ అతన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగాపూర్ సర్పంచి మల్లెత్తుల రాజేంద్రపాణి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాహెబ్ హుస్సేన్, కరస్పాండెంట్ శ్రీపాల్‌రెడ్డి, స్కూల్‌గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి రాజయ్య, కబడ్డీ, ఒలింపిక్ అసోసియేషన్ల జిల్లా కార్యదర్శులు రాంచందర్, రఘునాథరెడ్డి, మాజీ సర్పంచి గుంట జగ్గయ్య, దేవన్న, వార్డు సభ్యులు రాజబాబు, రమణాచారి, చెన్నూరి శ్రీనివాస్, క్యాతం సతీష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బండి తిరుపతి, వ్యాయామ ఉపాధ్యాయులు లింగమూర్తి, శేఖర్, నాయకులు శ్రీరాములు, సత్యనారాయణ పాల్గొన్నారు.

'అక్రమ కేసులతో ఇబ్బంది'

మంచిర్యాలనేరవిభాగం, న్యూస్‌టుడే: న్యాయపరంగా తాను ఏలాంటి నేరాలకు పాల్పడకపోయినా పోలీసులు అక్రమ కేసులు పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ పట్టణానికి చెందిన దీటి రవి పేర్కొన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ అతిథిగృహం ఆవరణలో తన కుటుంబసభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో పలు విషయాలను వెల్లడించారు. పట్టణంలోని గర్మిళ్ల, మంచిర్యాల శివారులలోని సర్వే నెం. 247, 208, 209లలో గల స్థలాలను తాను కొద్ది మందితో కలిసి చట్టపరంగా కొనుగోలు చేశానన్నారు. దీనిపై కొందరు ప్రజాప్రతినిధులు, ఇతరులు కలిసి పోలీసులపై ఒత్తిడి తీసుకువచ్చి తనపై కేసులు పెడుతున్నారన్నారు. ఇటీవల ఇసుక, భూ వివాదాల కేసులో తుపాకితో బెదిరించిన మల్లారెడ్డితోపాటు ఆ కేసుకు తనకు సంబంధాలు ఉన్నాయంటూ పోలీసులు అక్రమ కేసులు పెట్టారన్నారు. తనకు న్యాయస్థానం నుంచి బెయిలు మంజూరైనా పట్టణ పోలీసు అధికారులు కావాలని తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని రవి ఆరోపించారు. ఈ సమావేశంలో రవి భార్య శారద, తల్లి కాంతమ్మ, కుమారుడు సాయితేజ పాల్గొన్నారు.

మంచిర్యాల



మొక్కలతోనే మానవుని మనుగడ

ఏసీసీ మొక్కలతోనే మానవుని మనుగడ అని మంచిర్యాల డీసీపీ జాన్‌వెస్లీ పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని శ్రీశ్రీనగర్‌లో శుక్రవారం హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక దహించు అగ్ని ప్రార్థన మందిరం ఆవరణలో డీసీపీ ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఫాస్టర్ శాంతకుమార్, సంఘ సభ్యులు మనోహర్, రాజు, రాకేష్, యాకూబ్, రాజేందర్, అబ్రహం, పాల్గొన్నారు.

ఇళ్ల మధ్యలో మురుగు..

అల్లూరి సీతారామరాజునగర్ వాసుల కష్టాలు

శ్రీరాంపూర్(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: తీగల్‌పహడ్ పంచాయతీ ఊరుశ్రీరాంపూర్ అల్లూ సీతారామరాజు నగర్‌లోకి మురుగునీరు చేరి దుర్వాసన వస్తోంది. శ్రీరాంపూర్, సీసీసీ ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన మురుగునీరు అల్లూరి సీతారామరాజు నగర్‌లోని ప్రధాన కాల్వ నుంచి బయటకు వెళ్లాల్సి ఉంది. అలా జరుగకుండా కాలనీలోని ప్రధాన కాల్వ చెత్తా చెదారంతో నిండి ఉండటంతో మురుగునీరంతా అక్కడే నిల్వ ఉంటుంది.


తీగల్‌పహాడ్ పంచాయతీలో వృథాగా ఉన్న ట్రైసైకిళ్లు


అల్లూరి సీతారామరాజు నగర్‌లో చెత్తతో నిండిన మురుగునీటి కాల్వ

దీంతో కాల్వ నుంచి దుర్వాసన వచ్చి కాలనీవాసులను తీవ్ర ఇబ్బందులు పెడుతోంది. కాల్వలో మురుగు చేరడంతో కాలనీల్లో పందుల బెడద ఎక్కువగా ఉంది. వర్షాకాలంలో కాల్వ నుంచి మురుగునీరంతా ఇళ్లలోకి చేరడంతో గోడలు తడిసి శిథిలావస్థకు చేరుకుంటున్నాయి. మురుగునీటి ప్రధాన కాల్వను శుభ్రం చేయాలని పలుమార్లు పంచాయతీ సిబ్బంది దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని కాలనీవాసులు తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి పంచాయతీ 7వ వార్డు అల్లూరి సీతారామరాజు నగర్‌లోని సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

నిరుపయోగంగా ట్రైసైకిళ్లు

పంచాయతీలోని కాలనీల్లోని చెత్తను తొలగించేందుకు ప్రభుత్వం మంజూరుచేసిన ట్రైసైకిళ్లు పంచాయతీ కార్యాలయం వద్ద వృథాగా పడి ఉన్నాయి. స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా ఇళ్లలోని చెత్తను తీసుకెళ్లేందుకు ప్రభుత్వం అన్ని పంచాయతీలకు ట్రైసైకిళ్లను అందజేసింది. ప్రస్తుతం సైకిళ్లన్నీ పంచాయతీల్లో వృథాగా పడి ఉంటున్నాయి. పంచాయతీల నిధుల కొరత, సరైన సిబ్బంది లేకపోవడం వల్ల ట్రైసైకిళ్లు పనికి రాకుండా పోతున్నాయి. తగినంత సిబ్బందిని ఏర్పాటుచేసి ట్రైసైకిళ్లను వినియోగంలోకి తీసుకురావాలని ఊరుశ్రీరాంపూర్ వాసులు కోరుతున్నారు.

మురుగునీటి కాల్వను శుభ్రం చేయాలి



- కందుల ప్రశాంత్, ఊరుశ్రీరాంపూర్

ఊరుశ్రీరాంపూర్ అల్లూరి సీతారామరాజు నగర్‌లోని మురుగునీటి కాల్వను పంచాయతీ సిబ్బంది తక్షణే శుభ్రం చేయాలి. వర్షాకాలంలో కాల్వలోని నీరు ఇళ్లలోకి రాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి. మురుగునీటి నిల్వ వల్ల వచ్చే ఈగలు, దోమలతో కాలనీవాసులు అనారోగ్యం బారిన పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది స్పందించి క్రమంతప్పకుండా మురుగునీటి కాల్వలో చెత్తను తొలగించాలి.

త్వరలోనే కాల్వను శుభ్రం చేయిస్తాం

- అజ్మత్‌అలీ, పంచాయతీ కార్యదర్శి తీగల్‌పహాడ్

అల్లూరి సీతారామరాజు నగర్‌లోని ప్రధాన కాల్వలో మురుగునీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకుంటాం. సిబ్బందితో చెప్పి కాల్వలో పేరుకుపోయిన చెత్తను త్వరలోనే తొలగించి కాల్వను శుభ్రం చేయిస్తాం. పంచాయతీలో తగినంత సిబ్బంది లేకపోవడం వల్ల ట్రైసైకిళ్లు పక్కనే ఉంటున్నాయి. పంచాయతీకి వచ్చే ఆదాయం మేరకు సిబ్బందిని ఏర్పాటుచేసి ట్రైసైకిళ్లను వినియోగంలోకి తీసుకొస్తాం.


సమావేశంలో మాట్లాడుతున్న శంకర్

నెలనెలా మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: మధ్యాహ్న భోజన కార్మికులకు సరిగా బిల్లులు రాక అప్పుల పాలవుతున్నారని నెలనెలా బిల్లులు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పోతు శంకర్ డిమాండ్ చేశారు. శనివారం దండేపల్లిలో జరిగిన మధ్యాహ్నభోజన కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నెలనెలా వేలాది రూపాయలు అప్పు చేసి వంటావార్పు చేస్తున్నా సరిగా బిల్లులు రావడం లేదని ఆరోపించారు. నెలకు రూ. 18 వేల వేతనం చెల్లించాలని, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, 60 ఏళ్లు నిండిన తర్వాత పింఛను కల్పించాలని కోరారు. సెప్టెంబరు 3న మంచిర్యాలలో సంఘం జిల్లా ప్రథమ మహాసభలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు శ్రీదేవి, సభ్యులు పాల్గొన్నారు.


చిన్నారులకు టీకాలు వేస్తున్న వైద్యసిబ్బంది

పిల్లలందరికీ టీకాలు వేయించాలి

దండేపల్లి, న్యూస్‌టుడే: ఒకే టీకాతో మీజిల్స్, రూబెల్లా వ్యాధులను నివారించగలుగుతామని 15 ఏళ్లలోపు పిల్లలందరికి టీకాలు వేయించాలని గుడిరేవు సర్పంచి చిట్ల మంజు భార్గవి కోరారు. స్థానిక ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలలో చిన్నారులకు శనివారం టీకాలు వేశారు. ఆమె మాట్లాడుతూ వ్యాధులను పూర్తిగా నిర్మూలించడానికి ప్రభుత్వం పిల్లలందరికి టీకాలు వేసే విధంగా చర్యలు తీసుకుందని వచ్చే నెల 25 వరకు అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీకాలు వేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం రాణి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

29న 'చలో ఆర్ఎం కార్యాలయం ముట్టడి'

మంచిర్యాల(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 29న 'చలో ఆర్ఎం కార్యాలయ ముట్టడి' నిర్వహిస్తున్నట్లు ఎంప్లాయిస్ యూనియన్ మంచిర్యాల డివిజనల్ అధ్యక్షుడు అన్నం మురళీ ఓ ప్రకటనలో తెలిపారు. ఎన్నికల్లో గెలుపొందిన తెలంగాణ ఎంప్లాయిస్ యూనియన్ సంవత్సర కాలంగా కార్మికుల సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. న్యాయమైన డిమాండుల సాధన కోసం ఈయూ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించామని, 29న చలో ఆర్ఎం కార్యాలయాన్ని ముట్టడిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ కార్మికులు, ఈయూ నాయకులు, కార్యకర్తలు ఎక్కువ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ భీష్మ అన్నారు. మంచిర్యాలలోని ఓ పాఠశాలలో విద్యార్థులకు శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మత్తు పదార్థాలతో యువత చెడు అలవాట్లకు బానిస అవుతున్నారని అన్నారు. వీటితో అనేక మంది అనారోగ్యం పాలు అవుతున్నారని చెప్పారు. విద్యార్థులు మత్తు పదార్థాలు వాడకుండా ప్రజల్లో చైన్యం తేవాలని కోరారు. ప్రభుత్వ వైద్యురాలు నీరజ మాట్లాడుతూ చాలమంది పొగాకు, జర్దా, మద్యం, గంజాయి వాడటం వల్ల అనేక రకాల జబ్బులు వస్తున్నాయని తెలిపారు. మద్యం తాగిన మత్తులో దొంగతనాలు, హత్యలు చేసి జైలు పాలు అవుతున్నారని తెలిపారు. ఆబ్కారీ శాఖ ఎస్సై దిలీప్ మాట్లాడుతూ మంచిర్యాల ప్రాంతంలో ఎక్కువ గంజాయి రవాణా సాగుతోందని చెప్పారు. మత్తు పదార్థాల నివారణకు విద్యార్థులు ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. అనంతరం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యుడు ఫయాజ్‌ఖాన్, పాఠశాల యాజమాన్యం, సిబ్బంది పాల్గొన్నారు.


విద్యార్థుల ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎం అండ్ హెచ్ఓ భీష్మ, అబ్కారీ ఎస్సై దిలీప్

సమస్యలు పరిష్కారానికి నిరసన దీక్షలు

మంచిర్యాల గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థలో మండల స్థాయిలో విధులు నిర్వహిస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లు, అకౌంటెంట్లు, అటెండర్లను ప్రభుత్వం సత్వరమే క్రమబద్ధీకరించాలని, సమస్యలను పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 11వ రోజుకు చేరాయి. ఈ సందర్భంగా సెర్ప్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు కిరణ్ మాట్లాడుతూ ప్రభుత్వం సెర్ప్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను సత్వరమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించడంతో పాటు వారి వేతనాలను పెంచాలని ఆయన డిమాండ్ చేశారు. సెర్ప్ ఉద్యోగుల సంక్షేమ సంఘం నాయకులు ఆనంద్ బాబు, నరేష్, అశోక్, తిరుమల,పాల్గొన్నారు.


సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నిరసన దీక్ష చేస్తున్న సెర్ప్ ఉద్యోగులు

కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

మంచిర్యాల పట్టణం: కళాకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తోందని ఇన్ఛార్జి ఆర్డీఓ శ్యామలదేవి అన్నారు. మంచిర్యాలలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో శనివారం రాత్రి ప్రపంచ జానపద దిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ కళాకారులకు ఉపాధి కల్పించాలని ప్రభుత్వం గౌరవ వేతనం ఇస్తుందన్నారు. వృద్ధ కళాకారులకు పింఛన్లు ఇస్తుందన్నారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమానికి ముందుగా బెల్లంపల్లి చౌరస్తా నుంచి వేదిక వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ జానపద జాతర కార్యక్రమంలో చిరతల రామరాయణం, యక్షగానం, ఒగ్గు కథ, భాగవతం, రామాయణం కళారూపాలను నృత్య ప్రదర్శనలు చేశారు.


మాట్లాడుతున్న ఇన్ఛార్జి ఆర్డీఓ శ్యామలదేవి

EENADU CLASSIFIEDS

AGRIBUSINESS

POULTRY

Poultry కోళ్ళలో వచ్చే C.R.D. వ్యాధికి 3-5 రోజులలో ఆయుర్వేద నివారణ. హోమ్ డెలివరి, డా॥ శర్మ, గోమాత ఆర్గనిక్స్, వైజాగ్. 8978494227 / 7306219696.

BUSINESS SERVICES

WANTED DEALERS/AGENTS

తక్కువ పెట్టుబడితో టీ ప్యాకెట్లు అమ్మడం ద్వారా ఎక్కువ లాభం ఆర్జించండి. MSK Tea Co. 33B, Tvakoilst, Thiruvanmiyvr, Chennai-41, Near RTO Park. 09840072722/ 09003020592

BUSINESS OFFER

Business Opportunity in Education & E-Pay Seva Dist & Mandal Area wise 9052339052/ 8498963334/ 8498963335/ 8790439969

Goodnews For Internet Users Learn Affiliate & Youtube Earn 30K (PM) WWW.w3cashflow.com ✆ 9966322278/ 8374601125.

"లాభదాయక పరిశ్రమలు" అనే పుస్తకంలో డిమాండ్ ఉన్న వందకు పైగా సరికొత్త పరిశ్రమల వివరాలు కావలసిన అనుమతులు, బ్యాంక్‌లోన్ పొందే విధానం, ప్రభుత్వ సబ్సిడీలు, ముద్రయోజన ధర: 299 ✆ 9908043424

నాగేంద్ర కుటీరపరిశ్రమ. ప్లాస్టిక్ వస్తువులు తయారయ్యే హ్యాండ్‌మేడ్ & హైడ్రాలిక్ మిషన్స్ అమ్మకం. తయారైనవి కొంటాం, Govt. రిజిస్ట్రేషన్. రాజమండ్రి, వైజాగ్ ✆ 88850 99387. (నో ఛార్జెస్).

రూ. 25,000/- పెట్టుబడితో మంచి సంపాదన. స్కూల్స్, కాలేజీల్లో Health Project. జిల్లాలవారీగా ఫ్రాంఛైజీకి ఆహ్వానం. Meditrix, ✆ 7997584124/ 7893449208.

రియల్ ఎస్టేట్ వ్యాపారంలో కొత్త కాన్సెప్ట్‌తో సొంత ఇల్లు, కారు మరియు జీవితంలో ఆర్థికంగా స్థిరపడాలనుకునే వారికి స్వాగతం ✆ 9063446007/ 9121647479

COMPUTER EDUCATION

వినాయక చవితి శుభాకాంక్షలతో UICT Computers Any Course @ 770/-. Courses: PGDCA, DTP, TALLY, HARDWARE Mukharam Plaza, Chennur Road Mancherial. Cell: 98489 80213.

MULTIMEDIA

ARENA యానిమేషన్‌లో విద్యార్థిగా చేరండి. ఉద్యోగంతో వెళ్ళండి! 10th/ ఇంటర్/ డిగ్రీ (P/F) అయిన వారికి శుభవార్త! గత 20 సం॥లుగా 20 దేశాలలోని 5 లక్షలకు పైగా విద్యార్థులకు నిరుద్యోగులకు "మల్టీమీడియా యానిమేషన్ & సినీగ్రాఫిక్స్ (VFX)" కోర్సులో శిక్షణనిచ్చి దేశవిదేశీ సంస్థలలో & సినీ పరిశ్రమలలో ఉద్యోగాలు కల్పిస్తున్న ఏకైక సంస్థ. అరీనా యానిమేషన్- ఇప్పుడు మన కరీంనగర్ బ్రాంచి వార్షికోత్సవం సందర్భంగా మొదటి 10 అడ్మిషన్లకు 50% వరకు ఫీజు రాయితీ (లేదా) ఫ్రీ Laptop# సెల్: 99513 77744.

EDUCATION

ఇంటర్, డిగ్రీ పూర్తిచేసిన విద్యార్థులు PPTTC ట్రైనింగ్ & సర్టిఫికెట్ ప్రభుత్వ ఆమోదిత కొరకై సంప్రదించండి. 87905 60307.

HEALTH CARE

✚ డాక్టర్ విజిట్ ✚
న్యూరో ఫిజీషియన్
ప్రతి రోజు
తలనొప్పి, కండరాల జబ్బులు, ఫిట్స్, పక్షవాతం, నరాల బలహీనత, మూతి వంకర, మెడనొప్పి, తల తిరగడం, వెన్నునొప్పి, వణుకు మొదలగు సమస్యల నివారణకు సంప్రదించండి.
డా॥ అనికేత్. పాండే MD, DM
న్యూరో ఫిజీషియన్
ఎక్స్-అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆఫ్ మెడిసిన్
ప్రభుత్వ వైద్య కళాశాల-ఔరంగబాద్-మహారాష్ట్ర
(ర.నెం.03270)
ఉ॥ 09 గం॥ల నుండి సా॥ 8 గం॥ల వరకు అందుబాటులో ఉంటున్నారు.
ఫోన్ ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోగలరు.
మా వద్ద : EEG, NCS, ENMG, LAB
మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటి, మంచిర్యాల
Cell : 73309 935 07, 94946 16108

✚ డాక్టర్ విజిట్ ✚
రుమటాలజిస్ట్
తేది : 29-08-2017 మంగళవారం రోజున ఉ॥ 09 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు.
మెడ, నడుము, మోకాళ్ళు, చేతివేళ్ళు, మొ॥ కీళ్ళ నొప్పులతో బాధ పడుతున్నారా! దీనిని కీళ్ళవాతం అంటారు. ఈ కీళ్ళవ్యాధి నివారణకు సంప్రదించవలసిన డాక్టర్
"రుమటాలజిస్ట్" డా॥ పి. భానుతేజ
MBBS, D-ORTHO, DNB ORTHO, MCH ORTHO, FELLOWSHIP IN JOINT RHEUMATALOGY
ఫోన్ ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ తీసుకోండి
మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటి, మంచిర్యాల
73309 93507
9494616108

✚ నేడే డాక్టర్ విజిట్ ✚
డా॥ పి.పవన్ కుమార్
M.D.D.M., (Consultant Neuro Physician)
నరముల వైద్య నిపుణులు
సెల్: 9966927327
ఆదివారము ఉ॥ 10 గం॥ల నుండి సా॥ 6-00 గం॥ల వరకు విజిట్
న్యూలక్ష్మీ మెడికల్ స్టోర్స్
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎదురుగా, నిర్మల్, సెల్: 9849441221
Sreeja Ads - 9849477808

NUERO

✚ డాక్టర్ విజిట్ ✚
న్యూరో ఫిజీషియన్
ప్రతి ఆదివారము
తేది : 27-08-2017 ఆదివారం రోజున ఉ॥ 09 గం॥ల నుండి సా॥ 6 గం॥ల వరకు
డా॥ శరవణకుమార్ దేవ్‌పల్లి MD, DM
న్యూరో ఫిజీషియన్
మా వద్ద : EEG, NCS, ENMG, LAB
మేధ న్యూరో కేర్ సెంటర్
బెల్లంపల్లి రోడ్, కోర్టు ముందు, హైటెక్‌సిటి, మంచిర్యాల
Cell : 73309 935 07, 94946 16108

INDUSTRY

MACHINERY FOR SALE

ప్లాస్టిక్ ఇంజక్షన్ మొల్డింగ్ మిషన్ 100 Tones కెపాసిటి గల మిషన్ అమ్మబడును. ✆ 91007 20757

REAL ESTATE

HOUSE FOR SALE

శామీర్‌పేట దగ్గర విల్లా ప్లాట్స్ & HMDA గేటెడ్ కమ్యూనిటీలో 2 BHK ఇండిపెండెంట్ ఇండ్ల ధర రూ॥ 24 లక్షలు. 80% బ్యాంక్ లోన్‌తో సేల్‌కు కలవు. స్కైవే, జీనోమ్ వ్యాలీ, Hyd. ✆ 77020 16545.

28లక్షల 50 వేలకే B.B.నగర్ దగ్గరలో HMDA గేటెడ్ కమ్యూనిటిలో 2BHKఇంట్లో A/c, T.V. ఫుల్ ఫర్నిష్డ్ మరియు ఓపెన్ ప్లాట్లు, విత్ బ్యాంక్‌లోన్. Ph: 9059959696

మంచిర్యాల లోకాలిటీ జన్మభూమినగర్‌లో కరూర్ వైశ్యా బ్యాంక్ ప్రక్కన 150 గ॥లలో ఉన్న G+2, 3 అంతస్తులు ఉత్తరం ఫేసింగ్ 20 ft. రోడ్ నెలకు 20,000/- కిరాయి వచ్చే ఇల్లు అమ్మబడును. Cell: 89198 77423, 93939 09007.

LAND FOR SALE

మంచిర్యాల జిల్లా, భీమిని (మం), రాంపూర్ శివారులో 5 ఎకరాల వ్యవసాయ భూమి అమ్మబడును. రాంపూర్ ప్రాజెక్ట్ క్రింద కెనాల్ సౌకర్యం కలదు. వాటర్ సోర్స్ కలదు. సంప్ర॥ 80965 84583, 91825 06428.

PLOT FOR SALE

Adhibatla, Tukkuguda, Pharmacity HMDA Final Approved Gated Community Plots for Sale. with Bank Loans Hyderabad ✆ 8801279050

Patta Land Battisawargan Shivvaru, Ponnari, Best Lay out for Colleges. Cell No. 97042 94925, 83416 56031.

Medchal HMDA Prime Villa Plots NH-44, Facing Venture Gated Comm, All Amenities Dir Access to Medchal Rly Stn, 5 Min to Bus Stand. Spot Reg 70% Bank Loan. 9963584000/ 9959392345.

మంచిర్యాల జిల్లాలో ఇండిపెండెంట్ ఇండ్లు, ఓపెన్ ప్లాట్స్, అపార్ట్‌మెంట్స్, వ్యవసాయ భూములు కొనబడును మరియు అమ్మబడును. లోన్ సౌకర్యం కలదు.(Timings-10AM TO 5PM). Cell: 80082 63567.

మైనేని డవలపర్స్ వారి తెలంగాణ తిరుపతి యాదగిరి గుట్టకు ఆనుకొని DTCP అప్రూవ్డ్ గే॥ కమ్యూనిటీ లే అవుట్‌లో ప్లాట్లు 75 % లోన్ స్పా॥రి॥ & EMI's ✆ 7396241418

మంచిర్యాల పట్టణంలోని హింది హైస్కూల్ ప్రక్కన 3 షెటర్స్ గల కమర్షియల్ ప్లాట్ అమ్మబడును. Cell: 99895 25801.

హైద్రాబాద్‌లో తక్కువ ధరలో గజం 3350/- రూ॥కే HMDA ప్లాట్స్ కలవు 22 లక్షలకే 2BHK హౌస్ Nr. ఆదిబట్ల, TCS, BELL ఆఫర్ 3 రో॥ మాత్రమే. ✆ 9642142265

JOBS

B.R.N Multi Group of Marketing Wanted Sales Executives & Receptionist (Female) Contact: 90003 83123, 80742 02055.

Lalitha Spices Wanted Distributors & Sales Executives Experienced Candidates are Required ✆ 9030732777/ 8341443477

Wanted Marketing Manager New District wise. Contact immediately Sysford Healthcare. Kukatpally Hyd. ✆ 97045 45445.

హోలిస్టిక్ హోమియోకేర్ మంచిర్యాల నందు పనిచేయుటకు రిసెప్షనిస్ట్‌లు (Degree), కాంపౌండర్స్ (Inter), ఆఫీస్ బాయ్స్ (10th) ఫుల్ టైం/పార్ట్ టైం కావలెను. సంప్ర: 99637 00800, 08736-250800.

Need Faculties for Computer Retail Sales Nursing English to Nirmal (Salary Negotible) Brightlight society. ✆: 9989717587/ 8939883472, bala.blsngo@gmail.com.

హైదరాబాద్‌లోని ఇళ్లల్లో 24గం॥లు వృద్ధులకు సేవ చేయడానికి, వంట చేయడానికి, పిల్లలను చూసుకోవడానికి 100 మంది ఆడవారు/ మగవారు కావలెను. జీతం: 9 వేలు భో+ వసతి ఫ్రీ. ✆ 7032025222.

సబ్జెక్టులు: E.T, M.P.H.W (F) M.L.T, కి బోధించుటకు లెక్చరర్లు కావలెను. Q: B.Tech, G.N.M /B.Sc (నర్సింగ్) సంప్ర॥ 98490 10893, 83411 70170.

మంచిర్యాల్ HYDలో 24Lic 2BHK ఇండిపెండెంట్ ఇండ్లు అపార్ట్‌మెంట్స్, ఎకరాలు Open ప్లాట్లు అమ్మబడును. అలాగే తిరుపతిలో కూడా బ్యాంక్‌లోన్‌లో Cell: 70367 72244.

పార్ట్‌టైం- ఫుల్‌టైం: మీ మండలంలోని స్కూల్ కాలేజీలకు ID Cards సప్లై చేస్తూ నెలకు 5000 నుండి 10,000 వరకు సంపాదించండి. సంప్ర॥ 77998 98677.

Wanted Sales Officer, Super Stockists & Stockists for a Leading Soft Drink & Juice Company Only FMCG. Exp 1 Year. 098945 77000. Email: md@podaranfoods.com

జీతం: 8000-15000 వరకు ఉచితవసతి భోజనం చదువున్న లేకున్న ఉచిత నర్సింగ్ ట్రైనింగ్ ఇచ్చి స్త్రీ/పులకు నర్సింగ్‌కేర్ జాబ్ చూపించబడును. 9966310431/ 9010137634.

ప్రముఖ TV 11 న్యూస్ ఛానల్‌కు జిల్లాల స్థాయిలో స్టాఫ్ రిపోర్టర్‌లు, & ఫ్రాంఛైజీలు, నియోజక వర్గస్థాయి రిపోర్టర్‌లు కావలెను. ✆ AP: 86390 00084 / 79937 04937 / TS: 81423 22214 / 53.

పెద్దవారికి సేవచేయుటకు యువతీ యువకులు వెంటనే కావలెను. జీతం: 9 వేలు, ఉచిత భోజనం + వసతి. ECIL, హైద్రాబాద్ ✆ 9502192727, 9000165899.

నిరుద్యోగులకు శుభవార్త స్వతహాగా మీ ప్రాంతంలో ఉద్యోగ అవకాశం టి.వి, ఫ్రిడ్జ్, ఏ.సి, డి.టి.ఎచ్ ఎలక్ట్రికల్ ఇతర డిప్లమో కోర్సులు నేర్పించి మీకు ప్లేస్‌మెంట్స్ ఇవ్వబడును. ✆ 9603327027

మెడిలైఫ్ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్‌లో పని చేయుటకు అనుభవం కల్గిన నర్సులు, ఆరోగ్యశ్రీ బిల్లింగ్, కార్పొరేట్ బిల్లింగ్, రెస్పిరేటరీ థెరపిస్ట్, సెక్యూరిటీ, హౌజ్ కీపింగ్ సిబ్బంది కావలెను. సెల్: 99083 41991.

మంచిర్యాలలోని బాబా రాందేవ్‌జీ గారి పతంజలి ఆయుర్వేదిక్ షాపులో పని చేయుటకు ఉత్సాహవంతులైన వర్కర్స్ కావలెను. సంప్ర: 96522 27079, 90599 87308.

మార్కెటింగ్ పర్సన్స్ కావలెను. అనుభవం గల వారికి ప్రాధాన్యత కలదు. ఫీల్డ్‌వర్క్ చేసే వారికి మాత్రమే. Cell: 99081 05457, 77998 89053.

Wanted to Teach English, Maths and EVS From Classes I-V. Excellent E/M. Echoda. ✆: 9063965600, 9848314747, 9533366100.

MARKETING / SALES

Wanted Marketing Executives for a Reputed Photo, Album Printing Digital Press. Two Wheeler Must. Nirmal, Adilabad. Candidates Preffer. 8977077736/ 9100235553.

Wanted Areawise Sales Officers, Executives for Farmil Pencil Company (Patented Product). 9642570107/ 9885057799/ 9394131143

ప్రభుత్వ కాంట్రాక్టర్ వద్ద మండలాల వారిగా పనిచేయుటకు M/F మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. మంచి జీతం ఇవ్వబడును. ✆ 9100639214/ 9133511799

DRIVERS

లైఫ్ స్టయిల్ ఫర్నీచర్, కరీంనగర్ గాంధీ రోడ్‌లో పని చేయుటకు Tata Ace, Ashok Layland, Ape ట్రాలీ నడుపుటకు లైసన్స్ బ్యాడ్జీ కల్గిన వర్కర్ కం డ్రైవర్స్ కావలెను. జీతం: 7000/-, ఉచిత వసతి. సెల్: 99498 63130.

ACCOUNTING

Tally GST Suvidha Providers For GST Registrations And Services - Tally ERP9 Training With GST Implementation - Tally Software Sales Services: Vasishta Solutions Opp: RBHV School Chennur Road, MANCHERIAL Contact: 96523 28568, 70937 24996.

IT HARDWARE

తమంచిర్యాల స్థానికులకు మాత్రమే- కంప్యూటర్ సేల్స్ & సర్వీస్‌లో పనిచేయుటకు ఫుల్ టైం ఉద్యోగావకాశం. అర్హతలు- కంప్యూటర్ హార్డ్‌వేర్ & బేసిక్ ట్రబుల్ షూటింగ్, సాఫ్ట్‌వేర్ ఇన్‌స్టాలేషన్ నందు కనీస నాలెడ్జి/ అనుభవం 95055 56600

MEDICAL

Urgently Req Bloodbank Technicians Exp/ Freshers & Marketing Exe's Sanjeevini Bloodbank. RTC 'X' Roads, Hyd. ✆ 9246508593

TOURS & TRAVELS

2/9 & 24/10 రామేశ్వరం, 17/8 & 28/11 పంచద్వారక, 5/9 & 22/9 చార్‌ధామ్, 17/10 & 31/10 కాశీ, 11/9 నుండి 22/9 వరకు డైలీ పుష్కర యాత్రలు. 22/9 శ్రీలంక. సాయిచరణ్ ✆ 93983 36779.

8/9 కావేరి పుష్కర, కర్ణాటక టూర్ 2/10, 21/10 & 8/11 కాశిలో 9 ని॥ అలహాబాద్ సీతామడి, వింధ్యాచల్, గయా, అయోధ్య, నైమిశరణ్యం 21/10 & 2/11 రామేశ్వరం, కన్యాకుమారి, 20/11 అష్టగణపతులు, అష్టజ్యోతిర్లింగాలు 5 ద్వారకాలు మ॥ప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్ 21/10 షిరిడి ఏ.సంతోష్:- 9666388301

ముంబై & గుజరాత్. 14/9 ట్రైన్ రూ. 5500 గేట్ వే ఇండియా, సిద్ధి వినాయక, ద్వారక, సోమ్‌నాద్, నాగేశ్వర్, ఫోర్‌బందర్, భావ్‌నగర్ - సముద్రంలో శివలింగాలు. రవి టూర్స్ ✆ 8096513988

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.



29న ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: ఎస్సీ కార్పొరేషన్ రుణాల మంజూరు కోసం అభ్యర్థులకు ఈ నెల 29న ఉదయం 11 మంచిర్యాలలో ఐకేపీ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు శనివారం మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ తెలిపారు. ఉపాధి రుణాల కోసం దరఖాస్తులు చేసుకున్న నిరుద్యోగ యువతీ యువకులు ఒరిజనల్ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు తీసుకొని రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ మేనేజర్లు పాల్గొంటారని ఆయన తెలిపారు.



నస్పూర్‌లో ఆందోళన చేస్తున్న మహిళలు

మద్యంతో కుటుంబాలు విచ్ఛిన్నం

నస్పూర్(శ్రీరాంపూర్ గ్రామీణం), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న మద్యం విధానం వల్ల చాలా కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని ప్రగతిశీల మహిళా సంఘం(పీఓడబ్ల్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. జ్యోతి పేర్కొన్నారు. శనివారం నస్పూర్ కాలనీలో పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో మహిళలు మద్యం విధానానికి వ్యతిరేకంగా ఆందోళన చేశారు. ఈ సందర్భంగా పీఓడబ్ల్యూ అధ్యక్షురాలు మాట్లాడుతూ ఆదాయం పేరుతో ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వ్యాప్తంగా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారన్నారు. ప్రభుత్వం మద్యం దుకాణాలను నియంత్రించకపోతే చాలా కుటుంబాలు నాశనమవుతాయని ఆమె పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం దుకాణాలు నడవకుండా అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి ఎం.మంగ, నాయకురాళ్లు వజ్ర, కవిత, భూమక్క, లక్ష్మి, పద్మ, నాగమణి, నర్సమ్మ, విజయ తదితరులు పాల్గొన్నారు.

అటవీశాఖ ఉద్యోగాలపై అవగాహన సదస్సులు

శాంతినగర్, న్యూస్‌టుడే: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని నిరుద్యోగ బీసీ అభ్యర్థులకు అటవీశాఖలో భర్తీ చేయనున్న ఉద్యోగాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేసినట్లు కేంద్రం సంచాలకుడు జి.ప్రవీణ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాకేంద్రంలోని బీసీ స్టడీసర్కిల్‌లో ఈనెల 28న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈసదస్సు ఉంటుందన్నారు. అదేరోజు నిర్మల్‌లోని నందన డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు నిర్వహిస్తామన్నారు. ఈనెల 30న మంచిర్యాల, కుమురంభీమ్ జిల్లాల వారికి మంచిర్యాలలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవగాహన సదస్సు ఉంటుందన్నారు. పూర్తి వివరాలకు 08732-221280, 99496 84959 ఫోన్‌నెంబర్లను సంప్రదించాలన్నారు.

ఉచిత శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

శాంతినగర్, న్యూస్‌టుడే: ఎస్సీ స్టడీ సర్కిల్ ద్వారా అందించే ఉచితశిక్షణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కేంద్రం సంచాలకుడ కుంటాల రమేష్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. టీఎస్‌పీఎస్సీ ద్వారా నిర్వహించే ఉద్యోగాల భర్తీ పరీక్షలైన బ్యాంకింగ్, ఆర్ఆర్‌బీ, ఎస్ఎస్‌సీ, పరీక్షల కోసం ఆరునెలల పాటు ఉచిత శిక్షణ అందిస్తున్నామన్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, కుమురంభీం జిల్లాలకు చెందిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. ఈనెల 28వతేదీ నుండి సెప్టెంబర్ 8వరకు ఆన్‌లైన్ ద్వారా టీఎస్‌స్టడీసర్కిల్‌సర్కిల్.ఇన్ ద్వారా దరఖాస్తు చేసుకొని ప్రింటవుట్ కాపీని స్టడీసర్కిల్ కేంద్రంలో సమర్పించాలన్నారు. సెప్టెంబర్ 17న ఆన్‌లైన్‌లో అర్హత పరీక్ష ఉంటుందన్నారు. ఎస్సీ-75, ఎస్టీ-10, ఓబీసీ-15 శాతం ప్రకారం సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. ఎస్సీ, ఎస్టీలకు రూ.2లక్షలు, ఓబీసీలకు రూ.1లక్ష వార్షికాదాయం మించకుండా ఉన్నవారు అర్హులన్నారు. పూర్తి వివరాలకు 94941 49416, 99492 89050 ఫోన్ నెంబర్లను సంప్రదించాలన్నారు.

కొత్త దారిలో కష్టసుఖాలు!

(మొదటిపేజీ తరువాయి) జిల్లా ఆదిలాబాద్‌లో గిరిజన విశ్వవిద్యాలయం ఏర్పాటు చేయాలని ప్రత్యేక డిమాండ్ కొనసాగింది. దీనికి ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా ఉద్యమ సమయంలో సానుకూలంగానే స్పందించారు. ఆరు సంవత్సరాల అనంతరం విశ్వవిద్యాలయాల మార్పు మళ్లీ తెరపైకి వచ్చింది. కేయూ పరిధిలో గత వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్‌లు ఉండగా ప్రవేశపరీక్షల నిర్వహణ, ఇతర విధివిధానాలు కరీంనగర్, నిజామాబాద్ జిల్లా(టీయూ,ఎస్‌యూ)లకు వర్తించేవి. ఈ నేపథ్యంలో ఉమ్మడి జిల్లాలోని మంచిర్యాల, కుమురం భీం జిల్లాలను కరీంనగర్‌లోని శాతవాహన విశ్వవిద్యాలయంలోకి, నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాలను నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలోకి వెళ్లనున్నాయి.

కేయూతో అనుకూలతలు..ప్రతికూలతలు..

కాకతీయ విశ్వవిద్యాలయం (కేయూ).. విశ్వవిద్యాలయాల నిధుల సంఘం(యూజీసీ) పరిధిలో పనిచేస్తుంది. నేషనల్ అక్రిడిటేషన్ కౌన్సిల్ గుర్తింపు(న్యాక్) ఉండటం అదనపు ప్రయోజనం. న్యాక్ గుర్తింపు వల్ల విద్యాలయాలకు ఆర్థిక ప్రయోజనంతో పాటు అధ్యాపకులకు పరిశోధన చేసేందుకు అవకాశాలు ఉంటాయి. జిల్లాలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2005లో న్యాక్ 'బి' గ్రేడ్ సాధించగా 2016లో బి ప్లస్ అర్హత పొందింది. ఈ కళాశాలకు ఏటా రూ.2 కోట్ల నిధులు సమకూరుతున్నాయి. మంచిర్యాల నుంచి వరంగల్‌కు రైల్వేమార్గం ఉండటంతో రెండు గంటల వ్యవధిలోనే విశ్వవిద్యాలయం చేరుకునే వీలు ఉంది. విద్యార్థులకు ప్లేస్‌మెంట్లు, శిక్షణ అవగాహన సదస్సులు, పీహెచ్‌డీ, పరిశోధనలు చేసేందుకు అవసరమైన నిధులు విశ్వవిద్యాలయం సమకూర్చటం అనుకూలంగా ఉన్నాయి.

☛ కేయూ పరిధిలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాతో పాటు వరంగల్, ఖమ్మం జిల్లాల కళాశాలలు ఉండటంతో సిబ్బందిపై అదనపు భారం పడుతుంది. పరీక్షల నిర్వహణ, మూల్యాంకనం, పరిపాలన పరంగా జరిగే పనులకు తీవ్ర జాప్యం ప్రతికూల అంశాలు.

ఆందోళనలు ప్రారంభం

మంచిర్యాల జిల్లాలోని కళాశాలలను ఎస్‌యూలో చేర్చటంపై నిరసనలు ప్రారంభమయ్యాయి. కేయూలోనే కొనసాగించాలని విద్యాసంస్థల యాజమాన్యాలతో పాటు విద్యార్థిసంఘాలు గళమెత్తుతున్నాయి. ఇప్పటికే ఐక్య విద్యార్థి సంఘాల నాయకులు రాష్ట్రమంత్రి జోగురామన్నకు కేయూలోనే కొనసాగించాలని వినతిపత్రం అందించగా, ప్రైవేటు కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరిని కలిసే దిశలో ఉన్నారు.

ఎస్‌యూతో కొంత మోదం.. కొంత ఖేదం

✦ మంచిర్యాల, కుమురంభీం జిల్లాల్లోని డిగ్రీ/పీజీ విద్యాలయాలు కేయూలో నుంచి ఎస్‌యూ పరిధిలోకి వెళ్లటం కొంత మోదం మరికొంత ఖేదం కలిగించనున్నాయి. శాతవాహన విశ్వవిద్యాలయం మంచిర్యాల జిల్లాకు భౌగోళికపరంగా దగ్గరగా ఉంది. ఎస్‌యూ పరిధిలో కళాశాలల సంఖ్య తక్కువగా ఉండటంతో పరిపాలన పరంగా పనులు వేగవంతంగా జరిగే అవకాశాలు ఉన్నాయి. విద్యార్థులతో పాటు యాజమాన్యాలు వారి సమస్యలను వేగవంతంగా పరిష్కరించుకునే వీలు ఉంది. ఎస్‌యూలోకి కళాశాలల సంఖ్య పెరగడంతో ఆదాయం పెరగనుంది.

✦ ఎస్‌యూలో 2012 నుంచి ప్రవేశాలు మొదలుకాగా ఇప్పటి వరకు పురోగతి సాధించలేక పోయింది. ఇప్పటికీ ఏటా నిర్వహించే ప్రవేశ పరీక్షలు కేయూనే నిర్వహిస్తోంది. న్యాక్ గుర్తింపు లేకపోవటం వల్ల ఎస్‌యూకు జాతీయస్థాయిలో ఆదరణ లేదు. అధ్యాపకులకు పరిశోధనలు, విద్యార్థులు పీహెచ్‌డీ చేసే వీలు లేకపోవటం పల్ల విద్యార్థులతో పాటు ప్రొఫెసర్లు యూనివర్శిటీ మార్పుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.



కేయూ పరిధి నుంచి మార్చొద్దని మంత్రి రామన్నకు వినతిపత్రం అందచేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

పరిపాలన ఎస్‌యూతో సౌలభ్యం



- రచన, మంచిర్యాల ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

డిగ్రీ/పీజీ విద్యాభ్యాసంలో కేయూతో పోల్చితే ఎస్‌యూలో పరిపాలన కొంత సౌలభ్యంగా ఉంటుంది. కేయూలో ప్రస్తుతం కళాశాలల సంఖ్య ఎక్కువగా ఉండటం వల్ల పరీక్షల నిర్వహణ కష్టతరంగా ఉంది. ఎస్‌యూ పరిధిలోకి జిల్లా చేరితే విద్యార్థులకు కొన్ని సంవత్సరాల వరకు ఇబ్బందులు ఉంటాయి. ఎస్‌యూ మరింత అభివృద్ధి చేయాల్సి ఉంది. గ్రంథాలయాలు, ల్యాబ్‌లు, ఇతర సౌలభ్యాలు కేయూలోనే అధికం. ముఖ్యంగా న్యాక్ గుర్తింపు ఎస్‌యూకు లేకపోవటం ఇబ్బందికర విషయమే. ప్రభుత్వం విద్యార్థులకు మేలు జరిగేలా నిర్ణయం తీసుకోవాలి.

ప్రమాణాలు పెరిగితేనే ప్రయోజనం



- జీపీవీ శేఖర్, విశ్రాంత ప్రభుత్వ అధ్యాపకుడు

కొన్నేళ్ల కిందట ఎస్‌యూ ప్రారంభమైంది. కేయూతో పోల్చితే ఇక్కడ ప్రమాణాలు చాలా తక్కువగా ఉన్నాయి. ఇప్పుడిప్పుడే ప్రభుత్వ కళాశాలల్లో విద్యావ్యవస్థ పటిష్టం అవుతోంది. ఈ తరుణంలో ప్రమాణాలు కలిగిన మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎస్‌యూలోకి వెళ్లటంతో అభివృద్ధి నిలిచిపోయే అవకాశాలు ఉన్నాయి. కేయూ, ఎస్‌యూ స్థాయిలలో అధ్యాపకులు, ఆచార్యులతో పాటు ఉన్నతాధికారుల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. పోస్టులను పూర్తిస్థాయిలో నియామకం చేస్తే బాగుంటుంది. జాతీయ స్థాయిలో గుర్తింపు లేని ఎస్‌యూ అభివృద్ధికి ప్రభుత్వం చొరవ చూపిన తర్వాత విశ్వవిద్యాలయాల మార్పులు చేస్తే బాగుంటుంది.

కేయూలోనే కొనసాగించాలి



కృష్ణకుమార్, ప్రైవేటు డిగ్రీ కళాశాల కరస్పాండెంట్

చరిత్ర కలిగిన కేయూ పరిధిలోనే మంచిర్యాల జిల్లాను కొనసాగించాలి. వరంగల్‌కు రైల్వే, రోడ్డు మార్గం ఉన్నందున ఏలాంటి దూరభారం కలగదు. ముఖ్యంగా జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న కేయూలో విద్యార్థులకు ప్రయోజనం ఉంటుంది. విశ్వవిద్యాలయాల మార్పును రద్దుచేయాలని విద్యాశాఖ మంత్రి శ్రీహరిని కోరుతాం.

న్యాక్ గుర్తింపు వృథా అవుతుంది



నారాయణరెడ్డి, మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్

మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాల న్యాక్ బి నుంచి బి ప్లస్ గ్రేడ్ పొంది ఉంది. ప్రతి సంవత్సరం రూ.2 కోట్ల నిధులు వస్తుండటంతో కళాశాలలో మెరుగైన వసతులు కలుగుతున్నాయి. ఈ తరుణంలో కేయూ నుంచి ఎస్‌యూ లోకి వెళ్లటంతో నిధులు నిలిచిపోనున్నాయి. ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలి.

ప్రాణం తీసిన అజాగ్రత్త

పురుగుల మందు ప్రభావంతో వ్యక్తి మృతి

లక్సెట్టిపేట, న్యూస్‌టుడే: పత్తి చేనుకు పురుగుల మందు పిచికారి చేయడంలో అజాగ్రత్త వ్యక్తి ప్రాణాలను బలిగొంది. ఎస్సై బి. సమ్మయ్య తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మిట్టపల్లి గ్రామానికి చెందిన రామిల్ల లింగయ్య(42) గ్రామంలోని తమ సొంత పత్తి చేనులో పురుగుల మందు పిచికారి చేశారు. మద్యం మత్తులో ఉన్న లింగయ్య పిచికారి సమయంలో ముఖానికి గుడ్డ కట్టుకోకపోవడంతో దాని ప్రభావానికి గురయ్యాడు. చేను నుంచి ఇంటికి వచ్చిన లింగయ్య పరిస్థితిని గమనించిన కుటుంబ సభ్యులు మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు లింగయ్య మృతి చెందినట్టు వెల్లడించారు. మృతుడి భార్య విజయ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చిన్నారి అమ్మకం వ్యవహారంపై విచారణ

మధ్యవర్తిగా సోమగూడెం ఆర్‌ఎంపీ వైద్యుడు

కాసిపేట గ్రామీణం: మంచిర్యాల జిల్లాలో శనివారం ఓ చిన్నారిని అమ్మారంటూ వార్తలు రావడం కలకలం సృష్టించింది. మందమర్రికి చెందిన ఓ యువతి(29) మంచిర్యాలలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో మూడు రోజుల కిత్రం ప్రసవించి మగ బిడ్డకు జన్మనిచ్చింది. సోమగూడెంకు చెందిన ఆర్‌ఎంపీ వైద్యుడు పుట్టిన బాబును మధ్యవర్తిగా ఉండి అమ్మకానికి పెట్టినట్లు ప్రచారం జరగడంతో జిల్లా పిల్లల సంక్షేమాధికారి ఆనంద్ రంగంలోకి దిగి విచారణ చేపట్టారు. సదరు మహిళ ప్రసవించిన ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి విచారణ చేయగా శుక్రవారం రోజునే వారు డిశ్చార్జి అయ్యారు. ప్రసవించిన నాటి నుంచి బాబు సదరు మహిళ వద్ద లేడు. బాబుకు అనారోగ్యం కారణంతో పిల్లల ఆసుపత్రిలో చేర్పించారని విచారణలో తేలింది. సోమగూడెంలో ఆర్‌ఎంపీ వైద్యుడిగా చేస్తున్న వ్యక్తి మధ్యవర్తిగా కాసిపేట గ్రామానికి చెందిన ఒక కుటుంబానికి బాబును విక్రయించేందుకు బేరం కుదిర్చినట్లు ప్రచారం జరిగింది. దీంతో జిల్లా పిల్లల సంక్షేమాధికారి ఆనంద్ సోమగూడెం పరిధిలోని కాసిపేట పోలీస్‌స్టేషన్‌కు చేరుకొని ఎస్సై పోచంపల్లి సతీష్‌తో కలిసి విచారణ చేపట్టారు. సోమగూడెంకు చెందిన ఆర్‌ఎంపీని పిలిపించి సదరు మహిళా వివరాలు తెలుసుకొని వారిని పోలీస్‌స్టేషన్‌కు పిలిపించారు. పోలీస్‌స్టేషన్‌కు సదరు మహిళ తన బాబుతోపాటు కుటుంబసభ్యులతో రావడంతో అధికారులు వారి నుంచి వివరాలు తెలుసుకున్నారు. ఎవరికీ తమ బాబును విక్రయించలేదని తప్పుడు ప్రచారం చేశారని అధికారులకు నివేదించారు. వైద్యానికి డబ్బులు కూడా లేకపోవడంతో తమకు పరిచయస్థుడైన ఆర్‌ఎంపీ వైద్యుడు వద్ద అప్పు తీసుకొని వైద్యసేవలు అందించామని సదరు మహిళ సోదరి తెలిపారు. ప్రభువరణ్ అనే సింగరేణి ఉద్యోగి తన సోదరిని గర్భవతిని చేసి మోసం చేయడంతో ఇటీవల మందమర్రి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

ఏడు రోజుల పనికి ఒప్పుకుంటేనే..

(మొదటిపేజీ తరువాయి) ఆమోదిస్తేనే 20 శాతం కనీస వేతన పెరుగుదలకు అంగీకరిస్తామని యాజమాన్యం తేల్చి చెప్పింది. ముసాయిదా ఒప్పందంపై ఇక సంతకాలు చేయడమే తరువాయి అనుకున్న కార్మిక సంఘాలకు.. అందులో పొందుపర్చిన ఆంక్షలు విస్మయానికి గురి చేశాయి. 24న రాత్రి ఒంటి గంట వరకు జరిగిన చర్చలు నిష్ఫలమయ్యాయి. తిరిగి 25న భేటీ అయిన కార్మిక సంఘాలు, మరోసారి ముసాయిదా ఒప్పందంపై సంతకాలు చేయవచ్చని ఆశించినప్పటికీ ఫలితం లేకపోయింది. పది శాతం హాజర్ల బోనస్ చెల్లించాలంటే, భూగర్భంలో పనిచేసే కార్మికులకు నెలకు 18, ఉపరితలంలో నెలకు 22 వాస్తవ హాజర్లు ఉన్నవారికి మాత్రమే అర్హత ఉంటుందని ఆంక్షలు విధించింది. భూగర్భ అలవెన్సు కూడా 16 వాస్తవ హాజర్లపైనే లభిస్తుందని యాజమాన్యం తేల్చి చెప్పింది. ఈ అంశాలపై కార్మిక సంఘాలు అంగీకరిస్తాయా, యాజమాన్యమే ఉప సంహరించుకుంటుందా? అనేది తేలాల్సి ఉంది. ఈనెల 29, 30 తేదీల్లో రాంచీలో డ్రాఫ్ట్ కమిటీ భేటీ అయి చర్చిస్తుంది, 31న కోల్‌కతాలో వేతన కమిటీ పూర్తిస్థాయి సమావేశం జరుగుతుంది. 31న ఒప్పందం కుదరని పక్షంలో ఇప్పట్లో పదో వేతన ఒప్పందం కుదిరే అవకాశం కనిపించడంలేదు.

కార్మిక సంఘాలు దిగిరావడంపై చర్చ

పదో వేతన ఒప్పందం చర్చలు పలు మలుపులు తిరుగుతోంది. తొలుత ఏడు శాతానికి మించి పెంచలేమన్న యాజమాన్యం, ప్యాకేజీలను తెరపైకి తెచ్చింది. పదే పదే ప్యాకేజీలు ప్రస్తావించడంతో, విసుగుచెందిన కార్మిక సంఘాలు 25 శాతానికి తగ్గేది లేదని తేల్చి చెప్పాయి. చివరికి యాజమాన్యం 21 శాతం ఇవ్వడానికి రాంచీ సమావేశాల్లో సుముఖత వ్యక్తం చేసింది. చివరి క్షణంలో తొమ్మిదో వేతన ఒప్పందంలో సాధించుకున్న నాలుగు శాతం ప్రత్యేక అలవెన్సు ఇవ్వాల్సిందేనని పట్టుబట్టడంతో మూడు రోజుల చర్చలు బెడిసికొట్టాయి. దిల్లీలో జరిగిన సమావేశంలో 21 శాతం నుంచి 20కి తగ్గించుకుని, నాలుగు శాతం అలవెన్సును ఇవ్వాలని ప్రతిపాదించడంతో యాజమాన్యం, తన వ్యయ కోతల్ని తెరపైకి తెచ్చింది. అధికారులకు 15 శాతం వేతన పెరుగుదల ఉందని చెప్పిన యాజమాన్యం వారికి కోల్‌ఫీల్డ్ అలవెన్సు ఏడు శాతం ఇస్తున్న విషయాన్ని ప్రస్తావించలేదు. అధికారులకు చెల్లిస్తున్న అలవెన్సుల శాతాన్నీ పట్టించుకోలేదనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

కోటి మొక్కల సింగరేణి

- హరితహారంలో లక్ష్యం చేరిక
- మంచిర్యాల జిల్లాలో 9.98 లక్షలు

మందమర్రి, న్యూస్‌టుడే: ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మూడో విడత హరితహారంలో సింగరేణి నిర్దేశించుకున్న లక్ష్యాన్ని అధిగమించింది. శనివారం నాటికి 46 రోజుల్లో కోటి మొక్కలను నాటి తనదైన ముద్ర వేసుకుంది. గత నెల 12న ప్రారంభమైన హరితహారం ఇంకా కొనసాగుతోంది. 11 ఏరియాలో నిత్యం మొక్కలు నాటడంతో పాటు సమీప పట్టణాలు, గ్రామాల ప్రజలు, రైతులకు మొక్కలను పంపిణీ చేస్తున్నారు. ప్రధానంగా ఉపరితల బొగ్గు గనులు, కార్మికవాడల్లోని ఖాళీ స్థలాల్లో మొక్కలను నాటి సంరక్షణ చర్యలు తీసుకుంది. కార్మికులు, కార్మికకుటుంబాలు, అధికారులు, విద్యార్థులు, సేవా సమితి సభ్యులు, రెస్క్యూ సభ్యులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, వివిధ ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో మొక్కలు నాటిస్తున్నారు. మరో వైపు రాష్ట్ర రహదారులు, కార్మికవాడల్లోని అంతర్గత రోడ్లు, ప్రధాన మార్గాల్లో మొక్కలు నాటుతున్నారు. మంచిర్యాల జిల్లాలో 9,98,380 మొక్కలను నాటింది. మంచిర్యాల జిల్లాలోని మందమర్రి ఏరియాలో 3,65,366, శ్రీరాంపూర్ ఏరియాలో 6,33,014, కుమురంభీం జిల్లాలోని బెల్లంపల్లి ఏరియాలో 5,92,000 మొక్కలను నాటింది. సింగరేణిలోనే అత్యధికంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని భూపాలపల్లి ఏరియాలో 12,03,500 మొక్కలను నాటారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలోని కార్పొరేట్ ప్రాంతంలో 3,74,127 కొత్తగూడెం ఏరియాలో 7,50,554, ఇల్లెందులో 4,20,650, మణుగూరు ఏరియాలో 4,60,600, పెద్దపల్లి జిల్లాలోని రామగుండం-1 ఏరియాలో 3,86,000, రామగుండం-2 ఏరియాలో 4,63,000, రామగుండం-3 ఏరియాలో 4,09,000 మొక్కలను నాటించింది. ఉచితంగా 40,70,000 మొక్కలు పంపిణీ చేశారు. మొత్తంగా ఇప్పటి వరకు 1,01,27,011 మొక్కలను నాటింది.



మొక్కలు నాటుతున్న అధికారులు, విద్యార్థులు



మాటల్లేవ్.. మాట్లాడుకోవడాల్లేవ్

- ★ 'ఉన్మత' మూకీ లఘు చిత్రంతో ఆకట్టుకున్న వడ్యాల్ యువత
- ★ యూట్యూబ్‌లో మంచి ఆదరణ

లక్ష్మణచాంద, న్యూస్‌టుడే



చిత్రంలోని పాత్రల్లో వడ్యాల్ యువకులు హరీష్, శ్యాం, రాము

సినిమా అయినా.. లఘు చిత్రం అయినా మొదటగా గుర్తుకు వచ్చేవి మాటలు, పాటలు.. వీటితో హిట్టయినవి కోకొల్లలు.. కానీ లఘుచిత్రాన్ని కేవలం మూకీ పద్ధతిలో(మాటల్లేకుండా) అర్థమయ్యేలా షార్ట్‌ఫిల్మ్‌ను తీశారు లక్ష్మణచాంద మండలంలోని వడ్యాల్ యువకుడు హరీష్. దర్శకుడు కావాలన్న కలను సాకారం చేసుకోవాలన్న చిన్న లక్ష్యంతో.. సమాజంలో జరుగుతున్న ప్రత్యక్ష సంఘటనలను ఆధారం చేసుకుంటూ కథను రూపొందించారు. లఘుచిత్రాన్ని వడ్యాల్ గ్రామంలోనే తన స్నేహితుల సహకారంతో నిర్మించి పూర్తిచేశారు. వీరు తీసిన చిత్రానికి యూట్యూబ్‌లో మంచి ఆదరణ లభించింది. అధికంగా వీక్షించి వీరి నటనను అభినందించారు. మాటల్లేకుండా నటన ద్వారానే షార్ట్‌ఫిల్మ్ తీసిన వడ్యాల్ యువకుడు హరీష్‌పై కథనం..

వడ్యాల్ గ్రామానికి చెందిన యువకుడు హరీష్ దర్శకుడు కావాలన్న ఉద్దేశంతో తరచూ సినిమాలపై ఆసక్తిని పెంచుకున్నారు. సమాజంలో జరుగుతున్న నేరాలు, ఘోరాలను ఆసక్తిగా తిలకిస్తారు. అయితే సమాజంలో జరుగుతున్న క్రైంను దృష్టిలో ఉంచుకొని కథను రూపొందించారు. అమ్మానాన్నలు లేని ఓ యువకుడు ఓ అమ్మాయిని ప్రేమిస్తే.. ఆ అమ్మాయి యువకునికి అమ్మానాన్నకంటే ఎక్కువగా ప్రేమించి చక్కగా చూసుకుంటుంది. ఇటువంటి సమయంలో అమ్మాయిని ఓ విలన్ హతమారుస్తారు. అమ్మాయి లేనిలోటును గుర్తుచేసుకుంటూ విలన్‌ను చంపాలన్న కసితో ఉన్మాదిగా మారుతారు. ఈ సన్నివేశాలన్నీ కూడా కేవలం మాటల్లేకుండా నటనతో అద్భుతంగా తీయంటం.. చూసే వారు సైతం అంతే ఆసక్తిగా చూడటం వల్ల మంచి గుర్తింపు వచ్చింది. లఘుచిత్రాన్ని చూస్తున్నంత సేపు ఇతర ప్రదేశాల్లో తీసారమేనన్న భావన కలుగుతుంది. కానీ స్థానికంగా వడ్యాల్ గ్రామంలోని కొన్ని ప్రదేశాలను ఎంచుకొని నెలరోజుల పాటు కష్టపడి దీన్ని పూర్తిచేశారు. యూట్యూబ్‌లో చేర్చటం ద్వారా వీరికి చక్కని గుర్తింపు దక్కింది.



చిత్రంలోని ఓ సన్నివేశం

నటనలో జీవించారు..

హరీష్ కథను అనుకున్నప్పుడు పాత్రదారుల కోసం అన్వేషించారు. ఆర్థికంగా ఇబ్బందులు లేకుండా స్నేహితుల సహాయాన్ని కోరారు. ఇందు కోసం వారిలోని ప్రతిభను గుర్తించి వారినే నటనకు ప్రోత్సహించారు. ఎవరు ఏ పాత్ర పోషించాలో కథలోని సన్నివేశాలను వారికి వివరించారు. అందరూ సమ్మతించటంతో అనుకున్నదానికంటే చక్కగా నిర్మించేందుకు అవకాశం దక్కింది. పాత్రదారులుగా వడ్యాల్ గ్రామానికి చెందిన పొలాస శ్యాం, రాము, భీమన్న, చంద్రయ్య, రాజు, కెమెరామెన్ సాయికిరణ్‌రాజు, బ్యాగ్రౌండ్ మ్యూజిక్ ప్రాస్ లక్కా వ్యవహరించారు.

మరో భాగాన్ని తీసేందుకు సిద్ధమవుతున్నాం..
- హరీష్, యువకుడు, వడ్యాల్



ఉన్మత చిత్రాన్ని మొదటిబాగంలో మాటల్లేకుండా కేవలం నటనతోనే అర్థమయ్యేలా తీశాం. మొదటి బాగంలో దాదాపు 12 నిమిషాల పాటు సన్నివేశాలతో రూపొందించారు. రెండో బాగంలో మరో 15నిమిషాల పాటు నిర్మిస్తాం. షార్ట్‌ఫిల్మ్ తీయాలన్న ఆలోచనతో కథను సిద్ధం చేశాను. కుటుంబ సభ్యులు, మిత్రుల సహకారంతో నిర్మించాం. స్థానికంగా ఉన్న గుడిసె, ఇళ్లను, ప్రాంతాన్ని ఎంచుకొని అందుకు తగ్గట్లుగా నిర్మించాం. త్వరలోనే మరో బాగాన్ని పూర్తిచేస్తాను. దర్శకున్ని కావాలన్న కళను నెరవేర్చుకుంటాను.

అరచేతిలో ఆటలు... ఒత్తిడిలో కనుపాపలు!





- ✤ సంగణకం, స్మార్ట్‌ఫోన్లకు అత్తుకుపోతున్న చిన్నారులు..
- ✤ నేత్రాలు, శారీరక రుగ్మతలపై ప్రభావం ఉంటుదంటున్న వైద్యులు
- ✤ గుబులు రేపుతున్న 'బ్లూవేల్'

మంచిర్యాలఅర్బన్, న్యూస్‌టుడే

గతంలో చిన్న పిల్లలు అన్నం తినాలంటే చందమామను చూపిస్తో... లాలి పాటలు పాడుతూనో తినిపించాల్సి వచ్చేది. తరం మారింది.. సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతోంది. పిల్లల చేతికి చరవాణి ఇస్తేగానీ నోట్లోకి ముద్దపోని విధంగా తయారైన కాలం. చందమామ కథలు, తాతయ్య, అమ్మమ్మలు చెప్పే కబుర్లు కనుమరుగయ్యాయి. ఇప్పటికే టీవీలకు, వీడియోగేమ్స్‌లకు అలవాటు పడిపోయిన చిన్నారులకు స్మార్ట్ మొబైల్ ఫోన్లు మరింత దగ్గరవుతున్నాయి. దీంతో చిన్నారుల్లో శారీరక, మానసిక రుగ్మతలు తలెత్తే ప్రమాదం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఎక్కువ సమయం టీవీల ముందు, సంగణకాలు, చరవాణిలు, ట్యాబ్‌లతో ఆటలాడటంతో చిన్న వయస్సులోనే దృష్టిలోపం తప్పదని వైద్యులు హెచ్చరిస్తున్నారు. చిన్నారులను వీలైనంతగా బుల్లితెర ఆటలకు దూరంగా ఉంచి మైదానం ఆటలు ఆడించటం వల్ల వారిలో ఆత్మవిశ్వాసం పెరిగి శారీరకంగా బలంగా తయారవుతారని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. సామాజిక మధ్యమాల ద్వారా బ్లూవేల్ క్రీడ విస్తృతంగా వ్యాపిస్తున్న తరుణంలో జిల్లాలోని చిన్నారులు, యువత ఈ ఆటల మోజులో పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై 'న్యూస్‌టుడే' కథనం..

తల్లిదండ్రులే కొనిస్తున్నారు.. మైదానాల ఆటలు మర్చిపోతున్నారు..

ఒకప్పుడు ఇంట్లో అందరికీ కలిపి ఒక ఫోన్ ఉండేది. ప్రస్తుతం ఇంట్లో వ్యక్తులు ఎందరుంటే అన్ని ఆధునిక చరవాణులు. తమ పిల్లలకు స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లను కొనివ్వటంతో పాటు దగ్గరుండి ఆటలను నేర్పిస్తున్నారు. వీడియోగేమ్‌లను చాలా బాగా ఆడుతున్నారని చూసి మురిసిపోతున్నారు. యువత కూడా క్షణం ఖాళీ సమయం దొరికిందంటే చాలు ఫేస్‌బుక్, వాట్సాప్‌లలో చిట్‌చాట్‌లతో పాటు ఆటలాడుతూ విలువైన సమయాన్ని వృథా చేస్తున్నారు. పెద్దలను చూసి చిన్నారులు వారి బాటలోనే వెళ్తున్నారు. ఆటవస్తువుల సామగ్రి కంటే వీడియోగేమ్స్ ఎక్కువగా అమ్ముడుపోతున్నాయని వ్యాపారులు పేర్కొంటున్నారంటే వీటి ప్రభావం ఏ స్థాయికి చేరిందో అర్థం చేసుకోవచ్చు. మైదానాలతో పాటు ఇండోర్ ఆటలు ఆడే చిన్నారులు రానురాను తగ్గిపోతున్నారు. పాఠశాలకు సెలవు దినం వచ్చిందంటే చాలు మైదానాలు చిన్నారుల ఆటపాటలతో కళకళలాడేవి. మొబైల్ ఫోన్లలో ఎప్పుడైతే ఆటలు మొదలయ్యాయో అప్పటి నుంచి మైదానాలు వెలవెలబోతున్నాయి..





ఇలాంటి ఆటలను మరచిపోతున్నారు..

'దేశంలో రెండువారాల వ్యవధిలో 12 నుంచి 19 ఏళ్ల వయస్సువారు ఆరుగురికిపైగా బ్లూవేల్ ఆట ఆడుతూ ఆత్మహత్యకు పాల్పడ్డారు. రష్యా, చైనా, సౌదీఅరేబియా, బ్రెజిల్, అర్జెంటీనా, చిలీ, ఇటలీ వంటి దేశాల్లోనూ యుక్తవయస్కుల మరణాలు నమోదయ్యాయి.'

'వివాదాస్పద అంతర్జాల ఆత్మహత్యల క్రీడ 'బ్లూవేల్'. ఈ ఆటలు ఆడుతూ చిన్నారులు ఆత్మహత్యలకు పాల్పడటంపై ఇటీవల దిల్లీ హైకోర్టు ఆందోళన వ్యక్తం చేసింది.'

'బ్లూవేల్ క్రీడకు సంబంధించిన సమాచారాన్ని గుర్తించేందుకు హాట్‌లైన్‌నుగానీ, వెబ్ పోర్టల్‌నుగానీ ఏర్పాటు చేయాలని నాస్కామ్, భారత డేటా భద్రత మండలి పేర్కొంటూ, తల్లిదండ్రులు, పాఠశాలలు, కళాశాలలన్ని అప్రమత్తం చేయాలని మహిళా, శిశు అభివృద్ధి మంత్రిత్వశాఖకు సూచించింది.'

'ప్రాణాంతక క్రీడైన బ్లూవేల్‌కు సంబంధించిన అనుసంధానాల్ని తొలగించాలని వారం రోజుల కిందట కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వశాఖ అంతర్జాల దిగ్గజాలు గూగుల్, ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, మైక్రోసాఫ్ట్, యాహులను ఆదేశించింది'

'బ్లూవేల్ క్రీడ కారణంగా అసంబద్ధ ప్రవర్తనతో ఉండే చిన్నారులపై అప్రమత్తంగా ఉండాలంటూ జాతీయ చిన్నారుల హక్కుల పరిరక్షణ కమిషన్ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులకు సూచించింది.'

నేత్ర సమస్యలు తలెత్తే ప్రమాదం
- యశ్వంతరావు, నేత్రవైద్య నిపుణులు, మంచిర్యాల



చాలామంది చిన్నారులకు చిన్న వయస్సులోనే కంటి అద్దాలు వస్తున్నాయి. దీనికి ప్రధాన కారణం టీవీ ఎక్కువగా చూడటం. కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్‌లలో ఆటలాడటమే. టీవీలు దూరంగా చూస్తున్నా కంటికి చాలా దగ్గరగా ఫోన్‌లు పెట్టుకొని ఆటలాడుతున్నారు. పోషకాలతో కూడిన కూరగాయలు తినకుండా పిజ్జా, బర్గర్‌తో పాటు ఇతర ఆహారపదార్థాలను తినటం కూడా పిల్లల అనారోగ్యానికి కారణమవుతున్నాయి.

కార్టూన్ నెట్‌వర్క్ ఛానెళ్లు... ట్యాబ్ ఆటలు

చిన్నారులు ఇంట్లో ఉన్నారంటే కార్టూన్ నెట్‌వర్క్ ఛానెళ్లకు అతుక్కుపోతున్నారు. ఇవి చూస్తే కానీ అన్నం తినమని మొండి పట్టుపట్టే వారు లేకపోలేదు. ఇక కంప్యూటర్, స్మార్ట్‌ఫోన్, ట్యాబ్‌లలో క్యాండీక్రష్, టెంపుల్‌రన్, సబ్‌వే సర్ఫర్స్ వంటి ఆటలతో పిల్లలు బాహ్య ప్రపంచాన్నే మరచిపోతున్నారు. జెటెక్స్, పోగో, చోటాభీమ్‌లతో పాటు వీడియోగేమ్ ఆటలు చిన్నారులను అమితంగా ఆకర్షిస్తున్నాయి. మైదానం ఆటలు, పుస్తకపఠనానికి దూరమవుతున్న చిన్నారుల మానసిక, శారీరక ఎదుగుదలపై దీని వల్ల తీవ్రమైన ప్రభావం పడుతుంది.



ఎదుగుదలపై ప్రభావం
- సురేష్‌కుమార్. పిల్లల వైద్యనిపుణులు ,మంచిర్యాల




చిన్నపిల్లల మానసిక, శారీరక ఎదుగుదల మైదాన ఆటలపైనే ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతం పాఠశాలల్లో మైదానాలు లేకపోగా ఆటలు కూడా ఆడిపించటం లేదు. పిల్లలు టీవీలకు, స్మార్ట్‌ఫోన్‌లకు అతుక్కుపోతున్నారు. దీని ప్రభావం పిల్లలపై ఉంటుంది. చురుకుదనం తగ్గటంతో పాటు సోమరితనం, అలసట పెరిగే ప్రమాదం ఉంది. చిన్నవయస్సులోనే ఊబకాయం సమస్య ఎదురయ్యే ప్రమాదం ఉంది. ఈ ఆటలు ఒక వ్యసనంలా మారి చదువుకు విఘాతం ఏర్పడే ప్రమాదం లేకపోలేదు. పిల్లలను నొప్పించకుండా వారిని నెమ్మదిగా వీడియోగేమ్స్‌కు దూరం అయ్యేలా తల్లిదండ్రులు నచ్చజెప్పాలి.

20లోనే 60లా మారుతారు..
- శ్రీకాంత్‌రెడ్డి, డీఎస్‌డీవో



గిల్లిదండ, గోలీలు, క్యారమ్, చెస్, ఫుట్‌బాల్, క్రికెట్, కబడ్డీ ఇలా ఏ ఆటైనా చిన్నారులు ఆడారంటే వారిలోని శరీరాకృతి వయస్సుకు తగ్గట్టుగా ఉంటుంది. మైదానంలో నలుగురితో ఆటలాడటం వల్ల వారిలో సమష్టి తత్వం పెరుగుతుంది. ఇంట్లో ఒంటరిగా వీడియోగేమ్స్ లాంటి వాటికి అలవాటైతే పిల్లల మానసిక పరిస్థితిలో సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. మైదానం ఆటలు ఆడని చిన్నారులు భవిష్యత్తులో 20 సంవత్సరాల వయస్సులోనే 60 ఏళ్లవారిగా మారి అనారోగ్య సమస్యల బారిన పడే ప్రమాదం ఉంటుంది. పాఠశాలల్లో, ఆరుబయట మైదానాల్లో పిల్లలు నిత్యం కనీసం రెండు గంటలైనా ఆటలాడేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలి.

అమ్మ ఒడి.. ఆనంద ఒరవడి



- ✦ గర్భిణులకు తోడుగా 102
- ✦ సురక్షితంగా ఇంటికి చేరవేస్తున్న వాహనాలు
- ✦ 6 చోట్ల సేవలు ప్రారంభం
- ✦ మరింత విస్తరిస్తే పేద మహిళలకు ప్రయోజనం

బేల, న్యూస్‌టుడే

ప్రసవ, మరణాల నియంత్రణలో భాగంగా తల్లీబిడ్డల సంరక్షణకు ప్రభుత్వం అన్నివిధాలుగా సాయం చేస్తోంది. మెరుగైన వైద్యసేవల్లో భాగంగా 108, 104 వాహనాల మాదిరిగా ప్రత్యేకంగా గర్భిణుల కోసం 102 అమ్మఒడి పేరుతో వాహనాలను ప్రారంభించింది. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గర్భిణులను నెలవారీగా పరీక్షల నిమిత్తం ఆసుపత్రులకు, ప్రసవ అనంతరం తల్లీబిడ్డలను ఇంటికి సురక్షితంగా వాహనాలు చేరవేస్తున్నాయి. నిరుపేద మహిళలకు వీటి సేవలు తోడుగా నిలుస్తున్నాయి. వాహనాలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రభుత్వం 102 సంఖ్య కేటాయించారు. జిల్లాలో అమ్మఒడి వాహనాలతో గర్భిణులకు చేకూరుతున్న ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' కథనం.

ప్రసవ మరణాలు సున్నశాతానికి పడిపోవాలని, భావితరం ఆరోగ్యంగా ఎదగాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గర్భిణుల కోసం ప్రత్యేక పథకాలు అమలుచేస్తోంది. గర్భిణులకు రూ.12 వేల ఆర్థిక సాయం అందించడంతో పాటు నవజాత శిశువులకు కేసీఆర్ కిట్లు పంపిణీ చేస్తున్నారు. నెలవారీగా పరీక్షలకు వచ్చే గర్భిణులు, ప్రసవ అనంతరం తల్లీబిడ్డలను సురక్షితంగా చేర్పించేందుకు 102 వాహనాలు ప్రారంభించింది. ఆదిలాబాద్ జిల్లాకు 6 వాహనాలు కేటాయించింది. అత్యధిక ప్రసవాలు నమోదయ్యే ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, మారుమూల ఏజెన్సీ గిరిజనులను దృష్టిలో ఉంచుకుని తొలివిడతలో ఆరుచోట్ల వీటిని కేటాయించారు. ఆదిలాబాద్‌లోని రిమ్స్, బేల, తలమడుగు, బజార్‌హత్నూర్, బోథ్, ఉట్నూర్ మండలాలను ఎంపిక చేశారు. డిసెంబర్ 28 నుంచి వాహనాల సేవలు అందుబాటులో వచ్చాయి. పీహెచ్‌సీలకు అనుసంధానం చేస్తూ వాహనాలను కేటాయించారు. వాహనంతో పాటు పైలెట్ 24 గంటల పాటు అందుబాటులో ఉంటారు.



బేల మండలం కరోణి నుంచి స్కానింగ్ పరీక్షల కోసం రిమ్స్ తరలిస్తున్న గర్భిణుల వివరాలు రికార్డులో నమోదు చేస్తున్న పైలట్ పవన్



బేల పీహెచ్‌సీలో ప్రసవం అనంతరం తల్లీబిడ్డను వాహనంలో కూర్చొబెట్టిన పైలట్ పవన్

ప్రతి నెలా 9న గర్భిణులకు పరీక్షలు


సెలవు రోజూ వస్తే మినహా ప్రతినెలా 9వ తేదీన అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు వైద్యపరీక్షలు నిర్వహిస్తారు. ఇక్కడ ఆరు రకాల పరీక్షలు నిర్వహిస్తారు. ఆయా గ్రామాల వారీగా గర్భం దాల్చి మహిళల వివరాలు ఆశాకార్యకర్త, ఏఎన్ఎం వద్ద అందుబాటులో ఉంటాయి. పరీక్షలు నిర్వహించే రోజు అమ్మఒడి వాహనం వస్తుందని రెండోరోజుల ముందే సమాచారం ఇస్తారు. ఆ రోజు ఉదయం నుంచి అమ్మఒడి వాహనం గర్భిణులను ఆయా ఆసుపత్రులకు తీసుకొచ్చి చికిత్స అనంతరం ఇళ్లకు చేరవేస్తుంది. కొన్ని పీహెచ్‌సీల్లో గర్భిణులు పెద్దసంఖ్యలో రావడంతో ఒక వాహనం సరిపోవడం లేదు. ఒకేరోజు పరీక్షలు ఉండటంతో అన్నీ గ్రామాలకు ఒకేసారి వాహనం వెళ్లడం కష్టమవుతోంది. వీటి సేవలను మరింత పెంచాల్సిన అవసరముంది.

రిమ్స్‌కు అమ్మఒడి వాహనమే

ప్రభుత్వ ఆసుపత్రుల్లో పరీక్షలు చేయించుకుంటున్న గర్భిణుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రాథమిక కేంద్రాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న స్కానింగ్ సేవలు అందుబాటులో లేవు. అయిదు, ఏడు నెలలు నిండిన గర్భిణిలకు స్కానింగ్ పరీక్షల కోసం తప్పనిసరిగా రిమ్స్‌కు వెళ్లాలి. అమ్మఒడి వాహనం తోడుగా నిలుస్తుంది. ఇలా ఎంత మంది గర్భిణులున్నా వారందరికి సకాలంలో స్కానింగ్ పరీక్షలు నిర్వహించేందుకు తోడుగా నిలుస్తోంది. దీంతో పేద, గిరిజన గర్భిణులు ఆర్థిక భారం తగ్గిపోవడంతో పాటు కడుపులో ఉన్న బిడ్డ కదలికలు ఎలా ఉందో సులువుగా తెలుసుకుంటున్నారు.

మరింత విస్తరించాలి

అమ్మఒడి సేవలను వినియోగించుకునేందుకు 102కు ఫోన్ చేస్తే అందుబాటులో ఉంటుంది. అత్యవసర సేవల కోసం కాకున్నా గర్భిణులకు నెలవారీ పరీక్షలు, ప్రసవానంతరం ఇంటికి చేరవేసేందుకు ఉపయోగపడుతున్నాయి. మారుమూల గ్రామాల్లో సమయానికి చేతిలో డబ్బులు లేక ఆసుపత్రులకు రాని గర్భిణులు ఎందరో ఉన్నారు. ఆసుపత్రి ముఖం చూడక ఇంటి వద్దే ప్రసవాలు జరిగి మృత్యువాత పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇలాంటి వారి కోసం అమ్మఒడి వాహనం ఎంతో మేలు చేస్తోంది. వీటి సేవలను అన్నీ గ్రామాలకు విస్తరించాలి. పీహెచ్‌సీ ఒక వాహనం కాకుండా రెండు, మూడు వాహనాలు కేటాయిస్తే సేవలు అందరికీ అందుబాటులోకి వచ్చే అవకాశముంది.



వైద్య పరీక్షల కోసం పీహెచ్‌సీకి వచ్చిన గర్భిణులు

ప్రతి నెలా వాహనంలో పరీక్షల కోసం
- మాన్కుబాయి, కరోణి(బి)



మాది బేల మండలం కరోణి(బి) గ్రామం ప్రస్తుతం ఎనిమిది నెలల గర్భిణిని. మూడో నెల నుంచి బేల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య పరీక్షలు చేయించుకుంటున్నా. ప్రతినెలా 9వ తేదీన గ్రామానికి వచ్చే అమ్మఒడి వాహనంలో వచ్చి పరీక్ష అనంతరం వాహనంలో సురక్షితంగా ఇంటి వెళ్తునా. నాలాంటి పేద గర్భిణులకు వాహనం ఎంతో తోడుగా ఉంటోంది. ఆర్థిక ఇబ్బందులు తప్పాయి. బేల మండలంలో వాహనం సేవలను పూర్తిగా సద్వినియోగం చేసుకుంటున్నారని పైలట్ పవన్ తెలిపారు.

సేవలను సద్వినియోగం చేసుకోవాలి
- శశికాంత్, జిల్లా సమన్వయకర్త, ఈఎంఐ



ఇంటి ప్రసవాలు తగ్గించి, రవాణా సౌకర్యాలు లేని గిరిజన గ్రామాల్లో అమ్మఒడి సేవలు అందుబాటులో ఉన్నాయి. నెలవారీగా పరీక్షల నిమిత్తం పీహెచ్‌సీలకు తీసుకెళ్లి, వైద్యచికిత్సల అనంతరం గ్రామాలవారీగా వారి ఇళ్లలో వాహనంలో సురక్షితంగా ఉచితంగా చేరవేస్తున్నాయి. పీహెచ్‌సీల్లో ప్రసవానంతరం తల్లీబిడ్డలతో పాటు తల్లి సామగ్రిని సైతం వాహనాల్లో తీసుకెళ్లి అప్పగిస్తున్నాం. దీంతో వారికి రవాణా, ఆర్థిక భారం తగ్గింది. వీటి సేవలను గర్భిణులు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలి. త్వరలో వీటి సేవలను విస్తృతం చేసేందుకు ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోంది.



కార్మికులకు నిరాశ మిగిల్చిన ఒప్పందాలు

తాండూరు, న్యూస్‌టుడే: జాతీయ సంఘాలు తమ స్వలాభం కోసం సంస్థతో ఒప్పందాలు చేసుకొని కార్మికులకు ద్రోహం చేశాయని తెబొగకాసం గోలేటి బ్రాంచి కార్యదర్శి మంగీలాల్ ఆరోపించారు. శనివారం బీపీఏఓసీ2 గని వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 9వ వేజ్‌బోర్డుతో పోలిస్తే 10వ వేజ్‌బోర్డులో కార్మికుల జీతభత్యాలు, అలవెన్సులు పెరుగుతాయని ఆశతో ఎదురు చూసిన కార్మికులకు జాతీయ సంఘాలు ద్రోహం చేశాయని ఆరోపించారు. గ్రాట్యుటీ 20 లక్షలకు పెంచాలని డిమాండు చేశారు. 7 రోజుల పని దినాల పద్ధతిని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. ఎల్టీసీ, మూడు నెలల బోనస్ మస్టర్లతో ముడి పెట్టడం లాంటి విషయాల్లో కార్మికులకు అన్యాయం జరుగుతోందన్నారు. సమావేశంలో సంపత్, వెంకటేశ్, యాదగిరి, నానయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

‘బీఎంఎస్‌ను ఆదరించండి’

రెబ్బెన, న్యూస్‌టుడే : త్వరలో జరిగే సింగరేణి ఎన్నికల్లో ఏ సంఘానికి భయపడొద్దని, కార్మికుల హక్కులను సాధించిపెడుతున్న బీఎంఎస్‌ను గుర్తించాలని బీఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు చింతల సూర్యనారాయణ కోరారు. బెల్లంపల్లి ఏరియాలో సంఘాన్ని మరింత బలోపేతం చేసేందుకు కార్యకర్తలను కలిసేందుకు వచ్చారు. ఈ సందర్భంగా శనివారం గోలేటిలోని సింగరేణి అతిథి గృహ ఆవరణలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో సింగరేణిలో జరిగిన ఎన్నికల్లో ఎన్నో సంఘాలను కార్మికులు గుర్తించారని, అయిన వారి సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదు. వారసత్వంపై ఎన్నో ఆశలు పెట్టుకున్న కార్మికులను తెరాస ప్రభుత్వం నిండుగా ముంచిందన్నారు. ఈ సమావేశంలో బీఎంఎస్ బెల్లంపల్లి ఏరియా ఇన్ఛార్జి జాదవ్ సంజేష్ ఉన్నారు.

ఆర్కే-6 గనిలో పరిశుభ్రత పక్షోత్సవాలు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీరాంపూర్ ఏరియాలోని ఆర్కే-6 గనిలో శనివారం పరిశుభ్రత పక్షోత్సవాలు జరిగాయి. గని ఎస్ఓఎం ఎన్.సత్యనారాయణ ఆధ్వర్యంలో అధికారులు, కార్మికులు గని ఆవరణలోని పిచ్చి మొక్కలు తొలగించి వాటి స్థానంలో కొత్తగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా గని ఎస్ఓఎం మాట్లాడుతూ సింగరేణీయుందరూ పరిశుభ్రత పక్షోత్సవాల్లో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంస్థలో పనిచేస్తున్న ఉద్యోగులు తమ గనుల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్కే-6 గని అధికారులు సీహెచ్.శ్రీనివాసరావు, కొర్ర రాందాస్, రాంనర్సయ్య, శ్యాంప్రసాద్, మహేష్, ఇతర సిబ్బంది, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

సంఘాల మాయమాటలను కార్మికులు నమ్మొద్దు

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని కార్మిక సంఘాల నాయకులు చెప్పే మాయమాటలను కార్మికులు నమ్మొద్దని హెచ్చెమ్మెస్ ఏరియా ఉపాధ్యక్షుడు పేరం రమేష్ సూచించారు. శనివారం ఏరియాలోని ఆర్కే-5 గని వద్ద ఏర్పాటుచేసిన ద్వార సమావేశంలో ఆయన పాల్గొని కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. సంస్థలో పనిచేస్తున్న జేఎంఈటీ, ఓవర్‌మెన్, బదిలీ కార్మికులకు అన్యాయం చేసింది ఏఐటీయూసీ సంఘమేనన్నారు. వేతన సంఘం చర్చల్లో జాతీయ సంఘాలు సాధించిన డిమాండులను ఒక్క ఏఐటీయూసీనే సాధించిందంటూ ఆ సంఘం నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. 2015-16 వార్షిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను ప్రకటించి అందులో 30 శాతం వాటాను కార్మికులకు ఇవ్వాలని ఆయన డిమాండు చేశారు. ఈ సమావేశంలో హెచ్చెమ్మెస్ నాయకులు తిరుపతిగౌడ్, ముప్పారపు రాజేంద్రప్రసాద్, వినయ్‌కుమార్, గడ్డం మల్లయ్య, యాదగిరి సత్తయ్య, బిక్షపతి, కరీముల్లా, పొగాకు రమేష్, అశోక్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


ఆర్కే-5 గని వద్ద మాట్లాడుతున్న పేరం రమేష్

‘సంస్థ వాస్తవ లాభాలను ప్రకటించాలి’

రెబ్బెన, న్యూస్‌టుడే: సింగరేణి సంస్థ 2016-17 ఆర్థిక సంవత్సరంలో సాధించిన వాస్తవ లాభాలను వెంటనే యాజమాన్యం ప్రకటించాలని ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి ఎస్.తిరుపతి డిమాండు చేశారు. బెల్లంపల్లి ఏరియా డోర్లి-1 ఓసీపీలో శుక్రవారం కార్మికులతో మాట్లాడారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లాభాల్లో 30 శాతం వాటా కార్మికులకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ గోలేటి బ్రాంచి కార్యదర్శి బయ్య మొగిళి, ఆర్గనైజింగ్ కార్యదర్శులు బి.జగ్గయ్య, కృష్ణమోహన్, ఆనంద్, ఫిట్‌కార్యదర్శి నర్సింహరావు, నాయకులు చంద్రయ్య, శ్రీనివాస్, చుంచు రాజన్న, గోతిగైన్, నర్సింగం, బాలాజీ పాల్గొన్నారు.


డోర్లి-1లో మాట్లాడుతున్న ఏఐటీయూసీ కార్యదర్శి ఎస్.తిరుపతి

కార్మిక బిడ్డలకు సైనిక ర్యాలీకి శిక్షణ

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సైనికులుగా ఉద్యోగాలు సాధించేందుకు శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో యువకులకు ఉచిత శిక్షణ ఇస్తున్నట్లు ఏరియా డీజీఎం(పీ) చిత్తరంజన్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయనిక్కడ మాట్లాడుతూ కరీంనగర్‌లో నవంబర్ 1 నుంచి 10 వరకు జరిగే సైనిక ఎంపిక ర్యాలీ జరుగుతోందన్నారు. ఈ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులకు శ్రీరాంపూర్ ఏరియాలో సేవా సమితి ద్వారా శిక్షణ ఇస్తున్నట్లు పేర్కొన్నారు.

ఆర్కే-1ఏ గనిలో వెలువడిన విషవాయువు

★ తప్పిన పెనుప్రమాదం.... ★ ప్రమాద స్థలంలో సింగరేణి రెస్క్యూ నియంత్రణ చర్యలు

రామకృష్ణాపూర్, న్యూస్‌టుడే: మందమర్రి ఏరియాలోని ఆర్కే-1ఏ గనిలో పెను ప్రమాదం తప్పింది. గనిలోని పనిస్థలంలో ఒక్కసారిగా విషవాయువులు వెలువడ్డాయి. ప్రమాదానికి మించి తెల్లగ్యాస్ పనిస్థలంలో వెలువడిన సమయంలో కార్మికులెవరూ విధుల్లో లేకపోవడంతో ప్రమాదం తప్పినట్లైయింది. శుక్రవారం రాత్రి చోటు చేసుకున్న ఈ సంఘటనతో విషవాయువులు వెలువడిన పనిస్థలానికి కార్మికులను విధుల్లోకి అనుమతించకుండా గని యాజమాన్యం జాగ్రత్తపడింది. మరో వైపు విషవాయువుల నియంత్రణ కోసం సింగరేణి రెస్క్యూ విభాగం, సేఫ్టీ విభాగం కార్మికులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. వివరాల్లోకి వెళ్తే... శుక్రవారం మూడో షిఫ్టు విధుల కాలంలో భూగర్భపనిస్థలమైన 3ఎస్6 ప్యానల్, మూడో సీము, 24 రేస్ ఆఫ్ 14 లెవల్ సౌత్ వద్ద మూడు ఎస్డీఎల్ యంత్రాల సహాయంతో బొగ్గు ఉత్పత్తి పనులు సాగుతున్నాయి. సుమారు 40 మందికి పైగా వివిధ విభాగాల కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. విధుల ముగింపు కాలమైన శనివారం తెల్లవారుజామున పొగతో కూడిన గుర్తుతెలియని విషవాయువు వాసనను పసిగట్టిన కార్మికులు అధికారులు దృష్టికి తీసుకెళ్లారు. దీంతో సేఫ్టీ విభాగం బృందం ప్రాథమికంగా పనిస్థలంలో వెలువడిన విషవాయువుల నమునాలను సేకరించారు. ప్రమాదకరమైన కార్బన్‌మోనాక్సైడ్(తెల్లగ్యాస్) గ్యాస్‌గా గుర్తించారు. సాధారణ మోతాదు 50 పార్ట్ ఫర్ మిలియన్‌కు బదులు 150 పీపీఎంలకు చేరుకోవడంతో అధికారులు ప్రమాదస్థలంగా పేర్కొంటూ శనివారం మొదటిషిఫ్టు విధులకు వచ్చే కార్మికులను సంబంధిత పనిస్థలానికి అనుమతినివ్వలేదు. గని యాజమాన్యం ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. విషవాయువులను నియంత్రించేందుకు సింగరేణి రెస్క్యూ విభాగానికి సమాచారం అందించడంతో శనివారం ఉదయం రెస్క్యూ బృందాలు గనికి చేరుకున్నాయి.


విషవాయువును నియంత్రించేందుకు గనికి చేరుకున్న రెస్క్యూ బృందాలు

నియంత్రణకు రెస్క్యూ విభాగం చర్యలు...

విషవాయువులు వెలువడిన సమాచారం అందుకున్న మందమర్రి ఏరియా ఆర్కేపీలోని సింగరేణి రెస్క్యూ స్టేషన్ ఇన్ఛార్జి ఎస్.జక్కారెడ్డి ఆధ్వర్యంలో మందమర్రి, రామగుండం రెస్క్యూ బృందాలు గనికి చేరుకున్నాయి. ఉన్నతాధికారులు సూచనను పాటిస్తూ భూగర్భగనిలో విషవాయవులు వెలువడిన స్థలానికి వెళ్లారు. మొదటి, రెండో, మూడో షిఫ్టుల కాలంలో సుమారు 100 మంది రెస్క్యూ సభ్యులు విషవాయువులను నియంత్రించే పనులు చేపట్టారు. ముందుగా విషవాయువులు గనిలోని ఇతర ప్రాంతాలకు వ్యాపించకుండా తాత్కాలిక గోడలు(బ్రాడిజ్ క్లాత్‌తో) ఏర్పాటు చేశారు. అయితే విషవాయువులు వెలువడిన ప్రాంతంలో సుమారుగా 500 పీపీఎం పైగా విషవాయువుల సామర్థ్యం ఉందని గుర్తించిన అధికారులు, రెస్క్యూ బృందాలు పనిస్థలంలో శాశ్వత గోడలు కట్టే పనులను సైతం చేపట్టారు. ఈ పనులు ఆదివారం నాటికి పూర్తయ్యే అవకాశాలున్నాయని అధికారులు పేర్కొంటున్నారు.


మందమర్రి ఏరియాలో విషవాయువులు వెలువడిన ఆర్కే-1ఏ గని

గనిని సందర్శించిన జీఎం, అధికారులు

మందమర్రి ఏరియా సింగరేణి జీఎం ఎం.రాఘవులు, ఏరియా ఏస్వోటూజీఎం కె.వెంకటేశ్వర్లు, ఏరియా సేఫ్టీ అధికారి బుచ్చయ్య, సింగరేణి రెస్క్యూ సూపరింటిండెంటు సలీం గనిని సందర్శించి విషవాయువుల తీరుపై గని మేనేజర్ సీహెచ్.కృష్ణారావు, రెస్క్యూ ఇన్ఛార్జి జక్కారెడ్డితో చర్చించారు. అనంతరం వారు భూగర్భగనిలోకి దిగారు. కాగా విషవాయువులు వెలువడిన పనిస్థలంలో సుమారుగా మూడు నెలల పాటు ఉత్పత్తి చేసేంత బొగ్గు నిల్వలు ఉన్నట్లు తెలిసింది. విషవాయువులను పూర్తిస్థాయిలో నియంత్రించిన తర్వాత అక్కడి బొగ్గు నిల్వలను వెలికితీయవచ్చా...లేదా విషయం తెలియాల్సి ఉంది.

కార్మికులకు సౌకర్యంగా పోలింగ్ బూత్‌లు ఉండాలి

శ్రీరాంపూర్ ఇన్ఛార్జి జీఎం సత్యనారాయణ

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సింగరేణిలో జరగనున్న గుర్తింపు సంఘం ఎన్నికల కోసం కేటాయించిన పోలింగ్ బూత్‌లు కార్మికులకు సౌకర్యంగా ఉండేలా చూడాలని శ్రీరాంపూర్ ఏరియా ఇన్ఛార్జి జీఎం పీవీ సత్యనారాయణ సంబంధిత అధికారులకు సూచించారు. శుక్రవారం ఆయన ఏరియాలోని గనులు, విభాగాలను సందర్శించి పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇన్ఛార్జి జీఎం మాట్లాడుతూ అక్టోబర్ 5న జరగనున్న సింగరేణి గుర్తింపు సంఘం ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తిచేసుకొని అధికారులు సిద్ధంగా ఉండాలన్నారు. ఓట్లు వేసేందుకు పోలింగ్ కేంద్రాలకు వచ్చిన కార్మికులకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా అధికారులు చూసుకోవాలన్నారు. గదుల్లో విద్యుత్తు దీపాలు, సామగ్రి సరిపోయే విధంగా సమకూర్చుకోవాలని ఆయన సూచించారు. సింగరేణి మొత్తంలో శ్రీరాంపూర్ ఏరియాలో 12 వేల మంది కార్మికులు ఉన్నారని, వారందరికీ సరిపోయే విధంగా ఆయా గనులపై పోలింగ్ గదులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. కార్మికులు పోలింగ్ కేంద్రాలకు సులభంగా వెళ్లేలా రహదారులపై గుర్తులు ఉండేలా చూసుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి సందేహాలు వచ్చినా తనను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డీజీఎం(పీ) చిత్తరంజన్‌కుమార్, ఆర్కే-6 గని మేనేజర్ సత్యనారాయణ, పర్సనల్ మేనేజర్ జీవీ కిరణ్‌కుమార్, సెక్యూరిటీ అధికారి షఫీ, డీవైపీఎం ఆజ్మీరా తుకారాం, పీఆర్‌ఏ సంపత్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.


అధికారులకు సూచనలు ఇస్తున్న ఇన్ఛార్జి జీఎం సత్యనారాయణ

‘రంగులు మారుస్తున్న రాజకీయ పార్టీలు’

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కల్యాణిఖని ఉపరితల గని విషయమై అన్ని రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలు ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నాయని కల్యాణిఖని ఉపరితలగని వ్యతిరేక పోరాట కమిటీ ఐకాస నాయకులు సిలోజ్‌మురళి విమర్శించారు. శనివారం సోమగూడెంలో విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ ఉపరితల గని వ్యతిరేక పోరాటానికి మద్దతు తెలిపిన రాజకీయ పార్టీల నాయకులు, కార్మిక సంఘాల నాయకులు ప్రస్తుతం సింగరేణి పంచన చేరి బొగ్గు నిక్షేపాలు తీయడం కోసం సింగరేణి యాజమాన్యానికి సహకరిస్తూ బొగ్గు వెలికితీసే కార్యక్రమానికి హాజరుకావడం సిగ్గు చేటన్నారు. సింగరేణికి సహకరిస్తున్న రాజకీయ పార్టీలు, కార్మిక సంఘాలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. కార్యక్రమంలో ఐకాస నాయకులు గాదవేణి బుచ్చయ్య, అచ్యుతరావు, కంచర్ల రాజమల్లు, బోగేపోశం, రాజారాం తదితరులు పాల్గొన్నారు.

కార్మికులు హెచ్చెమ్మెస్‌ను ఆదరించాలి


ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్

కాసిపేట గ్రామీణం, న్యూస్‌టుడే: కార్మికుల సమస్యలపై నిరంతరం అందుబాటులో ఉండే హెచ్చెమ్మెస్‌ను ఆదరించాలని ఆ యూనియన్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ అన్నారు. శనివారం ఉదయం కాసిపేటగనిపై నిర్వహించిన గని ముఖ ద్వార సమావేశంలో కొంత మంది కార్మికులు హెచ్చెమ్మెస్‌లో చేరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల కోసం తమ సంఘం నిరంతరం పని చేస్తుందన్నారు. మందమర్రి ఏరియాలో మూడు సార్లు ఏఐటీయూసీని గెలిపిస్తే ఆ సంఘం కార్మికులకు చేసిందేమి లేదని, మెడికల్ బోర్డు కుంభకోణం వారి హయంలోనే జరిగిందని ఆరోపించారు. ఐఎన్టీయూసీని గెలిపిస్తే ఆ సంఘం నాయకులు వారి ఆస్తులను పెంచుకున్నారన్నారు. అక్టోబర్ 5న జరగనున్న ఎన్నికల్లో హెచ్చెమ్మెస్‌కు పూర్తి స్థాయిలో అవకాశం ఇస్తే కార్మికులకు మరింత సేవలందిస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో నాయకులు జీవన్ జోయల్, మణిరాంసింగ్, శ్రీనివాస్ రెడ్డి, నోముల లక్ష్మణ్, అల్లాఫ్, శ్రీనివాస్, మొయినోద్దీన్, రవీందర్, అమానుల్లాఖాన్, రంజిత్ కుమార్, లక్ష్మీనారయణ తదితరులు పాల్గొన్నారు.

27న ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్ల సమావేశం

శ్రీరాంపూర్ గ్రామీణం, న్యూస్‌టుడే: సీసీసీలోని నర్సయ్య భవన్‌లో ఈ నెల 27న సాయంత్రం 5 గంటలకు ఏఐటీయూసీ బెల్లంపల్లి ప్రాంతీయ ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్ల సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘం ప్రాంతీయ కార్యదర్శి ఎస్కే బాజీసైదా తెలిపారు. శనివారం ఆయనిక్కడ మాట్లాడుతూ ఈ సమావేశంలో సూపర్‌వైజర్ల ప్రధాన సమస్యలు క్యాడర్ స్కీం అమలు, చార్జీ అలవెన్సు, ఏరియా పరిధి కేటాయింపు, మెడికల్ అన్‌ఫిట్ అయిన సూపర్‌వైజర్లకు సర్ఫేస్‌లో సరియైన ఉద్యోగం, ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఎన్ఓసీ ఇవ్వడం తదితర సమస్యలపై చర్చిస్తామని చెప్పారు. ఈ సమావేశానికి ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి వాసిరెడ్డి సీతారామయ్య, ఉపప్రధాన కార్యదర్శి డి.శేషయ్య హాజరుకానున్నారని తెలిపారు. బెల్లంపల్లి రీజియన్‌లోని ఎలక్ట్రికల్, మెకానికల్ సూపర్‌వైజర్లు అందరూ సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

ఊర్జమిత్ర.. విద్యుత్తు సమాచారం మీ చెంత



చెన్నూరులోని విద్యుత్తు ఉపకేంద్రం

● కోతల వివరాలతో చరవాణికి సంక్షిప్త సందేశం
● అందుబాటులోకి చరవాణి యాప్

చెన్నూరు, న్యూస్‌టుడే

గతంలో.. ఏ ఉపకేంద్రం పరిధిలో ఎప్పుడు విద్యుత్తు సరఫరా నిలిచిపోతుందో కేవలం ప్రసార మాధ్యమాల ద్వారానే తెలిసేది. ఇకపై ఆ సమస్య ఉండదు. సాంకేతికతను ఎప్పటికప్పుడు అందిపుచ్చుకుంటున్న విద్యుత్తు సంస్థ.. వినియోగదారులకు మరింత మెరుగైన సేవలందించేందుకు సరికొత్త చరవాణి యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. కేంద్ర ప్రభుత్వం ఊర్జమిత్ర(అర్బన్ జ్యోతి అభియాన్) పేరుతో దీన్ని రూపొందించింది. దీంతో ఇకపై విద్యుత్తు సమాచారం వినియోగదారుల మునివేళ్లపైనే ఉంటుంది. విద్యుత్తు సరఫరాలో అంతరాయం, విద్యుత్తు బిల్లులు, ఛార్జీల పెంపు తదితర వివరాలను వినియోగదారులు దీని ద్వారా తెలుసుకోవచ్చు. వినియోగదారులు ఒక సారి యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుంటే చాలు తమ ఫీడర్ పరిధిలోని విద్యుత్తు సమాచారం, బిల్లుల చెల్లింపు, విద్యుత్తు కోతల వివరాలను క్షణాల్లో చరవాణిలో చూసుకోవచ్చు. ఇందులో భాగంగా విద్యుత్తు సంస్థ తమ వినియోగదారుల చరవాణి సంఖ్యలను సేకరించే పనిలో నిమగ్నమైంది. వినియోగదారుల గుర్తింపు కోసం ఆధార్ సంఖ్యలను కూడా సేకరించి నిక్షిప్తం చేయనుంది. ఈ అనువర్తనం వల్ల కలిగే ప్రయోజనాలపై 'న్యూస్‌టుడే' ప్రత్యేక కథనం..




యాప్‌లో ఫీడర్ల వారీగా సమాచారం

విద్యుత్తు సరఫరాలో సమస్యలున్నప్పుడు.. సరఫరాను నిలిపివేసి మరమ్మతులు చేయడం సహజం. గతంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం కలిగినప్పుడు ఎంత సేపు సరఫరాను నిలిపివేస్తారనే విషయాన్ని ఆయా దినపత్రికల ద్వారా ఈ సమాచారాన్ని వినియోగదారులకు అందించేవారు. ఇకపై ఈ పద్ధతికి చరమగీతం పాడనున్నారు.

✦ ఊర్జమిత్ర యాప్ ద్వారా విద్యుత్తు సరఫరాలో అంతరాయం గురించి తెలుసుకోవచ్చు.

✦ కొత్త వ్యవసాయ కనెక్షన్, లేదా పారిశ్రామిక అవసరాల కోసం దరఖాస్తు చేసుకునే క్రమంలో ఆ ఫీడర్ సామర్థ్యం ఎంతుందనే విషయాన్ని ఎప్పటికప్పుడు పొందుపరుస్తారు.

✦ దరఖాస్తు అందగానే అధికారులు సామర్థ్యాన్ని నిర్ధరించి కనెక్షన్ అమర్చే విషయాన్ని ఆలోచిస్తారు.



చరవాణిలో ఊర్జమిత్ర యాప్ ముఖచిత్రం

ఫీడర్ల వారీగా వినియోగదారుల చరవాణి సంఖ్యకు ముందే అందించనున్నారు. అందుకనుగుణంగా వినియోగదారులు ఏర్పాటు చేసుకుంటారని అధికారులు భావిస్తున్నారు.

ఇలా డౌన్‌లోడ్ చేసుకోవాలి..

స్మార్ట్ ఫోన్‌లో గూగుల్ స్టోర్స్ మీట నొక్కి అందులో 'యూఆర్‌జేఏఎమ్ఐటీఆర్ఏ' అనే అక్షరాలు నొక్కితే యాప్ కనిపిస్తుంది. దాన్ని ఇన్‌స్టాల్ చేసుకోవడమే తరువాయి అందులో నాలుగు రకాల పేజీలుంటాయి. అందులో మన రాష్ట్రం సహా, జిల్లా, పంపిణీ ప్రాంతం వివరాలతో పాటు కనెక్షన్ నెంబరును పొందుపరిస్తే విద్యుత్ సేవలు అరచేతిలో ఇమిడిపోతాయి.

అంతరాయాల విషయాలు తెలిసిపోతున్నాయి



విద్యుత్తు సరఫరాలో అంతరాయాలకు సంబంధించిన వేళలు ఊర్జమిత్ర యాప్ ద్వారా చరవాణికి అందుతుండటంతో ఇబ్బందులు దూరమయ్యాయని చెన్నూరు పట్టణానికి చెందిన రైతు మానిశెట్టి శ్రీనివాస్ అంటున్నారు. గతంలో అంతరాయం చోటుచేసుకుంటే కూలీ పనులు మాట్లాడుకున్న తమకు ఎంతో నష్టం కలిగేదని చెప్పారు. కూలీలను మాట్లాడుకున్నాక విద్యుత్తు సరఫరా ఉన్నా లేకున్నా వారికి డబ్బులు చెల్లించాల్సి వచ్చేదని చెప్పారు. ప్రస్తుతం వ్యవసాయ సాగుకు అందిస్తున్న విద్యుత్తు సరఫరా వేళలను ముందుగానే తెలుసుకుంటున్నామని.. దీంతో సమయం, ధనం ఆదా అవుతుందని చెప్పారు.

చరవాణి సంఖ్యలను సేకరిస్తున్నాం



- నాగేశ్వర్‌రావు, డీఈ విద్యుత్తుశాఖ, మంచిర్యాల

విద్యుత్తు సరఫరా విషయంలో మరింత పారదర్శకతకు దోహదపడే వ్యవస్థ ఇది. వినియోగదారుల ఆధార్, చరవాణి సంఖ్యలను సేకరించే ప్రయత్నాల్లో ఉన్నాం. త్వరలోనే ఇది వినియోగంలోకి రానుంది. విద్యుత్తు సరఫరా విషయంలో ఎంత పారదర్శకంగా ఉంటున్నా అప్పుడప్పుడు మా సిబ్బందిపై ఆరోపణలు వస్తున్నాయి. ఈ యాప్‌తో ఆ సమస్య తీరనుంది. జిల్లాలో ఇంకా చాలా మంది తమ చరవాణి నెంబరును అనుసంధానం చేసుకోలేదు. ప్రతి ఒక్కరూ చేసుకుంటే ఎన్నో ప్రయోజనాలు అందుతాయి. ఈ యాప్‌తో విద్యుత్తు సరఫరా తీరు, నిర్వహణ తదితర విషయాలను ఎక్కడి నుంచైనా తెలుసుకునే వీలు కలుగుతుంది.

ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది



- ఈశ్వర్, అంతర్జాల నిర్వాహకుడు, చెన్నూరు

విద్యుత్తు సంస్థ ప్రవేశపెట్టిన నూతన యాప్ వినియోగదారులకు ఎంతగానో ఉపయుక్తంగా ఉంటుంది. విద్యుత్తు సరఫరాలో చోటుచేసుకుంటున్న అంతరాయాలకు సంబంధించిన వివరాలు వినియోగదారులకు ముందే అందితే ఎలాంటి ఆందోళన ఉండదు. విద్యుత్తు కనెక్షన్లకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా చేసుకునే వెసులుబాటు ఉన్నందున అక్రమాలకు అడ్డుకట్ట పడనుంది. కనెక్షన్లు అమర్చే విషయంలో విద్యుత్తు సిబ్బంది వినియోగదారులను పెట్టే ఇబ్బందులు సైతం తగ్గుతాయి. కార్యాలయాల చుట్టూ తిరగకుండా యాప్ వినియోగం ద్వారా విలువైన సమయం వృథా కాదు.

పేద విద్యార్థుల చదువులకు పెద్దపీట

ఎంపీ గోడం నగేష్



బోథ్ గురుకుల కళాశాలలో అభివృద్ధి పనుల శిలాఫలకాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ నగేష్, ఎమ్మెల్యే బాపురావ్

బోథ్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల చదువులకు పెద్దపీట వేస్తోందని జిల్లా ఎంపీ గోడం నగేష్, ఎమ్మెల్యే రాథోడ్ బాపురావ్ అన్నారు. శనివారం స్థానిక సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాలలో అదనపు గదులు, ప్రయోగశాలల నిర్మాణం కోసం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.4.15 కోట్ల నిధులతో చేపట్టబోయే పనులకు భూమి పూజ చేశారు. కళాశాల ఆవరణలో శిలాఫలకాన్ని ప్రారంభించారు. ఈ నిధులతో 12 అదనపు గదులు, 3 ప్రయోగశాలలను నిర్మించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ స్వర్ణలత, తెరాస జిల్లా ఉపాధ్యక్షుడు జీవి.రమణ, మార్కెట్ ఛైర్మన్ నల్ల శారదరెడ్డి, ఎంపీపీ గంగుల లక్ష్మి, జడ్పీటీసీ బండారు సాయమ్మ, సొసైటీ ఛైర్మన్ బాపురెడ్డి, మాజీ ఎంపీపీలు ఆప్క కిషన్, ముత్యంరెడ్డి, భోజారాం, రుక్మన్‌సింగ్, రాజేశ్వర్‌డ్డి, డా.సురెందయర్‌యాదవ్, కె.వెంకటరమణ, వెంకటేష్, జగన్‌రెడ్డి, నారాయణరెడ్డి, మల్లేష్, మురళీధర్‌రెడ్డి, ఎమ్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

కుంటాల జలపాతాన్ని సందర్శించిన జేసీ

నేరడిగొండ, న్యూస్‌టుడే: నేరడిగొండ మండల కేంద్రానికి 12 కి.మీ దూరంలో ఉన్న కుంటాల జలపాతాన్ని శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా సంయుక్త కలెక్టర్ కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి సందర్శించారు. ఇటీవల కురిసిన వర్షాలకు కుంటాల జలపాతం నిండు కుండలా తలపిస్తోంది. కొండ కోనల నడుమ సహజ సిద్ధమైన ప్రకృతి అందాలతో ఆకర్షించిందని, చుట్టూ ఉన్న పచ్చని అటవీ అందాల మధ్య, నీటితో కళకళలాడుతూ, జాలువారె జలధారలను చూసి మైమరచిపోయామని ఆయన చెప్పారు. జలపాతం వద్ద సౌకర్యాల కల్పనకు సహకరిస్తానని పేర్కొన్నారు. జలపాతం వద్ద ప్రమాదాల నివారణలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

వర్షంతో ఉప్పొంగిన దిగువ వంతెనలు



బేల అశోక్‌నగర్ ప్రధాన కాలువ పూడిను జేసీబీతో తొలగిస్తున్న దృశ్యం

బేల, న్యూస్‌టుడే: మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. అర్ధరాత్రి సమయంలో కురిసిన కురిసిన వర్షంతో మణియార్‌పూర్, దహిగావ్ దిగువ వంతెనలు ఉప్పొంగి పొర్లాయి. శనివారం 11 గంటల వరకు ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నూతన వంతెనలు నిర్మించాలని అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజలు తెలిపారు. బేల మండల కేంద్రంలోని అశోక్‌నగర్ కాలనీలో భారీ వర్షపు నీరు నిలిచి ఇళ్లలో ప్రవేశించాయి. ప్రధాన మురుగు కాలువ పూడిక చెత్తతో పేరుకుపోవడంతో పరిస్థితి నెలకొంది. సర్పంచి మస్కే తేజారావు స్పందించి జేసీబీతో పూడిక తీయించారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు కాలువలో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని పూర్తిగా తొలగించి కాలువలను శుభ్రం చేశారు. ఆతర్వాత ఇంద్రనగర్ కాలనీల్లో పూడికను తొలగించారు. కారోబార్ గజాజన్ పనులను పర్యవేక్షించారు.




మణియార్‌పూర్ దిగువ వంతెన పై నుంచి పారుతున్న వరదనీరు

అమ్మవారి అభిషేకానికి అర్చకుల గైర్హాజరు

పనితీరు మార్చుకోవాలని ఆదేశాలు జారీ చేసిన ఆలయ ఈవో

బాసర, న్యూస్‌టుడే : తమ వ్యవహారశైలితో నిత్యం వివాదాలు చుట్టుముట్టినా బాసర సరస్వతీ ఆలయ అర్చకుల తీరు మారటం లేదు. తాజాగా శుక్రవారం అమ్మవారి అభిషేక కార్యక్రమానికి పలువురు అర్చకులు హాజరుకాకపోవటం ఆలయంలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ప్రతిరోజూ ముగ్గురు అర్చకులు అభిషేకానికి హాజరుకావాల్సి ఉండగా అందరు హాజరుకావటం లేదు. తమ వీలును బట్టి ఒకరిద్దరు అర్చకులు వచ్చి అభిషేకాన్ని ముగిస్తున్నారనే అరోపణలున్నాయి. తాజాగా వినాయకచవితి రోజు అభిషేక కార్యక్రమానికి ఒక అర్చకుడు హాజరుకాకపోగా మరొకరు కార్యక్రమానికి వచ్చి పూజ మధ్యలో వెళ్లిపోయారు. స్థానాచార్య ఒక్కరే అభిషేకపూజ, హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్చకుల గైర్హాజరు విషయం తెలిసిన ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డి పనితీరు మార్చుకోవాలని ఆలయ వైదిక సిబ్బందికి ఆదేశాలు జారీచేశారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమిస్తామని ఆదేశాలు జారీ చేశారు.


CIRCULAR

ఆలయ వైదిక సిబ్బందికి ఈవో జారీచేసిన ప్రకటన

ప్రతిభ

జూనియర్ ఇంటర్ స్టడీప్లాన్

వృక్షశాస్త్రం

వృక్షశాస్త్రం పరిచయం అవసరం లేని శాస్త్రం. ప్రతి ఒక్కరూ జీవితంలో మొక్కల గురించి ఎంతో కొంత తెలుసుకునే ఉంటారు. వృక్షశాస్త్ర అధ్యయనం ద్వారా ప్రస్తుతం పర్యావరణంలో చోటుచేసుకుంటున్న కాలుష్యాన్ని నివారించేందుకు భావి తరాన్ని సంసిద్ధం చేయొచ్చు. మనం జీవించడానికి అతి ముఖ్యమైన ఆక్సిజన్‌ను అందించే మొక్కల పట్ల సహజమైన ఆసక్తి ఉన్న విద్యార్థులెవరైనా పరీక్షల్లో మంచి మార్కులు సాధించగలరనడంలో సందేహం లేదు.

అవగాహనతోనే అనుకున్న మార్కులు...

ఇంటర్మీడియట్ బైపీసీ గ్రూపు మొదటి సంవత్సరం విద్యార్థులు వృక్షశాస్త్ర అధ్యయనంలో కొన్ని మెలకువలు తెలుసుకుంటే వారు పబ్లిక్ పరీక్షలు, నీట్, ఎంసెట్‌కు తగిన విధంగా సంసిద్ధం కావచ్చు. అన్ని విజ్ఞాన శాస్త్ర విభాగాల్లాగే వృక్షశాస్త్ర అధ్యయనానికి కావాల్సిన ప్రాథమిక లక్షణాలు "పరిశీలన, విశ్లేషణ." సిలబస్‌లో చదువుకునే అనేక విషయాలను మన చుట్టూ ఉండే మొక్కల్లో పరిశీలించి విషయ జ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చు. బొమ్మలు గీసి, భాగాలను గుర్తించడం లాంటి నైపుణ్యాలను పెంపొందించుకుని, విషయ విశ్లేషణ చేసి పాఠ్యగ్రంథం (text book)ను పూర్తిగా అనుసరిస్తే పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించవచ్చు. IPE - 2018 కి తయారయ్యే మొదటి సంవత్సరం విద్యార్థుల కోసం కొన్ని సూచనలు...

★ మొదటగా బాటనీ (వృక్షశాస్త్రం) I సిలబస్‌ను పరిశీలిస్తే మొదటి సంవత్సర పాఠ్యపుస్తకంలో 7 యూనిట్‌లు, వీటిలో 13 అధ్యాయాలు (Chapters) ఉంటాయి. సిలబస్‌లోని అన్ని అధ్యాయాలు ముఖ్యమైనవే. అవగాహన కోసం పుస్తకంలోని ప్రతి వాక్యాన్ని చదివి, సొంతంగా నోట్సు రాసుకుంటే మంచిది. ఎన్నో రకాల స్టడీ మెటీరియల్స్, గైడ్స్ అందుబాటులో ఉన్నా పాఠ్యపుస్తకాన్ని పూర్తిగా అవగాహన చేసుకుంటేనే విద్యార్థులు IPE, NEET, EAMCET లో అత్యధిక మార్కులు పొందగలుగుతారు.

IPE ప్రశ్న పత్రాలను పరిశీలిస్తే ప్రశ్నల స్వరూపం, మార్కుల వెయిటేజీ కొంత వరకు తెలుసుకోవచ్చు. కింద ఇచ్చిన వెయిటేజ్ టేబుల్ గతంలో జరిగిన పరీక్షల్లోని ప్రశ్నపత్రాల ఆధారంగా రూపొందించింది. ప్రశ్నపత్రంలో పేపర్ సెట్టర్‌లు మార్పులు చేసే వీలుంటుంది/ లేదా ప్రశ్నల వెయిటేజీలో మార్పులు చేసి ఇవ్వొచ్చు. ఇది కేవలం విద్యార్థుల అవగాహన కోసం మాత్రమే.

యూనిట్	అధ్యాయాలు (Chapters)	2 M	4 M	8 M	మొత్తం
I	1-4	3(6)	2(8)	-	14
II	5	2(4)	-	1(8)	12
III	6,7	-	1(4)	1(8)	12
IV	8	1(2)	1(4)	-	06
V	9, 10, 11	3(6)	2(8)	-	14
VI	12	-	1(4)	1(8)	12
VII	13	1(2)	1(4)	-	06
					76

యూనిట్ - I

ఇందులో జీవప్రపంచంలో వైవిధ్యం అనే యూనిట్‌కు సంబంధించి నాలుగు అధ్యాయాలు ఉన్నాయి. ఈ అధ్యాయాల్లో జీవశాస్త్రంలోని మౌలిక అంశాలు, జీవుల వైవిధ్యం, విట్టేకర్ అయిదు రాజ్యాల వర్గీకరణ, వృక్షశాస్త్ర ఆవశ్యకత, పరిధి, వృక్షశాస్త్ర విభాగాలు మొదలైన అంశాలను చర్చించారు. లైకెన్‌ల లాంటి ప్రత్యేకమైన జీవుల గురించి, వైరస్‌లు, బ్యాక్టీరియా, సయనో బ్యాక్టీరియా, మైకోప్లాస్మాలు, విరాయిడ్‌లు లాంటి జీవుల గురించి ఆసక్తికరమైన విషయాలు తెలుసుకుంటారు. వృక్షరాజ్యంలోని శైవలాలు, బ్రయోఫైట్లు, టెరిడోఫైట్లు, వివృతబీజాలు, ఆవృత బీజాలు లాంటి మొక్కల లక్షణాలు, పోలికలు, తేడాలు తెలుసుకుంటారు.

★ **పరీక్షల కోసం:** ఈ అధ్యాయాల్లో సుమారు 48 అతి స్వల్ప సమాధాన ప్రశ్నలు ఉన్నాయి. వీటన్నింటిని తప్పనిసరిగా అధ్యయనం చేయాలి. ఈ విభాగం నుంచి కనీసం మూడు 2 మార్కుల (అతి స్వల్ప సమాధాన తరహావి) ప్రశ్నలు వచ్చే వీలుంటుంది. కాబట్టి వీటిని నాలుగు/ అయిదు అసైన్‌మెంట్లుగా విభజించుకుని నేర్చుకోవచ్చు. అదే విధంగా ఈ విభాగంలో కనీసం 2 స్వల్ప సమాధాన ప్రశ్నలు (స్వల్ప సమాధాన తరహా) పరీక్ష పత్రంలో కనిపించే అవకాశముంది. వర్గీకరణ సహాయకాలు, ద్వినామ నామీకరణం, యూగ్లినాయిడ్‌లు, క్రైసోఫైట్లు, డైనోఫ్లాజెల్లేట్‌ల లక్షణాలు, శైవలాలు, బ్రయోఫైట్లు, శిలీంధ్రాల ఆర్థిక ప్రాముఖ్యత, ఎరుపు/ గోధుమ శైవలాల మధ్య తేడాలు, లివర్‌వర్ట్‌లు/ మాస్‌లు, ఏకదళ బీజాలు/ ద్విదళ బీజాల మధ్య తేడాలు, వ్యవసాయ, ఉద్యాన, ఔషధ రంగాల్లో వృక్షశాస్త్ర పరిధి లాంటి అంశాలకు సంబంధించిన ప్రశ్నలు బాగా అధ్యయనం చేయాల్సి ఉంటుంది.

యూనిట్ - II

అధ్యాయం- 5 పుష్పించే మొక్కల స్వరూపశాస్త్రం. దీనిలో ప్రధానంగా కాండం, వేరు, పత్రాలు లాంటి శాఖీయ భాగాలు, పుష్పం, ఫలం లాంటి ప్రత్యుత్పత్తి భాగాల స్వరూపం, రూపాంతరాలు, పుష్పవిన్యాస రకాలకు సంబంధించిన వర్ణన ఉంటుంది. ప్రయోగాలపరంగా ఈ అధ్యాయం చాలా ముఖ్యమైంది, ఆసక్తికరమైంది. పుస్తకంలోని అనేక ఉదాహరణలు మనం ప్రత్యక్షంగా చూసే వీలుంటుంది. ప్రయోగశాలలోని స్పెసిమెన్‌లను పరిశీలించి, వీటి లక్షణాలను బాగా అధ్యయనం చేయొచ్చు.

★ ముఖ్యంగా వేరు రూపాంతరాలు, కాండ రూపాంతరాలు, అనిశ్చిత పుష్ప విన్యాసం రకాలు లాంటి 8 మార్కుల ప్రశ్నలు (దీర్ఘ సమాధాన ప్రశ్నలు) తప్పనిసరిగా నేర్చుకోవాలి. వీటికి సంబంధించి పటాలను గీసి, భాగాలను గుర్తించాలి. వీటికి కనీసం 3 మార్కులు కేటాయిస్తారు (జవాబు రాసినందుకు 5 మార్కులు). ఈ అధ్యాయంలోని 24 రెండు మార్కుల ప్రశ్నలకు సమాధానాలు నేర్చుకున్నట్లయితే పరీక్షలో కనీసం రెండు ప్రశ్నలు రాయగలుగుతారు. మొత్తానికి ఈ విభాగం నుంచి తప్పనిసరిగా 8 మార్కుల ప్రశ్నలు, 2 మార్కుల ప్రశ్నలు అధ్యయనం చేయాలి. పటాలు గీసే నైపుణ్యం రికార్డు వర్క్‌కు కూడా ఉపయోగపడుతుంది.

యూనిట్ - III

6, 7 అధ్యాయాల్లో మొక్కల్లో వివిధ రకాల ప్రత్యుత్పత్తి విధానాలు, పుష్పించే మొక్కల్లో లైంగిక ప్రత్యుత్పత్తికి సంబంధించిన పరాగ సంపర్కం, ఫలదీకరణం, పిండకోశ నిర్మాణం లాంటి అంశాలు ఉంటాయి. ఈ విభాగంలో 4, 8 మార్కుల ప్రశ్నలు ప్రధానమైనవి.

★ అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలు, ఫలదీకరణం తర్వాత మార్పులు, అండంలోకి పరాగనాళం ప్రవేశించే పద్ధతులు, బ్యాగింగ్, విపుంసీకరణ, త్రిసంయోగం లాంటి అంశాలపై 4 మార్కుల ప్రశ్నలు, పుష్పంలోని ఫలదీకరణానంతర మార్పులు, పిండకోశం పటం వర్ణన, సూక్ష్మసిద్ధ బీజాశయం, ఫలదీకరణ విధానం లాంటి 8 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి.

యూనిట్ - IV

అధ్యాయం 8 లో మొక్కల సిస్టమాటిక్స్ - ఆవృత బీజాల వర్గీకరణ గురించి వివరించారు. మొక్కల స్వరూపాన్ని సాంకేతిక వర్ణన ద్వారా శాఖీయ, పుష్ప లక్షణాలను అవగాహన చేసుకోవచ్చు. అయిదో అధ్యాయంలోని అన్ని అంశాలు ఈ అధ్యాయంలో ఉపయోగపడతాయి. ఫాబేసి, సొలనేసి, లిలియేసి కుటుంబాలకు చెందిన ముఖ్యమైన మొక్కలు, వాటి శాఖీయ, పుష్ప లక్షణాలు, ఆర్థిక ప్రాముఖ్యత ఇందులోని ముఖ్యమైన అంశాలు. ఈ అధ్యాయంలో ప్రశ్నలు తక్కువ. సులభంగా మార్కులు సంపాదించే వీలుంటుంది. 2, 4 మార్కుల ప్రశ్నలు తప్పనిసరిగా చదివితే పరీక్షలో 6 మార్కులు కచ్చితంగా సాధించవచ్చు.

యూనిట్ - V

కణ నిర్మాణం, విధుల్లోని 9, 10, 11 అధ్యాయాల్లో కణ నిర్మాణం, కణాంగాలు, విధులు, జీవాణువులు, కణచక్రం, సమ విభజన, క్షయకరణ విభజన అంశాలు ఉన్నాయి. 3 అధ్యాయాల్లో కలిపి 2 మార్కుల ప్రశ్నలు 39 ఉంటాయి. వీటన్నింటిని నేర్చుకోగలిగితే ఈ విభాగం నుంచి వచ్చే మూడు 2 మార్కుల ప్రశ్నలకు సులభంగా సమాధానాలు రాయొచ్చు.

★ ఈ విభాగం నుంచి కనీసం 2 నాలుగు మార్కుల ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది. హరిత రేణువు, మైటోకాండ్రియా నిర్మాణం, కేంద్రకం, కణ సిద్ధాంతం, క్రోమోసోమ్ రకాలు, కేంద్రక పూర్వకణం లక్షణాలు, కేంద్రకామ్లం, ప్రోటీన్ నిర్మాణం, అంతర్దశ, క్షయకరణ విభజనలోని ప్రథమ దశ- I లోని అంశాలు 4 మార్కుల ప్రశ్నలుగా ఇస్తారు.

యూనిట్ - VI

మొక్కల అంతర్నిర్మాణం సంవిధానంలోని అధ్యాయం 12 లో కణజాలశాస్త్రం, అంతర్నిర్మాణ శాస్త్రం గురించి తెలుసుకుంటారు. వృక్ష కణజాలాలు, రకాలు, సరళ, సంక్లిష్ట కణజాలాలు, వాటి విధులు, కాండం, వేరు, పత్రం అంతర్నిర్మాణం లాంటి అంశాలు ముఖ్యమైనవి. ఈ విభాగంలో ప్రయోగ పూర్వకంగా ద్విదళబీజ, ఏకదళబీజ వేరు, కాండాలను అడ్డుకోత తీసి సూక్ష్మదర్శిని ద్వారా పరిశీలిస్తారు. వీటి పటాలు గీసి, భాగాలను గుర్తించడం చాలా ముఖ్యం.

★ ఈ విభాగం నుంచి తప్పనిసరిగా ఒక 8 మార్కుల ప్రశ్న రావచ్చు. కాబట్టి సరైన వాల్యూ పాయింట్‌లను నేర్చుకుని, పటాలు గీయడం బాగా సాధన చేయాలి. అదే విధంగా నాలుగు మార్కుల ప్రశ్నలకు సంబంధించి వివిధ రకాల విభాజ్య కణజాలాలు, పరిచర్మం, వాయురంధ్రాలు, పత్రరంధ్రాల మధ్య భేదాలు, బెండు విభాజ్య కణజాలం, వార్షిక వలయాలు లాంటి అంశాలు చదవాలి.

యూనిట్ - VII

అధ్యాయం - 13 లో ఆవరణ శాస్త్రంలోని మౌలిక అంశాలను చేర్చారు. ఆవరణ సంబంధ అనుకూలనాలు, మొక్కల అనుక్రమం, ఆవరణ సంబంధ సేవల గురించి నేర్చుకుంటారు. ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన భౌగోళిక అంశాలు ఇందులో ఉన్నాయి. పరీక్షల పరంగా 2 మార్కులు, 4 మార్కుల ప్రశ్నలు ముఖ్యమైనవి. 4 మార్కుల ప్రశ్నలకు సంబంధించి నీటి మొక్కల రకాలు, ఎడారి మొక్కల రకాలు, నీటి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఎడారి మొక్కల ఆవరణ సంబంధ అనుకూలనాలు, ఆవరణ సంబంధ సేవలు లాంటివి ముఖ్యమైనవి.

★ విద్యార్థులు తగిన విధంగా ప్రణాళికాబద్ధంగా సిలబస్‌ను ముందుగానే విభజించుకుని థియరీ పరీక్షలకు, అదే విధంగా రెండో సంవత్సరంలో జరిగే ప్రయోగ పరీక్షలకు ఇప్పటినుంచే తయారు కావాలి. ముందు జరిగిన పరీక్ష పత్రాలను పరిశీలించి వెయిటేజీని దృష్టిలో ఉంచుకుని, ప్రయత్నించినట్లయితే ప్రతి ఒక్కరూ కచ్చితంగా 60/60 మార్కులు సాధించవచ్చు.

ఇవి గుర్తుంచుకోండి..

★ ప్రతి పాఠ్యాంశాన్ని పూర్తిగా అవగాహన చేసుకుని చదవాలి.

★ కీ పాయింట్‌లను తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు వీలైనంత క్లుప్తంగా, కచ్చితమైన సమాధానాలు తయారు చేసుకోవాలి.

★ రెండు మార్కుల ప్రశ్నలకు ఛాయిస్ ఉండదు కాబట్టి పూర్తి మార్కులు సాధించాలంటే అన్ని ప్రశ్నలు చదవాలి.

★ నాలుగు మార్కుల ప్రశ్నలకు (స్వల్ప సమాధాన తరహా) వాల్యూ పాయింట్‌లు కనీసం ఎనిమిది రాసుకుని, నేర్చుకోవాలి. అవసరమైన ప్రశ్నలకు పటాలు గీసి, భాగాలు గుర్తించాలి.

★ ఎనిమిది మార్కుల ప్రశ్నలకు (దీర్ఘసమాధాన ప్రశ్నలు) జవాబు రాసేటప్పుడు పూర్తిగా వివరణలు, నిర్వచనాలు, ఉదాహరణలు, విధానాలు రాయాల్సి ఉంటుంది. పటాలు గీసి, భాగాలు గుర్తించడానికి కనీసం 3 మార్కులు కేటాయించారని గుర్తుంచుకోండి.



రచయిత
డాక్టర్ పి. ఉమాఅమరేశ్వరి
సీనియర్ లెక్చరర్

మాదిరి ప్రశ్నపత్రం

సమయం: 3 గంటలు | మార్కులు: 60

విభాగం - I

★ అతి స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ అన్ని ప్రశ్నలు వరుస క్రమంలో ఒకేచోట రాయాలి.
★ ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

$2 \times 10 = 20$ M

1. 'బాటనీ' అనే పదం ఏ విధంగా వాడుకలోకి వచ్చిందో వివరించండి.
2. గోధుమ వర్ణ, ఎరుపు వర్ణ శైవలాల్లో ఆ రంగులకు కారణమైన పదార్థాల పేర్లు తెలపండి.
3. వర్గీకరణలో మౌలిక ప్రమాణం ఏది? దాన్ని నిర్వచించండి.
4. మధ్యాభిసార, నిశ్చిత పుష్ప విన్యాసాల మధ్య ఉన్న భేదాన్ని తెలపండి.
5. మకుటదళోపరిస్థితం అంటే ఏమిటి? ఒక ఉదాహరణ ఇవ్వండి.
6. ఒమేగా వర్గీకరణ శాస్త్రం అంటే ఏమిటి?
7. మోటాసెంట్రిక్ క్రోమోసోమ్ లక్షణం ఏమిటి?
8. ప్రాథమిక, ద్వితీయ జీవక్రియోత్పన్నాలు అంటే ఏమిటి? ఉదాహరణలు ఇవ్వండి.
9. ఒక కణజాలంలో 1024 కణాలు ఉంటే ప్రథమ జనక కణం ఎన్నిసార్లు సమవిభజన చెంది ఉంటుంది?
10. జనాభా, సముదాయాలను నిర్వచించండి.

విభాగం-II

★ స్వల్ప సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా ఆరు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$6 \times 4 = 24$ M

11. మన దైనందిన జీవితంలో శిలీంధ్రాల పాత్ర గురించి రాయండి.
12. వృక్ష శరీరధర్మశాస్త్రాన్ని ఉదాహరణగా తీసుకుని వృక్ష శాస్త్ర పరిధిని వివరించండి.
13. అలైంగిక, లైంగిక ప్రత్యుత్పత్తుల మధ్య తేడాలను గుర్తించండి. శాఖీయ ప్రత్యుత్పత్తిని కూడా ఒక రకమైన అలైంగిక ప్రత్యుత్పత్తి రకంగా ఎందుకు పరిగణిస్తారు?
14. ఫాబేసికి చెందిన మొక్కల ఆర్థిక ప్రాముఖ్యతను తెలపండి.
15. కణ శక్త్యాగారాల నిర్మాణం, విధులను వివరించండి.
16. క్షయకరణ విభజనలోని ముఖ్యాంశాలను తెలపండి.
17. వాయు రంధ్రాలు, పత్ర రంధ్రాల మధ్య ఉండే భేదాలు ఏమిటి?
18. ఆవరణ-సంబంధ విధులను కొనసాగించడం కోసం తీసుకోవాల్సిన చర్యలను గురించి రాయండి.

విభాగం -III

★ దీర్ఘ సమాధాన తరహా ప్రశ్నలు.
★ ఏవైనా రెండు ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

$8 \times 2 = 16$ M

19. వేరు రూపాంతరాన్ని నిర్వచించండి. వివిధ విధులను నిర్వర్తించడానికి వేరు ఏ విధంగా రూపాంతరం చెందిందో వివరించండి.
20. ఆవృత బీజ మొక్కల్లో జరిగే ఫలదీకరణ విధానాన్ని వివరించండి.
21. ద్విదళ బీజ కాండం అడ్డుకోతను వివరించండి.

Kantipudi Kameswara Rao

Q: Respected sir, how many kinds of subscriptions are there in English letter writing?

A: i) Yours faithfully, when you write to higher authorities or superiors.

ii) Yours sincerely, when you write to your friends, people who you don't know and you are writing for the first time.

iii) Yours obediently, when you write to your teachers, head master, principal, etc.,

iv) Yours truly, when you are writing to strangers,

v) Yours affectionately/ yours lovingly when you are writing to the members of your family, and

vi) Yours ever, when you are writing to your wife/ the girl you love. Nowadays, however, in email correspondence, no subscriptions are used.

Ch. Satyanarayana

Q: Respected sir, could you please tell us the difference in use of the following words. Contain, Comprise, Consist.

A: Contain = have something within something else.

Eg: The purse contains her money = the purse has her money in it.

★ Comprise = consist of (to be made of or formed of something).

Eg: The book comprises twenty chapters = It consists of twenty chapters = the number of chapters included in the book are twenty.

N. Bhaktavatsalam, Nellore

Q: నిన్న సాయంత్రం రోడ్డు మీద నడుస్తుంటే, రాయి తగిలి, బోర్లా పడ్డాను - ఈ వాక్యాన్ని ఇంగ్లిష్‌లోకి అనువదించగలరు.

A: As I was walking down the road, I slipped over a stone, and fell face downwards.

ప్రతిభ SPOKEN ENGLISH 955

మీ ప్రశ్నలు పంపాల్సిన చిరునామా...

స్పోకెన్ ఇంగ్లిష్, ప్రతిభ విభాగం,
ఈనాడు కార్యాలయం, రామోజీ ఫిల్మ్ సిటీ,
అనాజ్‌పూర్, రంగారెడ్డి జిల్లా.

Email your questions to: pratibhadesk@eenadu.net



K. Saraswathi

Q: Sir, let me know the meanings of the following with examples.

1) Probe 2) Stake 3) Stand off
4) Crack down 5) Sworn in
6) Swearing in
7) Inauguration, commencement
8) Nipped in the buds.

A: 1) Probe = search / examine something carefully.

Eg: The CBI is probing into the corruption charges against the official.

2) Stake: Three meanings; a) A share in business. **Eg:** He holds a 30% stake in the business.

b) Costs / risks involved.

Eg: Competition has raised the stakes in Global business.

c) Bet. **Eg:** Dharmaraja staked Drowpadi in the game of dice. (he offered her as a bet).

3) Stand off: a) A competition in which neither side wins.

Eg: There was a stand off between the two teams (the game was a draw).

b) A situation in which somebody threatens an official and prevents them from acting.

4) Crack down: To take strong action to stop something bad from happening.

Eg: The tax officials and police cracked down on people with black money.

5) Sworn in: Someone elected promising to people they would discharge their duties to the best of their best to serve people. **Eg:** The high court judge sworn in the governor.

6) Swearing in = Promising to people that they would discharge their duties. (swear = promise)

7) Inauguration = A formal beginning / formal induction of somebody into office.

Commencement = Beginning. **Eg:** The commencement of the match took place at 9 AM. However, beginning is simpler than commencement.

8) Nip something in the bud (not, nipped in the buds) = stop something at an early stage, without allowing it to become a big problem. **Eg:** They should have nipped in the bud the agitation for a separate state.

Q&A Award, Reward మధ్య తేడా..?

Mahesh, Uravakonda

Q: సర్, కింది వాక్యాల మధ్య తేడాను తెలుగులో వివరించగలరు.

1) He was punished
2) He was to be punished.
3) He is liable to be punished.

A: 1) అతడిని శిక్షించారు.
2) అతడికి శిక్ష పడాల్సి ఉండింది.
3) అతడికి శిక్ష తప్పకుండా పడుతుంది.

Q: Sir, please translate the following into Telugu.

1) A man who wanted to be a patriot.
2) You have to develop proper instructions to be given to it.
3) They are to be get the same place.
4) Two chlorine atoms has to be an s-p bond.
5) To be or not to be is the problem.
6) Do you like to be let alone?



7) Cause to be done.
8) Right to be elected and hold office.
9) If the United Nations is to be a universal organisation in the true sense.
10) Who are accepted to be a legal personality.
11) The proposition seems to be unfeasible.

A: 1) దేశభక్తుడు కావాలనుకున్నతను.



Writer

- M. Suresan

2) నువ్వు తగిన సూచనలు పెంపొందించుకోవాలి, దానికి ఇవ్వడానికి - ఈ వాక్యానికి అర్థం లేదు.
3) వాళ్లకు అదే స్థానం రావాలి.
4) రెండు క్లోరిన్ అణువులు s - p బంధంలో ఉండాలి.
5) ఉండటమా, పోవడమా (చనిపోవడమా) అనేదే సమస్య.
6) నిన్ను ఒంటరిగా వదిలేయడం నీకు ఇష్టమా?
7) చేయించడం
8) ఎన్నికవడానికి, ఒక పదవిని స్వీకరించేందుకు హక్కు.
9) ఐక్య రాజ్య సంస్థ నిజంగా విశ్వ సంస్థగా ఉండాలంటే.
10) ఎవరినైతే చట్ట సమ్మతమైన వ్యక్తిగా అంగీకరిస్తారో.
11) ఈ ప్రతిపాదన ఆమోదయోగ్యం కానిదిగా కనిపిస్తుంది.

Rafi

Q: Sir, I am a teacher in school. i) Could you please tell me the difference between the spoken English, functional English and Communicative English and also the difference between ii) ..... he went off, ... away, and just .... he went.

A: i) Spoken English means, English as it is spoken. It is colloquial. Communicative English is English used for communication, both spoken and written. Functional English means English used for certain functions, like wishing people when you first meet them, opening conversation with familiar and unfamiliar people, asking for the way to a certain place, requesting people to help you etc.

ii) He went off = He went away. 'He went' is not proper English unless it is followed by the place which he went to.

J. Satyanarayana

Q: Respected sir, please tell me the meaning of below mentioned sentence in Telugu.

'no one is indispensable'

A: ఎవరూ అంత అత్యవసరం కాదు./ ఎవరు లేక పోయినా పని జరిగిపోతుంది.

B. Devendra

Q: Sir what is the difference between Award and Reward ?

A: Award = Something given to a person in recognition of their services. Padmasree, Padmabhushan, etc., are awards. Rewards are things given to people for their particular achievements.

Vasa Mahesh, Visakhapatnam

Q: Good morning sir, can I use the "Idioms and phrases" in essay writing topics like IELTS or TOEFL exams?

A: Why not? While writing essays in exams like IELTS and TOEFL, you get even more marks for your idiomatic English than for your plain English. Go ahead, and learn as many idioms and phrases as you can and use them in TOEFL and IELTS.

Prince Revanth

Q: Sir, could you please tell me the meanings of following:

1) Subjection 2) Arbitrary

A: 1) 'Subjection' is the ruling of one country by a single person, or by another country. Eg: India was under the subjection of the British Rule till 1947. India was under the subjection of the Moghul rule till the 17th century.

2) Depending on a person's will or choice without any reason or logic. A king rules his country arbitrarily (that is, without any reason, logic, system, etc.) ఇష్టం వచ్చినట్లు.

Divvela Surya Teja

Q: Sir, please translate the following word into English. నీకెందుకు?

A: How are you concerned? / Is that any of your business? / What have you got to do with it?

'స్పోకెన్ ఇంగ్లిష్' పాత సంచికల కోసం చూడండి..
www.eenadupratibha.net

Y. Alekhya



Q: Sir, let me know the difference between 'when', while'. And in which contexts we can use the word towards?

A: When and while are almost the same. However, when is mostly used with simple tenses, while is used with continuous tenses.

Examples: 1) When he returned home, he found his dog missing.

2) While her sister was singing, she was dancing.

Sharanya. K

Q: Sir, please translate the following sentence. "It looks nice, isn't it?"

What is the meaning of isn't it? when we use this? Please explain.

A: 'It looks nice, isn't it'? - here the question tag is wrong. The correct question tag is, 'It looks nice, doesn't it?' Question tags like 'isn't it', 'doesn't it' etc., in Telugu mean, ఔనా, కాదా, కదా, లేదా.

హాయ్! బుజ్జీ!!



మలేషియా

మలేషియా...
మనకు తెలిసిన పేరే... మరి తెలియని ఈ దేశ కబుర్లేంటో తెలుసుకుందామా!

✤ ఆసియా ఖండంలోని ముఖ్య దేశాల్లో మలేషియా ఒకటి.

✤ పూర్వం డచ్, బ్రిటిషర్ల పాలనలో ఉన్న ఇది 1957లో పూర్తి స్వాతంత్ర్యం పొందింది.

✤ ఇక్కడి జాతీయ రహదారుల పొడవు 65,877 కిలోమీటర్లు. అంటే మొత్తం భూమి చుట్టుకొలత కంటే కూడా ఎక్కువ. (భూమి చుట్టుకొలత 40,075 కిలోమీటర్లు మాత్రమే)

✤ మలేషియా అనగానే జంట టవర్లే గుర్తొస్తాయి. వీటి పేరు 'పెట్రోనాస్ ట్విన్ టవర్లు'. ఒక్కోదాంట్లో 88 అంతస్తులుంటాయి. వీటి ఎత్తు 450 మీటర్లు. అంటే ఈఫిల్ టవర్ కంటే ఎత్తయినవే అన్నమాట. వీటిలో కార్యాలయాలుంటాయి.

✤ రబ్బరు ఉత్పత్తి చేయడంలో ప్రపంచంలో మూడో అతి పెద్ద దేశమిది. 2011 సంవత్సరంలోనే 9,96,673 మెట్రిక్ టన్నుల రబ్బరును ఉత్పత్తి చేసింది. ప్రపంచంలోనే రబ్బరు చేతి తొడుగులు తయారు చేయడంలో ప్రసిద్ధి చెందిందీ దేశం.

✤ ప్రపంచంలోనే అతి పెద్ద కార్తికేయుడి (సుబ్రహ్మణ్యేశ్వరస్వామి) విగ్రహం ఉన్నది ఇక్కడి బాటు గుహల్లోని ఆలయం దగ్గరే. దీని ఎత్తు 140 అడుగులు. అంటే ఓ పద్నాలుగు అంతస్తుల భవనమంత.

✤ అభివృద్ధి చెందిన దేశాలతో పోల్చుకుంటే ఇక్కడ దుస్తులు, ఆహారం, నివాస వసతుల కోసం అయ్యే ఖర్చు తక్కువే.

✤ వీరి ఆహార అలవాట్లు మనకులాగే ఉంటాయి. మధ్యాహ్న భోజనంలో గుడ్డు, కొబ్బరన్నం, కారంగా ఉండే సంబల్ చిల్లీ పేస్ట్, వేరుసెనగ గింజలు, దోసకాయ ముక్కలు... లాంటివి ఉంటాయి.

ఆధునిక మానవుడి అడుగుజాడలు ఇక్కడే!







దేశం: మలేషియా
రాజధాని: కౌలాలంపూర్
కరెన్సీ: మలేషియన్ రింగెట్
జనాభా: 3,15,48,000 **విస్తీర్ణం:** 3,30,803 చదరపు కిలోమీటర్లు
అధికారిక భాష: బహసా మలేషియా **అధికారిక లిపి:** మలయ్

జెండా: జెండాపై ఉన్న ఎరుపు, తెలుపు రంగు గీతలు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల సమాన హోదాకూ, నక్షత్రం వారి ఐకమత్యానికీ నిదర్శనం. పక్కనున్న అర్ధ చంద్రుడు వారి అధికారిక మతం ఇస్లాంకు ప్రతీక.



✤ మలేషియాలో 40,000 సంవత్సరాలకు ముందు ఆధునిక మానవుడు నివసించినట్టు ఆధారాలు దొరికాయి. క్రీస్తుశకం మొదటి శతాబ్దం నుంచి ఇక్కడికి భారత్, చైనా నుంచి వ్యాపారులు వలసవచ్చారట. రెండో, మూడో శతాబ్దాల్లో వాణిజ్య రేవులు, తీర ప్రాంత నగరాలు నిర్మించుకున్నారు. దీంతో ఈ దేశ ప్రజలపై భారతీయ, చైనా సంస్కృతులు, సంప్రదాయాల ప్రభావం పడటం మొదలైంది.

✤ ప్రపంచంలోనే పొడవైన(కేవ్ ఛాంబర్) గుహ గది ఉన్నది ఇక్కడి సర్వాక్ ఛాంబర్ గుహల్లోనే. ✤ ఈ దేశ కరెన్సీ రింగెట్. స్థానికులు మాత్రం డాలర్ అనే పిలుచుకుంటారు. దీని విలువ ఇప్పుడు మన కరెన్సీలో దాదాపు 14 నుంచి 15 రూపాయలుంది.



✤ వీధి గోడలపై బొమ్మలేసే కళకు ఇక్కడ చాలా ఆదరణ ఉంది. అందుకే ఇక్కడి వీధుల్లో ఎక్కడ చూసినా, ముఖ్యంగా కౌలాలంపూర్‌లో గోడలపై చాలా బొమ్మలు కనిపిస్తుంటాయి.

✤ మనిషికి దగ్గర పోలికలతో ఉండే తోకలేని కోతులు 'ఒరాంగుటాన్లు' తెలుసుగా. ప్రస్తుతం ఇవి ఈ దేశ సమీపంలోని బోర్నియో, సుమాత్ర దీవుల్లో మాత్రమే ఉన్నాయి.

✤ ప్రపంచంలోనే విడిపోకుండా ఉన్న అతి పెద్ద ఆకు ఇక్కడి సాభాలో ఉంది. అది అలోకాసియా మక్రోరైజ మొక్కది. 3.2 మీటర్ల పొడవు, 1.92 మీటర్ల వెడల్పు ఉంటుంది.

✤ ఇక్కడున్న వలసదారుల్లో చైనీయులు, భారతీయులే ఎక్కువ.

✤ ఇప్పుడు స్వతంత్రంగా ఉన్న సింగపూర్ దేశం గతంలో మలేషియాలోని ఒక రాష్ట్రం.



తక్కువ, ఎక్కువకు తేడా ఏంటి?

- **జి.డి.ఆర్. పట్నాయక్,** ఖమ్మం

ప్రశ్న: సముద్రాల్లో ఉండే అగ్ని పర్వతాల చుట్టూ నీరు ఉంది కాబట్టి ఆ పర్వతాలు చల్లారిపోవాలి. కానీ అవి అగ్ని చిమ్ముతూ ఉంటాయెందుకని?

- **బి. రాజేశ్వర్,** పొన్కల్

సముద్రంలోని అగ్నిపర్వతాలు చల్లారిపోవే?



జవాబు: సముద్రాల అడుగునున్న చాలా అగ్ని పర్వతాలు లావా వెదజల్లకుండా వెంటనే చల్లారి పోతుంటాయి. కానీ తీవ్రమైన ఒత్తిడితో సముద్రపు లోతు భాగాన ఉన్న నేల పొరకన్నా, ఇంకా అట్టడుగు పొరల్లోంచి మాగ్మా చిమ్ముకొస్తుంటుంది. ఇది చాలా ఒత్తిడితో బయటకు రావడం వల్ల సముద్రపు నీటితో చల్లారదు. దీంతో అగ్ని కీలల్లాగ అప్పుడప్పుడు లావాని చిమ్ముతాయి. అయితే ఇలా లావా చిమ్మడం అదే పనిగా, ఒకేలా ఉండదు.

సముద్రపు అడుగు భాగాల్లో అగ్ని పర్వతాలు ఉన్నట్లయితే వాటి నుంచి చిమ్మే లావా అడుగునే చల్లారిపోయినా ఆ లావాలో ఉండే వాయువులు బుగ్గల్లా, బుడగల్లా సముద్రపు మట్టానికి చేరుకుంటాయి. ఆ వాయువుల విషతత్వం, వేడి వల్ల అక్కడ సముద్ర జీవులు బతకలేవు. అందుకే సముద్రపు నీటి ఉపరితలం నుంచి వేడి వాయువులు వస్తున్నా, అక్కడి నీటి రంగు మరోలా ఉన్నా అడుగున అగ్ని పర్వతాలున్నట్లు భావించొచ్చు.

- **ప్రొ॥ ఎ. రామచంద్రయ్య,** నిట్, వరంగల్; ఎడిటర్, చెకుముకి, జనవిజ్ఞాన వేదిక (తెలంగాణ)



మన శక్తి కన్నా
చాలా సార్లు సహనం
మంచి ఫలితాల్ని ఇస్తుంది
- ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- Qualification = యోగ్యత
- నమూనా = మాదిరి

నవ్వుల జల్లులు!



టీచర్: రెండు లీటర్ల పాలకు రెండు లీటర్ల నీళ్లు కలిపితే ఏమవుతుంది?
రవి: పెద్ద గొడవవుతుంది టీచర్!

రాధ: నీ చేతి రాత ఇంత చెత్తగా ఉంది అయినా ఇన్ని మార్కులు ఎలా వచ్చాయి రా?
లడ్డు: అలా రాయబట్టే పరీక్షల్లో నా తప్పులు పట్టుకోలేదక్కా!


- **పి.వి.రమణకుమార్,** చిలకలూరి పేట


అవే పదాలు

ఆధారాలతో తెలుగు పదాలను గడుల్లో రాయండి. అడ్డంగానైనా, నిలువుగానైనా అవే పదాలు వస్తాయి

1. SMOOTH			
2. FOREHEAD			
3. WORM			

- **ఎం.వి.కృష్ణసమీరా,** బెంగళూరు





జవాబులు: **చిలిపి ప్రశ్న:** మొదటి అక్షరం! **అవే పదాలు :** 1. నునుపు 2. నుదురు 3. పురుగు

మైనార్టీ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా అజీజ్

బెల్లంపల్లి, న్యూస్‌టుడే: ఆల్‌ముస్లిం మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర గౌరవ అధ్యక్షుడిగా బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్‌కు చెందిన డాక్టర్ ఎం.ఎ.అజీజ్‌ను నియమించారు. ఈ మేరకు ఆయనకు నియామక పత్రాన్ని రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్‌ఖాన్ చేతుల మీదుగా అందచేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు అన్వర్‌ఖాన్, గౌరవ అధ్యక్షుడిగా ఎన్నికైన అజీజ్‌లు మాట్లాడారు. ముస్లీం మైనార్టీలు అత్యంత దీనస్థితిలో ఉన్నారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ముస్లీంల కోసం ప్రకటిస్తున్న సంక్షేమ పథకాలన్నీ దళారుల చేతికి చేరడంతో చాలా మందికి నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.డి.చాంద్‌పాషా, నాయకులు ఎం.డి.మునీర్, అన్వర్, ఎం.డి.ఖాదర్, ఖాజామొయినొద్దీన్, పాల్గొన్నారు.


అజీజ్‌కు నియామక పత్రం అందిస్తున్న నాయకులు

కుక్కల దాడితో 17 గొర్రెల మృతి

మంచిర్యాల పట్టణం, న్యూస్‌టుడే: పాతమంచిర్యాలలో శుక్రవారం తెల్లవారు జామున గొర్రెల మందపై పిచ్చి కుక్కలు దాడి చేశాయి. ఈ ప్రమాదంలో గొర్ల బుచ్చయ్యకు చెందిన 17 గొర్రెలు మృతి చెందాయి. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు సంఘటన స్థలానికి వచ్చి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గొర్రెలు నష్టపోయిన బుచ్చయ్యకు ప్రభుత్వ పరంగా న్యాయం చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యుడు సత్యనారాయణ, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు వెంటేశ్వర్‌రావు, మమతా సూపర్ బజార్ అధ్యక్షుడు వై.తిరుపతి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు పల్ల రాజన్న, తోట తిరుపతి, యాదవ సంఘం నాయకులు తిరుపతి యాదవ్, ప్రసాద్, గెల్లు మల్లేష్, ఆవుల రాజన్న, రమేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45 ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: ఈ వారం గ్రహఫలం... వీధిపోటు దోషం తొలగడానికి గణేశ శ్రీవాస్తు రీత్యా ఏం చేయాలి? 08-30: టాలీవుడ్ టైమ్స్, 09-00: పాడుతా తీయగా (రిపీట్), 10-30: జబర్దస్త్ (కామెడీ షో) (రిపీట్), 11-30: జబర్దస్త్ జల్సా టైం (రిపీట్).

మధ్యాహ్నం

12-00: ఆలీతో సరదాగా: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో... (రిపీట్), 01-00: ఢీ-10 (డాన్స్ షో) (రిపీట్), 02-15: టెలివిజన్ తెరపై తొలిసారిగా... అమీతుమీ... (అడవి శేషు, ఈష).

సాయంత్రం

05-00: పుష్పక విమానం: (ప్రఖ్యాత దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు సినీ ప్రయాణం...), 05-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ (రిపీట్), 6-30: ఎక్స్‌ట్రా జబర్దస్త్ జల్సా టైం (రిపీట్)07-00: స్వరాభిషేకం: సుమధుర కవులకు రమణీయ రాగాంజలి...

రాత్రి

09-00: ఈటీవీ న్యూస్, 9-30: పాడుతా తీయగా: (చిరుగళాల స్వర సమరం), 10-30: స్పెషల్ ఫిల్మ్‌బేస్డ్ ప్రోగ్రాం: 'రాజుగారి హీరోయిన్' – కథానాయికలు కాజల్, కేథరిన్ చెప్పిన సరదా కబుర్లు..., 11-00: స్పెషల్ మూవీ: నీతో (సూర్యప్రకాష్, మెహక్).

ఈటీవీ ప్లస్

మధ్యాహ్నం

11:00 పోవే..పోరా రిపీట్
12:00 ఎక్స్‌ప్రెస్ రాజా బ్యాండ్ బాజా
01:00 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్ రిపీట్
02:00 పటాస్ పంచెస్ రిపీట్
03:00 ఈ-జంక్షన్ రిపీట్

సాయంత్రం

04:00 పటాస్ రిపీట్
05:00 సండే కామెడీ మూవీ.. 'శుభాకాంక్షలు'

రాత్రి

07:30 పటాస్ పంచెస్ రిపీట్
08:30 ఎక్స్‌ట్రా జబర్దస్త్ రిమిక్స్
09:30 నా షో నా ఇష్టం రిపీట్
10:30 సినిమా చూపిస్త మావ రిపీట్
11:30 పటాస్ రిపీట్

ఈటీవీ లైఫ్

- ★ యోగమంత్ర (ఉ.6:00)
- ★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ.06:30, 07:00, 07:30, సా 05:00, 05:30,06:00)
- ★ అమృతం - (ఉ.8:00, 12:30, రా.8:00, 10:00)
- ★ హెల్దీ & టేస్టీ (ఉ.8:30, మ.1:00, రా.08:30, 10:30)
- ★ ఆరోగ్యమస్తు (ఉ.9:00, 10:30, సా.4:00, రా.7:00)
- ★ డా.ఈటీవి - (ఉ.9:30, 11:00, మ. 3:30, సా.6:30)
- ★ మానస (ఉ.10:00, మ.12:00, 1:30, రా. 7:30)
- ★ హోమియో (మ.2:00)
- ★ ఆయుష్ (మ.2:30)
- ★ అందరికి ఆరోగ్యం (మ.3:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – అంతరంగం (రా.9:00, 11:00)
- ★ బాడీ మైండ్ & సోల్ – సుఖజీవనం (రా.9:30,11:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు 7-00: సన్‌రైజ్ సినిమా: కాలాంతకులు (శోభన్‌బాబు, జయసుధ), 10-00: మార్నింగ్ షో: ఇరుగు – పొరుగు (ఎన్టీఆర్, కృష్ణకుమారి), మధ్యాహ్నం: 1-00: మాట్నీ: నువ్విలా (హవీష్, యామీగౌతమ్), సాయంత్రం: 4-00: ఈవినింగ్‌షో: హేమాహేమీలు (కృష్ణ, ఏఎన్నార్), రాత్రి: 7-00: ఫస్ట్‌షో: ప్రజానాయకుడు (కృష్ణ, కాంచన), 10-00: అపురూపచిత్రాలు: నటరత్న ఎన్టీఆర్, జమున నటించిన మహత్తర జానపద కథా చిత్రం 'ఏకవీర' విశేషాలు....

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - స్పినాచ్ బేసిల్ క్రీప్స్ & సొరకాయ తెలగపిండి రైస్, ఉ.8.30: వావ్ ఏమి రుచి (జపాన్ స్పెషల్స్) – ప్రాన్స్ తెంపుర & యెకిసొబ్బ చికెన్ నూడుల్స్, ఉ.9.30: గోరుముద్దలు – టమాటో కోకోనట్ సూప్, ఉ.11.00: బాబాయ్ హోటల్ – వాక్కాయ పప్పు & వాక్కాయ రోటి పచ్చడి, ఉ.11.30: సూపర్ చెఫ్ - దొండకాయ చట్నీ & అవకాడొ చపాతీ రోల్, మ.12.00, రా.8:30: సూపర్ భీమ్ - గేమ్‌షో, మ.1.00: అతిథి - ఇంటింటి నేస్తం, మ.1.30, రా.10.30: ఆహారవీధిలో - ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.2.00: చోటా చెఫ్ - చికెన్ విత్ ఎగ్ ఫ్రై, మ.2.15: పిండివంటలు, ప్రసాదాలు - శెనగపిండి తీపి ఉండ్రాళ్ళు & వడమల వడలు, మ.2.45: పదండి విందుకు – ప్రముఖ రెస్టారెంట్‌లో, మ.3.15, రా.7.30: డిజైనర్ డిష్ – సఫేద్ చికెన్, మ.3.30: మా ఊరి రుచులు – బీరకాయ హల్వా & ఉలవచారు బిర్యాని, సా.5.00: స్నాక్స్ – బ్రెడ్ దహీ వడ, రా.7.00: మమ్మీస్ కిచెన్ – జొన్న దోస, రా.7.15: సెలబ్రేషన్స్ (కేక్ స్పెషల్స్) – మెక్సికన్ హాట్ చాక్లెట్ కేక్, రా.8.00: బ్రేక్ ఫాస్ట్ షో – అవకాడొ క్రీప్స్ & తెలగపిండి మిక్డ్స్ వెజిటబుల్ ఊతప్పం.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం**, 01-00 ఈటీవీ 360 ⁰, 02-00 సఖి, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30 సుఖీభవ: వంటనూనె... ఏది మంచిది? **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30: తీర్థయాత్ర: ప్రసన్న **గణపతి సిద్ధా దేవాలయం, ఓమాహా, అమెరికా**, 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం,11-30 ఇదీ సంగతి (రిపీట్).

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 ఘంటారావం, 06-30 యువ (రిపీట్), 07-30 అంతర్యామి, 08-30 యువ, 09-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 10-00 ఘంటారావం, 10-30 లక్ష్యం, 11-00 ఘంటారావం, 11-30 తెలుగు వెలుగు, **మధ్యాహ్నం:** 12-00 ఘంటారావం, 12-30: నారీ భేరి: **అమ్మాయిలకే అందలం**, 01-00 ఈటీవీ 360⁰, 02-30 ఘంటారావం, 02-35 సఖి, 03-00 ఘంటారావం, 03-30: తీర్థయాత్ర: **శ్రీ మహాగణపతి ఆలయం, సిరిసి, ఉత్తర కన్నడ జిల్లా, కర్ణాటక**, **సాయంత్రం:** 04-00 ఘంటారావం, 04-30 సుఖీభవ: **వంటనూనె... ఏది మంచిది?** 05-00 ఘంటారావం, 05-30 ఔరా!, 06-00 ఘంటారావం, 06-30 శ్రీనిలయం, **రాత్రి:** 07-00 ఘంటారావం, 07-30 ఇదీ సంగతి, 08-30 ఈటీవీ 360⁰, 09-00: మార్గదర్శి: **విరాట్ కోహ్లి**, 09-30 యువ, 10-00 ఘంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 ఘంటారావం, 11-30 ఇదీ సంగతి.

ఏ ఛానల్లో ఏముంది.. 27-08-2017

ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు సమాహారం, 08-00 శతమానం భవతి, 08-30 పూజకు వేళాయే - సూర్యభగవాన్, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీతమాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషగలు - కన్నడ, 10-30 భగవద్గీత - బాలవికాసం, 11-00 వెంకటేశ్వర వైభవం, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్తమాల్యద, **మధ్యాహ్నం:** 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం + లైవ్ డోలోత్సవం, 02-00 సినిమా, **సాయంత్రం:** 04-30 వివిధ రూపాలలో గణపతి, 05-00 లైవ్ ఎస్.డి.సేవ - తిరుమల + ప్రత్యేక వార్తలు + లక్ష్మీగద్యం, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, **రాత్రి:** 07-30 లైవ్ ఘంటానాదం + శ్రీనివాసగద్యం + భవయామి రఘురామం, 08-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం, 09-30 గణాధిపతి - నృత్యరూపకం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం.

భక్తి TV — ఉదయం: 06-00 శ్రీగణేశసహస్రం, 06-30 శ్రీలక్ష్మీ సహస్రం, 07-00 అర్చన, 07-30 మంత్రపుష్పం, 08-00 గణపతి దర్శనం, 08-30 వారఫలం, 09-30 జై..జై.. గణేశా (లైవ్), 11-00 ధర్మసందేహాలు, 11-30 వేదం..జీవననాదం, **సాయంత్రం:** 04-30 గణపతి దర్శనం, 05-30 శ్రీగణేశ సహస్రం, 06-00 శ్రీలక్ష్మీసహస్రం, **రాత్రి:** 07-00 భక్తివిశేషాలు, 07-30 జై..జై.. గణేశా (లైవ్), 08-00 వారఫలం, 09-00 ధర్మక్షేత్రం, 10-00 ధర్మ సందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 06-30 టెలీ షాపింగ్, 07-30 శ్రీకరం శుభకరం, 08-00 డా.సుభాష్ చంద్ర షో, 09-00 సినిమా: అఆ, మధ్యాహ్నం: 12-00 ఈవెంట్ – అప్సరా అవార్డ్స్ రిపీట్, 03-00 సినిమా: శ్రీమంతుడు, సాయంత్రం: 06-00 సినిమా: డోర, 09-00 కొంచెం టచ్‌లో ఉంటే చెప్తా, 10-00 బిగ్ సెలబ్రిటీ ఛాలెంజ్-ఇంటర్నేషనల్- 2017 రిపీట్, 11-00 పోలీస్ డైరీ.

స్టార్ మా — ఉదయం: 07-00 ఫిల్మ్‌బేస్డ్, 07-30 ఫన్ టైమ్, 08-00 రాశి ఫలాలు, 09-00 సినిమా: అదుర్స్, **మధ్యాహ్నం:** 12-00 సినిమా: సన్/o సత్యమూర్తి, 03-00 సినిమా: సినిమా చూపిస్తా మావ, **సాయంత్రం:** 06-00 సినిమా: సింగమ్3, 09-00 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ (రిపీట్).

జెమిని — ఉదయం: 06-00 శ్రీ కరుణామయి దేవి వైభవం, 06-30 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 సినిమా: వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్, 10-00 సైమా కర్టన్ రైజర్, 11-00 సినిమా:నువ్వొస్తానంటే నేనొద్దంటానా, **మధ్యాహ్నం:** 02-25 సినిమా : శ్రీరస్తు శుభమస్తు, **సాయంత్రం:** 05-35 సినిమా: గోవిందుడు అందరివాడేలే, **రాత్రి:** 08-30 నం.1 యారి విత్ రానా, 10-30 సినిమా: రెబల్.

HBO — ఉదయం: 06-00 ప్యాసింజర్ 57, 07-34 పాన్, 09-21 కుంగ్ ఫూ పాండా 2, 10-57 జాక్ రీచర్ : నెవర్ గో బ్యాక్, మధ్యాహ్నం:01-00 ది కంజ్యూరింగ్ 2, 03-00 ట్రిపుల్ ఎక్స్, సాయంత్రం: 05-08 సూసైడ్ స్క్వాడ్, రాత్రి: 07-15 ది లెజెండ్ ఆఫ్ టార్జాన్, 09-00 ది కంజ్యూరింగ్ 2, 11-00 10,000 బీసీ

స్టార్ మూవీస్ — ఉదయం: 06-01 టర్మినేటర్ సాల్వేషన్, 08-20 క్లౌడీ విత్ ఏ ఛాన్స్ ఆఫ్ మీట్‌బాల్స్ 2, 10-18 పెంగ్విన్స్ ఆఫ్ మడగాస్కర్, మధ్యాహ్నం: 12-06 ది అమేజింగ్ స్పైడర్ మ్యాన్ 2, 02-57 ఫెంటాస్టిక్ ఫోర్: రైజ్ ఆఫ్ ది సిల్వర్ సర్ఫర్, సాయంత్రం:04-50 టామ్ యమ్ గూంగ్ 2, రాత్రి:07-02 అనకొండ 3 : ఆఫ్‌స్ప్రింగ్, 09-00 టైటానిక్,

WB — ఉదయం: 06-00 స్టార్ డస్ట్, 08-14 ఇంప్రాక్టికల్ జోకర్స్, 09-19 లెగో డీసీ కామిక్స్ సూపర్ హీరోస్: జస్టిస్ లీగ్ కాస్మిక్ క్లాష్, 10-59 కిల్లర్స్, మధ్యాహ్నం: 12-43 ది 33, 02-50 డేస్ ఆఫ్ థండర్, సాయంత్రం: 04-40 ప్రీస్ట్, 06-08 ది డార్క్‌నైట్ రైజెస్, రాత్రి: 09-00 ది యానిమల్, 10-23 ది హాబిట్: యాన్ అన్‌ఎక్స్‌పెక్టెడ్ జర్నీ.

జీ సినిమా — ఉదయం: 07-21 జర్నీ బాంబే టు గోవా, 10-35 హ్యాపీ న్యూ ఇయర్, మధ్యాహ్నం: 02-31 వివాహ్, సాయంత్రం: 06-04 ధమాల్, రాత్రి: 09-00 ఫిర్ హేరా ఫేరీ.

అన్నదాతలో...

రేపు ఉదయం 6.30 గం.లకు.

1. సమగ్ర సస్యరక్షణలో ఎరల ప్రాధాన్యం
2. డ్రమ్‌సీడర్‌తో వరి సాగు - ప్రయోజనాలు
3. పాడిపశువుల పోషణలో జాగ్రత్తలు

ఉచిత హెల్ప్‌లైన్ నెం.1800-425-4085కు ఉ.10-11 గం.ల మధ్య ఫోన్ చేయవచ్చు.

రైతేరాజు

పచ్చిరొట్ట పైర్లకు ఉండాల్సిన లక్షణాలు: తక్కువ రోజుల్లో పెరిగి ఎక్కువ పచ్చిరొట్టను ఇచ్చేలా ఉండాలి. అన్ని రకాల నేలల్లో త్వరగా పెరిగి, కలుపు పెరుగుదలను అరికట్టేదిగా ఉండాలి. నేలలో కలియదున్నినప్పుడు త్వరగా కుళ్ళి భూమిలో కలిసేలా ఉండాలి. పప్పుజాతికి చెందిన పచ్చిరొట్టయితే గాలి లోని నత్రజనిని స్థిరీకరించి నేల సారాన్ని పెంచుతుంది.

జైకిసాన్ కార్యక్రమాన్ని www.youtube.com/etv2jaikisan ద్వారా కూడా వీక్షించవచ్చు.

ఆరుతడి వరి సాగులో మెలకువలు

ఈ సేద్య విధానంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలు, పరిశీలించుకొని లాభనష్టాలు బేరీజు వేసుకొని రైతులు అవలంబించాల్సి ఉంటుందని ఖమ్మం డాట్‌సెంటర్ సమన్వయకర్త డాక్టర్ ఆర్.శ్రీనివాసరావు తెలిపారు. ఈ పద్ధతి నాటు వేసే పద్ధతి కన్నా ముందు రైతులందరూ ఆచరించిన పాత విధానమే. ప్రస్తుతం సాధారణ పద్ధతిలో వరి సాగు చేయాలంటే నీటి వనరులైన చెరువులు, కాలువల నుండి నీటి కోసం ఎదురు చూడటం, కూలీల డిమాండ్ ఎక్కువగా ఉండటం, నారు ముదిరిపోవటం వంటి సమస్యలు తీవ్రమవుతుండటం వల్ల ఏరోబిక్ వరి సాగు ప్రాముఖ్యత సంతరించుకుంది.

ఆరుతడి వరి సాగు వలన లాభాలు

- ★ విత్తన మోతాదు ఎకరానికి 10 నుంచి 12 కిలోలు సరిపోతుంది.
- ★ నాటు వేసే పద్ధతి లేకపోవటం వలన కూలీల ఖర్చు తగ్గుతుంది.
- ★ తొలకరి వర్షాలను వినియోగించుకొని విత్తనాన్ని సకాలంలో విత్తుకోవచ్చు. పైరు సాధారణ పద్ధతిలో కన్నా పదిరోజులు ముందుగానే కోతకు వస్తుంది. సాధారణ పద్ధతి కన్నా అధిక దిగుబడులు పొందే అవకాశం ఉంది. మొక్కలకు గాలి, వెలుతురు ధారాళంగా సోకి చీడపీడల ఉధృతి తక్కువగా ఉంటుంది. ముఖ్యంగా సుడిదోమ, పాముపొడ తెగులు ఈ విధానంలో ఆశించవు.
- ★ ఈ విధానంలో ముఖ్యమైన వెసులుబాటు ఏమిటంటే వర్షాలు సమృద్ధిగా కురిసి, నీటి వనరులు నిండగానే మడిలో నీరు నిలవ గట్టి మాములు పద్ధతికి మార్చుకోవచ్చు
- ★ మొలకగా పెరిగి కోత వరకు ఉంటుంది. కాబట్టి స్థాన బలంతో మొక్క ఆరోగ్యంగా, బలంగా పెరిగి పైరుపై పడిపోదు. బెట్టకు గురయ్యే అవకాశాలు తక్కువ.
- ★ దమ్ము అవసరం ఉండదు. కాబట్టి నేల భౌతికస్థితి మార్పులకు గురికాదు. సల్ఫైడ్ ఇంజూరి తలెత్తే అవకాశం ఉండదు. అంతేకాక నీరు నిల్వ ఉండదు. వాతావరణంలోని మీథేన్, నైట్రస్‌ఆక్సైడ్ వంటి హానికర విషవాయువులు ఉత్పత్తి కావు.



- ★ ఖరీఫ్‌లో సకాలంలో పంట కోతలు పూర్తవుతాయి. రబీలో సకాలంలో ఇతర ఆరుతడి పంటలు విత్తుకోవచ్చు

ఆరుతడి వరి సాగులో అవరోధాలు

- ★ విత్తనం మొలిచిన తొలిదశలో వర్షాల మధ్య అంతరం ఎక్కువగా ఉంటే లేత మొక్కలు చనిపోయి, పొలంలో ఖాళీలు ఏర్పడతాయి. అంతేకాక వర్షాభావ పరిస్థితుల్లో బెట్టకు గురి అవుతాయి. ఇలాంటి సందర్భాల్లో పిచికారీ ఎరువులు మంచి ఫలితాన్ని ఇస్తాయి
- ★ ఆరుతడి వరి సాగు పద్ధతిలో ఇనుము ధాతులోపం ఎక్కువగా వస్తుంది. ఈ లోపాన్ని గుర్తించి అన్నభేధి పిచికారీతో సవరించుకోవాలి. లేదంటే పిలకల సంఖ్య తగ్గిపోతుంది
- ★ మరో ప్రధానమైన సమస్య కలుపు. ఈ విధానంలో కలుపు సమస్య చాలా ఎక్కువ. విత్తిన వెంటనే 35 గ్రాముల ఆక్సాడయార్జిల్ కలుపు మందును గానీ, విత్తిన 34 రోజుల లోపల 80 గ్రాముల పైరజోసల్ఫ్యూరాన్ ఇథైల్‌ను గానీ 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరా నేలలో తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. మొలిచిన 20 రోజుల లోపు కలుపు ఎక్కువగా ఉంటే ఎకరాకు 80 -100 మి.లీ. బిస్‌పైరిబ్యాక్ సోడియంను పిచికారీ చేసి అన్ని రకాల కలుపు మొక్కలను సమర్థవంతంగా నిర్మూలించవచ్చు
- ★ చౌడు భూములలో ఈ విధానం అమలు చేయలేం.

– న్యూస్‌టుడే, ఖమ్మం (వ్యవసాయం)

కౌలు రైతులకు రుణ అర్హత కార్డులు

కౌలు రైతులు రుణ అర్హత కార్డులు పొందాలని మండల వ్యవసాయ విస్తీర్ణాధికారి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఈ పథకం ద్వారా ఎవరైనా రైతులు ఇతరుల భూమిని కౌలు, బటాయి పైన సాగు చేస్తే గ్రామ రెవెన్యూ అధికారిని కలిసి ఆర్జీ ఇస్తే దానిని పరిశీలించిన తదుపరి మండల తహసీల్దారు కౌలుదారుకు రుణ అర్హత కార్డును మంజూరు చేస్తారు.

- ★ ఈ కార్డు పొందిన కౌలుదారు, సబ్సిడీపై విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు, పంట నష్టపరిహారం, వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా రాయితీ పనిముట్లు, బ్యాంకులో పంట రుణం పొందవచ్చు.
- ★ ఈ కౌలుదారు రుణ అర్హత కార్డు ఒక పంట కాలానికి మాత్రమే వర్తిస్తుంది. రెండో పంట కొరకు నవీకరణ చేయించుకోవచ్చు.
- ★ భూమి యాజమాని, కౌలుకు భూమిని ఇవ్వడం వల్ల, భూమి పై కౌలుదారుకు ఎటువంటి యాజమాన్య హక్కులు వర్తించవు.
- ★ కౌలు రుణ అర్హత పత్రం ద్వారా రైతు తన పంటను మార్కెట్‌లో విక్రయించడానికి వీలవుతుంది.
- ★ కౌలుదారు బ్యాంకు ద్వారా పంట రుణం పొందుటకు అర్హుడు. పంట భీమా కౌలుదారునికే వర్తిస్తుంది.
- ★ ఈ కార్డు పొందటానికి గ్రామ రెవెన్యూ అధికారిని సంప్రదించాలి.

– న్యూస్‌టుడే, సదాశివనగర్

హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారు

మంత్రి జోగు రామన్న

ఎదులాపురం, న్యూస్‌టుడే: ఈసారి హరితహారంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొంటున్నారని మంత్రి జోగు రామన్న పేర్కొన్నారు. రిమ్స్ వైద్య కళాశాల వసతి గృహాల ఆవరణలో ఏర్పాటు చేసిన సుశృత పండ్ల మొక్కల ఉద్యానవనంలో శుక్రవారం హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమం గురించి ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగిందన్నారు. మూడో విడత హరితహారంలో ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా 24 కోట్ల మొక్కలను నాటామని, అటవీ ఖాళీ స్థలాల్లో 40 కోట్లు నాటడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆ ప్రాంతాల్లో ఇప్పటికే సీడ్ బాల్స్ వేసినట్లు తెలిపారు. అడవులు అభివృద్ధికి 2వేల ఉద్యోగాలు భర్తీ చేయనున్నామన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త పాలనాధికారి కృష్ణారెడ్డి, ఆర్‌డీఓ సూర్యనారాయణ, రిమ్స్ సంచాలకుడు అశోక్, పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



రిమ్స్ వైద్య కళాశాల వసతి గృహ ఆవరణలో ఏర్పాటు చేసిన సుశృత ఉద్యానవనంలో మొక్కలు నాటుతున్న మంత్రి జోగు రామన్న

పంపుహౌజ్ పనులు వేగవంతం చేయాలి

జైనథ్: మండంలంలోని గిమ్మ పంచాయతీ పరిధిలోని హత్తిఘాట్ గ్రామంలో నిర్మిస్తున్న పంపుహౌజ్, సబ్‌స్టేషన్ పనులను వేగవంతం చేయాలని మంత్రి జోగు రామన్న అన్నారు. పెన్‌గంగ నది సమీపంలో కొనసాగుతున్న నిర్మాణ పనులను శుక్రవారం మంత్రి పరిశీలించారు. పని తీరును అధికారులను, స్థానిక నాయకులను అడిగి తెలుసుకున్నారు. మంత్రి మాట్లాడుతూ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పురోగతిపై నీటి పారుదల శాఖ అధికారులతో సమీక్షించారు. జనవరి వరకు పనులు పూర్తయ్యే విధంగా చూడాలని సూచించారు. అనంతరం కోర్ట గ్రామంలో మాజీ సర్పంచి అశోక్, గూడలో మాజీ ఎంపీటీసీ సభ్యురాలు గంగమ్మ అత్త మృతి చెందడంతో బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట పెన్‌గంగ నీటిపారుదల శాఖ ఈఈ రమణారెడ్డి, తెరాస రాష్ట్ర కార్యదర్శి బాలూరి గోవర్ధన్‌రెడ్డి, తెరాస మండల అధ్యక్షుడు తుమ్మల వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మద్దుల ఊషన్న, ఐటీడీఏ డైరెక్టర్ పెందూర్ దేవన్న, ఏఎంసీ మాజీ ఛైర్మన్ తల్లెల చంద్రయ్య, నాయకులు జోగు ప్రేమేందర్, తోట రమేశ్, మార్చెట్టి గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

కడెం జలాశయానికి వరద పోటు

వరదగేటు ఎత్తివేత

కడెం, న్యూస్‌టుడే: కడెం జలాశయానికి రెండుమూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో ఎగువ ప్రాంతాల నుంచి వరదనీరు భారీగానే వస్తోంది. దీంతో అధికారులు శుక్రవారం ఉదయం ఒక వరద గేటును ఎత్తారు. అదనంగా వస్తున్న నీటిని గోదావరికి విడుదల చేస్తున్నారు. జలాశయం పూర్తిస్థాయి నీటినిల్వ సామర్థ్యం 700 అడుగులు కాగా శుక్రవారం ఉదయం 698.6 అడుగులకు నీరు చేరుకున్నాయి. ఎగువనుంచి ఆరువేల క్యూసెక్కుల వరదనీరు వచ్చింది. శనివారం ఉదయం నుంచి ఆరువేల క్యూసెక్కుల వరకు వరద కొనసాగగా అదేస్థాయిలో కిందికి వదిలారు. సాయంత్రానికి ఇన్‌ఫ్లో వెయ్యి క్యూసెక్కులకు తగ్గిపోయింది. నీటిమట్టం 698.050 అడుగులకు తగ్గించారు. అనంతరం గేటును మూసేశారు. అదనంగా వచ్చే వరదను గోదావరిలోకి వదిలేస్తామని అధికారులు తెలిపారు. ఈఈ వెంకటేశ్వర్ రావు, జేఈ శ్రీనాథ్ తదితరులు జలాశయం వద్దే వరద నీటి రాకడను లెక్కిస్తూ సిబ్బందితో అప్రమత్తంగా ఉంటున్నారు. కింది ప్రాంత అధికారులకు ఎప్పటికపుడు సమాచారాన్ని చేరవేస్తూ గోదావరి పరివాహక గ్రామాలప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. జలాశయం కుడి, ఎడమ(ప్రధానకాల్వ)లకు నీటి విడుదలను కొనసాగిస్తున్నారు.



వరదగేటు ఎత్తడంతో గోదావరిలోకి పరుగెడుతున్న నీరు

ఉప్పొంగుతున్న గోదావరి

దండేపల్లి, న్యూస్‌టుడే: రెండు రోజులుగా జిల్లాలో కురుస్తున్న వర్షాలకు గోదావరి పరవళ్లు తొక్కుతోంది. ఎగువ ప్రాంతంలో శనివారం రాత్రి నుంచి కురస్తున్న వర్షానికి గోదావరిలోకి భారీగా వరద వస్తోంది. దీంతో పాటు కడెం జలాశయంలోకి వరదనీరు వస్తుండడంతో జలాశయం ఒక ద్వారం (గేట్) తెరిచి ఆరు వేల క్యూసెక్కుల నీటిని గోదావరిలోకి వదులుతున్నారు. శనివారం నాటికి జలాశయంలో 698 అడుగులకు చేరడంతో గోదావరిలోకి నీటిని వదులుతున్నారు. పలు చోట్ల వాగులు ఉద్ధృతంగా ప్రవహిస్తూ గోదావరిలోకి చేరడం....కడెం జలాశయం నుంచి వరద నీరు వస్తుండటంతో నది పరవళ్లు తొక్కుతోంది. దండేపల్లి మండలం గూడెం సమీపంలో గోదావరి పైనున్న పాత వంతెన మునిగిపోయింది.

✦ గోదావరిలో భారీగా వరద వస్తోందని నదీ పరిసరాల వైపు ఎవరూ వెళ్లకూడదని తహసీల్దార్ దత్తుప్రసాదరావు కోరారు. ఇప్పటికే అటువైపు వెళ్లకుండా రెవెన్యూ సిబ్బందిని అప్రమత్తం చేసినట్లు ఆయన వెల్లడించారు.



మునిగిపోయిన గూడెం సమీపంలో గోదావరిపై పాత వంతెన





అండర్-14 జిల్లా జట్టు

అండర్-17 జిల్లా జట్టు

అండర్-14, 17 ఫుట్‌బాల్ జిల్లా జట్ల ఎంపిక

ఆదిలాబాద్ క్రీడావిభాగం, న్యూస్‌టుడే: జిల్లా పాఠశాల క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో ఆదిలాబాద్ ఇందిరా ప్రియదర్శిని క్రీడా మైదానంలో జరిగిన జిల్లా స్థాయి అండర్-14, 17 ఫుట్‌బాల్ ఎంపిక పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన క్రీడాకారులను సమాఖ్య జిల్లా కార్యదర్శి జక్కుల శ్రీనివాస్ ఎంపిక చేశారు. ముగింపు కార్యక్రమానికి వ్యాయామ విద్య ఉపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోరెడ్డి పార్థసారథి, ఎన్.హరిచరణ్ మాట్లాడుతూ ఎంపికైన క్రీడాకారులు రాష్ట్రస్థాయి పోటీల్లో సత్తా చాటాలని, సమయం తక్కువ ఉన్నందున వ్యాయామ ఉపాధ్యాయులు నిర్వహించే శిక్షణ శిబిరంలో తీవ్రంగా సాధన చేయాలని సూచించారు. కార్యక్రమంలో పోటీల నిర్వాహకుడు డా.ఎం.డి.ఖాసిం, వ్యాయామ ఉపాధ్యాయులు ఎల్.ఎన్.శాస్త్రి, సీనియర్ క్రీడాకారులు అర్షద్, తబ్రేజ్ తదితరులు పాల్గొన్నారు.

అండర్-14 జిల్లా జట్టు: తోడసం సునిల్, మడావి సంజు, హిరకుమ్ర నితీన్, జుగునక శంకర్, షేక్ మహమ్మద్ సోహేల్, సయ్యద్ అఫ్రాన్ అలీ, కొడప రాము, దుర్వ అక్షయ్‌కుమార్, కినక గణేష్, బాపురావు, చాకటి ఆకాశ్, పెందూర్ దేవ్‌రావు, అనక రాజశేఖర్, మహమ్మద్ ముదస్సిర్ అహ్మద్, పెందూర్ సాయికిరణ్, ఆత్రం సూరజ్, దుర్వ పవన్, ఓవైఎస్ అహ్మద్.

అండర్-17 జిల్లా జట్టు: సిడాం మోలాంటి, షోయబ్ కమ్రాన్, అర్క ఎత్మరావు, సిడాం పరుశురాం, కుమ్ర హన్మంత్‌రావు, ఉయిక ఉదయ్‌కిరణ్, కనక విసన్‌రావు, వెడ్మ నందు, కుమ్ర నవీన్, ఆడే రామేశ్వర్, కోవ కళ్యాణ్, మడావి సునిల్, కోట్నాక శ్యాంరావు, సుఫియాన్, దుర్వ అవినాశ్, కుమ్ర జయరాం, హమ్దన్-బిన్-అబ్రార్, సుర్పం భీంరావు.



ఈనాడు - ఈతరం క్లబ్ ఆధ్వర్యంలో

మంచి వక్తగా మారండి!

Become a Dynamic Speaker

చక్కటి హావ భావాలతో, భావ వ్యక్తీకరణతో వేదికపైనుండి మాట్లాడే ధైర్యం, నిముషాలలో అందరినీ ఆకట్టుకోగలిగే నేర్పు, నైపుణ్యం సంపాదించాలనుకుంటే రెండు రోజుల ప్రాక్టికల్ పబ్లిక్ స్పీకింగ్ కోర్సులో శిక్షణ పొంది మంచి వక్తగా, బెస్ట్ కమ్యూనికేటర్‌గా మారి అందరి మన్ననలను పొందండి.

మీరు ఉత్తమ మేనేజర్‌గా, ఎంటర్‌ప్రెన్యూర్‌గా, టీం లీడర్‌గా, ఆఫీసర్‌గా, లాయర్‌గా, డాక్టర్‌గా, విద్యార్థిగా, యూనియన్ లీడర్‌గా, కార్పొరేటర్‌గా, వాలంటరీ ఆర్గనైజేషన్ లీడర్‌గా ఉన్నతస్థాయికి ఎదగడానికి ఈ పబ్లిక్ స్పీకింగ్ కోర్స్ చాలా ఉపయోగపడుతుంది.

ఈ శిక్షణలో అభ్యర్థిని నేరుగా వేదికపైన మాట్లాడించి పొరపాట్లను సరిదిద్దుతాం. మీరు అత్యుత్తమ వక్తలుగా మారటానికి ఈ వర్క్‌షాప్‌నకు హాజరు కండి. శిక్షణ తెలుగు, ఇంగ్లిషు మాధ్యమంలో ఉంటుంది. అభ్యర్థులకు పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ ఇవ్వబడతాయి.

శిక్షణ స్థలం : ఈనాడు కాంపౌండ్, సోమాజీగూడ, ఆర్టీఏ ఆఫీసు ఎదురుగా, హైదరాబాద్.

ఫీజు : రూ. 6000/– (బ్యాచ్‌కు 30 మంది)

శిక్షణ కాలం: సెప్టెంబరు 9, 10 తేదీలు (2 రోజులు)

సమయం: ఉదయం పది నుండి సాయంత్రం ఆరు గంటల వరకు. వివరాలకు 800 8500 280, 91000 24088 నంబర్లలో సంప్రదించగలరు.

గమనిక: ఈ కార్యక్రమంలో పాల్గొనదలచిన వారు HYD2 స్పేస్ ఇచ్చి మీ పూర్తి పేరు టైప్‌చేసి 56263579 కు SMS చేయండి.
ఉదా: HYD2 B.SRINIVAS

Online payments: http://crm.eenadu.net/vk



జిల్లా ఎస్పీ శ్రీనివాస్‌కు శాలువా కప్పి సన్మానిస్తున్న ఎస్సై పుల్లయ్య

జైనథ్ ఆలయంలో ఎస్పీ పూజలు

జైనథ్, న్యూస్‌టుడే: అతి ప్రాచీన జైనథ్ శ్రీ లక్ష్మీనారాయణ స్వామి ఆలయాన్ని శనివారం ఆదిలాబాద్ జిల్లా పోలీసు ఉన్నతాధికారి మెట్టు శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ధీరజ్‌కుమార్ పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఎస్పీ ఆలయ ప్రాశస్త్యాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు, ఎస్సై శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఆయన వెంట ఆలయ వైస్ ఛైర్మన్ కొడిచెర్ల లస్మన్న, ఎస్సై పుల్లయ్య ఉన్నారు.